# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఫిబ్రవరి 20, 2003

11వ శా. స. X స. వాల్యూం -- I నంబరు -- 3

శక సంవత్సరము – 1924, ఫాల్గుణం – 1

## THURSDAY, THE 20th FEBRUARY, 2003

**11 L.A. X S. VOL-- I No. - 3**

1 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

# ( పదవ సమావేశము )

## గురువారము, ఫిబ్రవరి 20, 2003

## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది

## ( గౌ. ఉప సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. అంచనాల సమితి నివేదిక సమర్పణ
7. ప్రభుత్వ బిల్లు

2003, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు

8. గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

(కొనసాగింపు)

------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, చిన్న రిక్వెస్టు . తోటి శాసనసభ్యులు కృష్ణారావుగారు రోజు జైలు నుండి ఇక్కడకు వచ్చి సమావేశాల్లో పాల్గొంటున్నారు. వారి మీద పెట్టిన కేసుకు సంబంధించి పర్సనల్ బాండ్ ఇచ్చినట్లయితే బయటకు రావడానికి అవకాశం ఉందని అంటున్నారు. దీని మీద నిన్ననే చర్చ కూడ జరిగింది. అందరూ విన్నారు. కాబట్టి మా పార్టీ తరఫున కూడ నేను విజ్ఞప్తి చేస్తున్నాను-- ప్రతి రోజు ఎస్కార్ట్‌తో ఇక్కడకు రావడం బాగుండదు. పర్సనల్ ష్యూరిటీ ఇచ్చేసి రెగ్యులర్‌గా అసెంబ్లీ సమావేశాల్లో పార్టిసిపేట్ కావలసిందిగా ఆయన్ను రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, మన సహచర శాసనసభ్యులు కృష్ణారావుగారు అరెస్టు గురించి నిన్న, మొన్న ఇక్కడ చర్చ జరిగింది. వారు ప్రతి రోజు జైలు నుండి ఇక్కడకు రావడం ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి అతను బేయిల్ తీసుకొని బయటకు వస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయవలసిందిగా మా పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. దానికి ప్రభుత్వం కూడ సానుకూలంగా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్): అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు, సున్నం రాజయ్య గారు మా సభ్యుల గురించి చెప్పారు. దానిని మేము కూడ వెల్‌కమ్ చేస్తున్నాం . కాకపోతే చిన్న మనవి, ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అయినప్పుడు ప్రభుత్వం తరఫున ట్రెజరీ బెంచీల్లో ఉన్న వారు వాదోపవాదాలకు, ప్రెస్టేజ్‌కి పోకుండా చాల దీర్ఘంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. అయితే నా మనవి ఏమిటంటే మా సభ్యుడు బేయిల్ తీసుకొంటాడు. అదే వేరే విషయం . కాకపోతే దానిని తరువాత వేరే రకంగా చిత్రీకరించే ప్రమాదం ఉంది. కాబట్టి తమరి ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను -- మీరు చాల లోతుగా విచారణ చేయండి . అధికారులను షీల్డ్ చేయవలసిన అవసరం లేదు. ఫాల్స్ ప్రిస్టేజ్‌కు పోకుండా మన గౌరవ సభ్యుల గౌరవాన్ని కాపాడవలసిందిగా ఈ సభా ముఖంగా కోరుతున్నాను. ముఖ్యంగా మీరు మా రెస్క్యూకి రావాలి. సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోండి. ఇంతవరకు కేసు పెట్టలేదు. ఆ కేసులను పెట్టవలసిందిగా కూడ కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, గౌ. సభ్యులు జైలులో ఉన్నప్పుడు అందరు సహచర శాసనసభ్యులు బాధ పడుతూ ఉంటాం . బాధ పడ్డాం . 14వ తారీఖున నేను, మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు జనార్దన రెడ్డిగారు, రాములుగారు, అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ అందరంఈ సమస్యనను ఎమ్మికబుల్‌గా సాల్వ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఒక చర్చ చేసుకున్నాం . ఆ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్యులు ఒక ప్రతిపాదన చేశారు. ఏ.ఇ. తన కేసును విత్‌డ్రా చేసుకొంటారని చెప్పి ఒక ప్రతిపాదన చేశారు. దానికి మేము కూడి అది బాగానే ఉంది చేసుకోమని చెప్పాం. ఆ తరువాత మళ్లీ ఎ.ఇ. అసోసియేషన్ వాళ్లను పిలిచి మాట్లాడాం ... వారు అన్నారు, శాసనసభ్యులు క్షమాపణ పెప్పాలని. శాసనసభ్యులను క్షమాపణలు చెప్పమని కోరడం కరెక్టు కాదు, పెద్దలు శాసనసభ్యులు ప్రతిపాదించిన దానిని మీరు అంగీకరించాలని చెప్పడం జరిగింది. దానికి వారు కూడ అంగీకరించారు. అప్పుడు కాంగ్రెస్ శాసనసభ్యులు వెళ్లి తమ శాసనసభ్యుడిని జైలు నుండి విడిపించుకొని వస్తామని చెప్పి వెళ్లారు. వాళ్లు వెళ్లిన తరువాత మరి కృష్ణారావుగారు ఎందుకు వారి ప్రతిపాదనను అంగీకరించలేదో తెలియదు. ఆ ప్రతిపాదనకు ఆయన ఒప్పుకొని ఉండి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నం అయ్యేది కాదని మీ ద్వారా ఈ సభకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. జయపాల్ యాదవ్ (కల్వకుర్తి): అధ్యక్షా, గౌ.శాసనసభ్యులు కృష్ణారావుగారు ఈ నెల 8వ తేది నుండి జైలులో ఉన్నారు. దీనికి సంబంధించి ఇటీవల డిడిఆర్‌సి మీటింగ్ సందర్భంగా కూడ వారిని రిక్వెస్టు చేయడం జరిగింది బేయిల్ మీద బయటకు రమ్మనమని. అందుకు పోలీసు వారు కూడ సిద్ధంగా ఉన్నారు. కాబట్టి ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు చెప్పిన మాదిరిగా పర్సనల్ ష్యూరిటీ ఇచ్చి బయటకు వచ్చేటట్లుగా మనస్సు మార్చుకుంటే బాగుంటుంది. ప్రభుత్వం కూడ ఆ విధంగా ఆలోచించి దానిని మన్నించాలని కోరుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కృష్ణారావుగారు తాను నమ్ముకున్న సిద్ధాంతం పైన చేసిన పోరాటాన్ని ఈవేళ మొత్తం రాష్ట్రం చూసింది. ఏ ఉద్యమంలో అయినా అల్టిమేట్‌గా ప్రజల్ని ప్రాపర్‌గా ఎడ్యుకేట్ చేయడం అత్యావసరం . ఈవ్వాళ సమస్యల్లా, కృష్ణారావు మరియు ఏ.ఇ.ల మధ్య వచ్చిన సమస్య కాదు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వుల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ మేరకు, ఆదేశాల మేరకు రాష్ట్ర సంబంధిత అధికారులు తమ విధులను నిర్వర్తించకపోతే, అటువంటి అధికారులను నిలదీయమని ప్రభుత్వ అధినేత చెప్పిన మేరకు ......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నేను మొదలుపెట్టగానే మీకు ఎందుకు ఇబ్బంది అవుతుంది ? శోభనాద్రీశ్వరరావు కథ అంతా చెప్పలేదా? ఊరుకోండి సార్, ఈ హౌజ్ మీరు చెప్పినట్లుగానే నడవాలంటే కుదరదండీ . అల్టిమేట్‌గా ఏ ఉద్యమంలో అయినా ప్రజలు విషయం తెలుసుకోవడం

చాల అవసరం.  గడిచిన రెండు రోజులుగా కృష్ణారావుగారు  ఎందుకు ఈ ఉద్యమం చేశాడు, ఎందుకు ఈ త్యాగం చేశాడు, ఆ కారణం వల్ల తాను వ్యక్తిగతంగా జైలులో  అనేక ఇబ్బందులు పడ్డాడో, సాధారణ ఖైదీలతోబాటు కలిసి భోజనం  చేసే పరిస్థితులు ఎందుకు వచ్చాయో ప్రజలు  తెలుసుకున్నారు.  తనకు ప్రత్యేకమైన సదుపాయాలు కావాలని కూడ అతని ఏమి కోరలేదు.  అతను ఈనాడు అందరికీ ఆ విధంగా ఒక మార్గదర్శిగా నిలబడ్డాడు.  కృష్ణారావుగారు, మీరు  చేసిన పనులు సఫలీకృతం అయ్యాయి.  కాబట్టి  మీరు చేసిన త్యాగం బాగా ఆదర్శనీయం . మీరు దయచేసి పర్సనల్ బాండ్ ఎగ్జిక్యూట్ చేయండి.  మీ జిల్లాకు చెందిన  శాసనసభ్యుడు కూడ అదే విధంగా రెస్పాండ్ అయ్యారు కాబట్టి, ఆ విధంగా చేయండి.  ఒకవేళ ప్రభుత్వం ప్రెస్టేజ్‌కు పోయినట్లయితే, అవసరమైన మేరకు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం .  కాబట్టి ముందుగా మీరు పర్సనల్ బాండ్ ఎగ్జిక్యూట్ చేసి  బయటకు వచ్చి, అసెంబ్లీ సమావేశాల్లో రెగ్యులర్‌గా పార్టిసిపేట్ కావలసిందిగా కోరుతున్నాను.
ఉ.8.40

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌:   సర్,  ఈ విషయానికి సంబంధించి ఒక విషయం చెప్పదలచుకున్నాను.I don't want to go into the merits of the case. వారిని కోర్టులో ప్రొడ్యూస్ చేశారు. తరువాత మేజిస్ట్రేట్ గారు కూడా చెప్పారు. you can go on personal bond' అని. అటువంటప్పుడు అది సభ్యుని ఇష్టం. దానికి మనం ఈ హౌస్ లో ఏం చేయగలుగుతాం?  It is for him to take a decision. It is his own decession. It is a judicial matter.So, It is for him to decide.  Why should we waste the time of the House?

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## భూకంపాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మాన్యువల్

<u>ప్రశ్న నెం.**21(6073(S)**</u>

SRI G.JAIPAL YADAV AND SMT. P.SAIKALPANA (Giddalue)- Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that the "Earthquake Manual of A.P." will be brought out shortly; and
b) If so, the details thereon and when it will be brought out?

**MINISTER FOR REVENUE, RELIEF AND REHABILITATION (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) Yes, Sir.
b) The Earthquake Manual consists of history of earthquakes in Andhra Pradesh.  This Manual also gives details of areas which have higher seismic hazard.  This Manual also contains the details of action plans before, during and after occurrence of earthquakes.  The design of buildings that are resistant to earthquakes is also indicated therein.

The Earthquake Manual of Andhra Pradesh is under print and copies will be supplied to all the Hon'ble Members.

శ్రీ జి.జయపాల్ యాదవ్‌: అధ్యక్షా,  ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు భూకంపాలు సంభవించిన వివరాలు ఎలా వున్నాయి? భూకంప ప్రమాదాలు సంభవించే అవకాశమున్న ప్రాంతాలను ఎక్కడెక్కడ గుర్తించడం జరిగింది? తుఫానులు, వరదలు వచ్చే అవకాశాలను ముందుగానే పసిగట్టి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా ఈ భూకంప ప్రమాదావకాశాలను కూడా  ముందే గుర్తించి

ప్రజలకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరక్కుండా నివారించడానికి వీలుగా అవసరమైన సూచికలు ఇంతవరకు లేవు కాబట్టి అటువంటి సూచికలను తెలిపే నియమ సంపుటిని తయారు చేసి ప్రభుత్వ పరంగా తగిన ముందుజాగ్రత చర్యలు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందా? అదేవిధంగా అటువంటి ప్రమాదాలకు తట్టుకొని నిలబడే భవనాలనిర్మాణానికి సంబంధించిన రూపకల్పన విషయంలో తీసుకోబోయే చర్యల గురించి వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, గౌ.సభ్యులు ఫాల్ట్ జోన్స్ గురించి అడిగారు. ఒంగోలు, అవనిగడ్డ, చింతలపూడి, పిఠాపురం, విజయనగరం మొదలైన ప్రాంతాలలో ఇవి రావడానికి అవకాశాలు హెచ్చుగావున్నాయి. దేశవ్యాప్తంగా అవి ఐదు జోన్స్ వున్నాయి. మన రాష్ట్రంలో మూడు జోన్స్ వున్నాయి. This is from 1800 A.D. గత 200 సంవత్సరాల హిస్టరీ చూసినట్లయితే మనకు చాలా సార్లు భూకంపాలు సంభవించాయి. ఒంగోలు, విశాఖపట్నం, విజయనగరం, అవనిగడ్డ, చింతలపూడి, పిఠాపురం, వాల్తేర్, నెల్లూర్, భద్రాచలం, దర్శి, జహీరాబాదు and then even recently Jubilee Hills, Adilabad and Bhadrachalam, అయితే దురదృష్టవశాత్తూ ఇవి సంభవించేటప్పుడు మనకు వాటిని గుర్తించే అవకాశాలు లేవు. కాబట్టి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేము. అందువల్ల అవి వచ్చినప్పుడు మాత్రమే అవసరమైన చర్యలు తీసుకోవడానికిఅవకాశముంది. అలాంటి సందర్భాలలో ఏయే చర్యలు తీసుకోవాలన్న అంశానికి సంబంధించిన వివరాలు స్పష్టంగా వుండాలన్న ఉద్దేశంతో ఒక మ్యాన్యువల్‌ను తయారు చేయడం జరిగింది.Generally for general preparedness Intensity scales of seismic activity in India, Earthquakes in Andhra Pradesh, Mandals of relatively higher seismic hazards, Action plan for earthquakes in Andhra Pradesh.... We hope we do not get earthquakes. But in case they come, we have to be prepared. Then action to be taken on minor tremors. Then recovery and rehabilitation after earthquakes and then earthquake resistant designs in Construction Codes. I think to my information we are the first and only State in the country that has attempted an Earthquake Manual. This will bring clarity to the officers and administration as to how they should act in the unwarranted and unlikely event of earthquakaes.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ): అధ్యక్షా, మంత్రి గారుఏమన్నారంటే "Details of areas which have higher seismic hazard" అన్నారు. అదేవిధంగా Action plan before, during and after earthquakes" అన్నారు. కాబట్టి బిఫోర్ అంటే ఎర్త్ క్వేక్స్ రాకముందు తీసుకున్న చర్యల గురించి ఇప్పటివరకు ఎంత ఖర్చయింది? ఈ సంవత్సరంలో దాని కొరకు ఎంత మొత్తాన్ని కేటాయించడం జరిగింది?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, యాక్షన్ ప్లాన్ ఫార్ బిఫోర్ అంటే ఎర్త్‌క్వేక్స్ గురించి అందరిలో అవేర్‌నెస్ తీసుకురావడం కోసం చేపట్టే చర్యలు అని అర్థం. ఇందుకోసం మేము తగిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. We have requested so that awareness can start among school children. We have reqquested Education Department to help us there. On that general awareness builds up.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి: అధ్యక్షా ఈ ఎర్త్ క్వేక్స్ గురించి ప్రజలకు అవహగాహన కలిగించడం కొరకు ప్రత్యేకంగా ఒక జన్మభూమి నిర్వహించే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి వుందా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: దాని కోసం ప్రత్యేకంగా ఒక జన్మభూమి కార్యక్రమం నిర్వహించమని అడుగుతున్నారంటే I am glad that he has realised the importance of Janmabhoomi. You know not really much can be done there. Andhra Pradesh earthquakes are monitored in five seismic stations at Visakhapatnam, Hyderabad, Nagarjuna Sagar, Srisailam and Sriramsagar. Two additional stations are being installed in Kothagudem and Cuddapah by N.G.R.I. Before its occurrence also we are taking it very seriously. We have the best relief scales and response times. We do not want to sleep on that. We will be definitely working on that.
ఉ.8.50

As soon as it is printed, I would like to place it on the Table of the House so that all the Hon'ble Members would be aware of it. If that happens, probably we will do it during this session itself. This will enable us to have better responsive system.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః క్వ. నెం. 22 (6129) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

### ఖనిజ రసాయనిక విశ్లేషణా ప్రయోగశాలలను నెలకొల్పుట

ప్రశ్న నెం. 23 (7145)

సర్వశ్రీ ఎం.వి. కృష్ణారావు(ఇచ్ఛాపురం), కె. రేవతీపతి(టెక్కలి), జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), కొండబాల కోటేశ్వర రావు(మధిర), శ్రీమతి బి. శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ) – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి శాఖలో ఖనిజ రసాయన విశ్లేషణ ప్రయోగ శాలలు లేని మాట వాస్తవమేనా?
ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?
ఇ) సదరు ప్రయోగశాలల ఏర్పాటు విషయాన్ని కనీసం ఇప్పటికయినా ప్రభుత్వం పరిశీలిస్తుందా?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి)ః**

అ) లేదండీ. గనులు, భూగర్భ శాఖ క్రింద రెండు ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి. అవి హైదరాబాదు, కర్నూలులో వున్నాయి.
ఆ) ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

డా. కె. రేవతీపతిః గౌరవ మంత్రిగారు రెండు కెమికల్ ల్యాబ్స్ ఉన్నాయన్నారు. చాలా సంతోషం. భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ గని సంపదలో ఏ స్థానంలో ఉంది? మన రాష్ట్రంలో ఎన్ని రకాల మినరల్స్ లభ్యం అవుతున్నాయి? రెండు ల్యాబ్స్ ఉన్నాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్ని శాంపిల్స్ ఎనలైజ్ చేశారు? ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని తీసుకుంటే గ్రనైట్స్, బీడ్స్,మార్బుల్స్, ఎన్నో సెమీ ప్రెషస్ స్టోన్స్ అపారంగా ఉన్నాయి. ఉత్తరాంధ్రలో మినరల్ కెమికల్ ల్యాబ్‌ను ప్రారంభించే ఆలోచన ఉందా? ఉంటే ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డిః భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ నాలుగవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో 42 రకాల ఖనిజాలు లభ్యం అవుతున్నాయి. అందులో సున్నపు రాయి, బొగ్గు, గ్రనైట్ విస్తారంగా ఉన్నాయి. 2000–01 లో 3,184 శాంపిల్స్‌ను విశ్లేషణ చేయడం జరిగింది. 2001–02లో 3765 శాంపిల్స్‌ను, 2002–03 లో 3478 శాంపిల్స్‌ను తీసుకున్నాము. ఉత్తరాంధ్రలో ప్రయోగశాల ఏర్పాటు గురించి పరిశీలించడం జరుగుతుంది.

## సెల్లూరు జిల్లాలో కల్తీ టీ పొడి కేంద్రాలు

ప్రశ్న నెం.24 ( 6532)

సర్వశ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ), ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి(రాపూర్) – గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ) రాష్ట్రంలో కల్తీ టీ పొడి వ్యాపారం అదుపు లేకుండా జరుగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) నెల్లూరు జిల్లాలో కల్తీ టీ పొడి కేంద్రాలను నెలకొల్పిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో తీసుకునవ్న చర్య ఏమిటి?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. కోడెల శివప్రసాద రావు)ః**

అ) అట్టి సంఘటన ఏదీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.
ఆ) అట్టి సంఘటన ఏదీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఈ విషయాన్ని చాలా తేలికగా తీసుకున్నట్లున్నారు. ఈ టీ పొడి విషయంలో నెల్లూరు పట్టణంలో ఇప్పటికే రెండు సార్లు రైడ్స్ జరిగాయి. పట్టుకుని కూడా కేసులు బుక్ చెయ్యలేదంటే ఒకసారి ఆలోచించాలి. కల్తీకి కాదేదీ అనర్హత. నిత్యావసర వస్తువులలో కల్తీ ఎక్కువయి ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది. అటువంటిదేమీ లేదని చెప్పడం చాలా దురదృష్టకరం. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఈ విపరీత పరిణామాలు చాలా ఉన్నాయి. కల్తీ పెట్రోలు ఉంది. నకిలీ ఎరువులు ఉన్నాయి. ఈ రోజు కూడా ప్రెస్‌లో వచ్చింది.  ఎరువులు నకిలీవి. విత్తనాలు నకిలీవి. నకిలీ మందులు, నకిలీ బియ్యం ..

(అధికార పక్షం నుండి '' నకిలీ బియ్యం కాదు కల్తీ బియ్యం'' అంటూ అభ్యంతరాలు )

వినండి. బియ్యం కూడా నకిలీనే. న కలీ సర్టిఫికేట్స్. ఆఖరికి వీటన్నిటి మీదా చర్య తీసుకుంటామని మంత్రులు కూడా నకిలీ వాగ్దానాలు చేస్తున్నారు. చర్య తీసుకుంటాము, చర్య తీసుకుంటాము అంటూ ఈ మాదిరిగా చేస్తున్నారు. ఏం చెప్పాలో అర్థం కావడం లేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః వారి ప్రశ్న ఒరిజినలా? అది కూడా నకిలీదా? ప్రశ్న వేసింది వేరే వారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఎవరు ప్రశ్న వేసినా ఒకటే. నకిలీ టీ పొడి బ్లెండ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని నష్టపరుస్తున్నారు. రికగ్నయిజ్డ్ కంపెనీలవి కిలో రు. 400 నుండి రు. 200 వరకూ కొంటునాబ్బరు. కోయంబత్తూరు, ఊటీలవి. సెకెండ్ గ్రేడ్‌కు సంబంధించి రు. 20 కి కూడా కె.జి వస్తోంది. దీనితో 400 కప్పుల టీ వస్తుంది. నకిలీది. ఇది ఎక్కువగా టీ బట్టీల వద్ద, హోటల్స్ వద్ద ఉపయోగిస్తున్నారు. వెనీలా పౌడర్, మొక్కజొన్న పిండి, సల్ఫానిక్ యాసిడ్, నికొటిన్, రసాయనాలు, ఇరానీ టీపొడిలో అయితే ఎముకల పొండి కూడా కలుపుతున్నారు. వారి ధనార్జన కోసం ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్నారు. నెల్లూరులోరెండు సార్లు రెయిడింగ్ జరిగింది. ప్రెస్ కటింగ్స్ ఉన్నాయి. కావాలంటే చూపుతాను. కనీసం కేసులు పెట్టలేదు. కేసు పెట్టయినా వదిలేయండి. కేసే లేకుండా వదిలేస్తే ఘోరంగా ఉంటుంది. నకిలీ ఎరువులు కూడా ఉన్నాయి. ఎస్.పి ఎంక్వయిరీ అనీ సిబిఐ ఎంక్వయిరీ ఇఅనీ అన్నారు. ఏ ఎంక్వయిరీ లేదు. ఈ విధంగా మనం పట్టుకున్న కేసులను సరిగ్గా చర్య తీసుకోకపోతే ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. పప్పులు, కారం, పసుపు అన్నిటిలో కల్తీనే. ఇవి చూడవలసింది ఆరోగ్య శాఖ మంత్రిగారు. రెయిడ్ చేసి పట్టుకోవాలి. కానీ అటువంటిదేం లేదని చెబితే చాలా బాధపడే విషయం. అన్ని పత్రికలలో వచ్చింది. స్టాటస్టిక్స్ కావాలంటే ఇస్తాను. రోజుకు 80 టన్నుల కల్తీ టీ పొడి రాష్ట్రంలో అమ్ముతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం ఒక్కరిని కూడా పట్టుకోకపోతే ఇంతకంటే దుర్మార్గం పని మరొకటి లేదు. ప్రజలను హాస్పటల్ పాలు చెయ్యాలని తప్ప మరొక ఆలోచన లేదు. ఇప్పటికయినా సరే నిర్ధిష్టమైన చర్యలు తీసుకుంటారా, లేదా? గతంలో చేసిన రెయిడ్స్‌కు సంబంధించి చర్య తీసుకుంటారా, లేదా?

డా. కోడెల శివప్రసాద రావుః వివేకానంద రెడ్డిగారు విషయం సీరియెస్‌గా తీసుకోలేదన్నారు. ప్రశ్న వెయ్యడమే సీరియెస్‌గా వెయ్యలేదు. ప్రశ్న చూస్తే రాష్ట్రంలో కల్తీ టీ పొడి వ్యాపారం అదుపు లేకుండా జరుగుతున్న విషయం వాస్తవమేనా అంటే అది కరెక్ట్ కాదన్నాను. రాష్ట్రంలో కొన్ని చోట్ల కల్తీ ఉంది. దాని కోసం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెన్టివ్ మెడిసిన్ నుంచి సంవత్సరానికి వేలాది శాంపుల్స్ కలెక్ట్ చెయ్యడం, రెయిడ్స్ చెయ్యడం, ఆకస్మిక తనిఖీలు చెయ్యడం జరుగుతూనే ఉంది. 2001వ సంవత్సరంలో 12,368 శాంపిల్స్ కలెక్ట్ చేశారు. 2002లో అంటే జనవరి 2003 వరకూ 10,266 శాంపిల్స్ కలెక్ట్ చేశాము. అందులో 2001లో 10.5 శాతం అడల్‌ట్రేడెడ్ అనీ, 2002లో 9.44 శాతం అడల్‌ట్రేడెడ్ అనీ గుర్తించాము. సభ్యులు నెల్లూరు జిల్లా గురించి చెప్పారు. 2001లో టీ పౌడర్ 44 శాంపిల్స్ తీస్తే అడల్‌ట్రేషన్ లేదని రిపోర్టు వచ్చింది. 2002లో 68 శాంపిల్స్ తీస్తే, 5 శాంపిల్స్‌లో ఉందని వచ్చింది. ఇనుప రజను కల్తీ చేసినట్లు వచ్చింది. కావాలని కలుపుతున్నారా, ప్రాసెస్‌లో గ్రైండర్‌తో వస్తోందా అనేది వుంది. ఏదయినా ఇనుప రజను కల్తీ క్రిందనే తీసుకుంటున్నాము. క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించాము.
ఉ.9.00

ఈవిధంగా ఎప్పుడు కూడా అశ్రద్ధ చేయకుండా చేస్తున్నాం . But still I agree that there are places where adultration is going-on. దానికోసం టాస్క్ ఫోర్స్‌ను పెట్టి చేస్తున్నాం . మొదటిసారి చాలా సంవత్సరాల తరువాత స్టేట్ ఫుడ్ ఎడ్వైజరీ కమిటీని 10 రోజుల క్రితం సమావేశపరిచాం .ఇక ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారుచేసి రాష్ట్రంలో పిల్ఫరేజ్‌నుగాని, ఫుడ్ కలరింగ్ ఏజెంట్స్‌నుగాని – ఇలాంటి వాటిని అరికట్టడానికి అధికారులను మోటివేట్ చేసి తగిన చర్యలు తీసుకొంటున్నాం . వారు పెట్రోలు గురించి చెప్పారు. పెట్రోల్‌గాని, డిజిల్‌గాని, లుబ్రికెంట్స్ గాని – ఇలాంటి వాటిల్లో కల్తీని అరికట్టడానికి సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్‌వారు చర్యలు తీసుకొంటున్నారు, రెయిడ్స్ జరుగుతున్నాయి. మా లోపం ఏమీ లేదు, తీసుకోవలసిన చర్యలను తీసుకొంటున్నాం . అయితే ఇదొక వైడ్ ఫీల్డ్, అనేక రకాల వస్తువులలో కల్తీ జరుగుతున్న మాట వాస్తవమే. అలాంటి వాటిని మేము ఇమిడియట్‌గా నోటీసు చేసి చర్య తీసుకొంటున్నామని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు ఇప్పటికి కూడా పెండింగ్ ట్రయల్ కేసెస్ తీసుకొంటే 2002 లో 4448 కేసెస్ పెండింగులో వున్నాయి. ఆ కేసులలో యాక్షన్ తీసుకొంటే ఇది అదుపులోకి వస్తుందని నమ్ముతున్నాను. I would like to inform to this august House that our efforts will be endless. తప్పకుండా యాక్షన్ తీసుకొంటామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, 44 సాంపుల్స్ తీస్తే ఒక్కటి కూడా ప్రువ్ కాలేదన్నారు. 68 లో 5 పర్సెంట్ అన్నారు. 5 పర్సెంట్ అంటే ఏమిటో అర్థం కాలేదు. ఇక ఇప్పటివరకు నాలుగు వేల కేసులు పెండింగులో ఉన్నాయన్నారు. నా క్వశ్చన్ సీరియస్ క్వశ్చనే. కొంతమందికి రెవెన్యూ మినిస్టర్ మాదిరిగా భాషా ప్రాబ్లం వుండవచ్చు. నాకు రాత ప్రాబ్లం సర్. అంతేగాని ప్రశ్నను సీరియస్‌గానే వేసాను. కనీసం బుక్ చేసిన కేసులలో కూడా యాక్షన్ తీసుకోకపోతే ఎట్లా? ఆహార ధాన్యాలేకాక పెట్రోల్‌లో కల్తీ చేసినా చర్య తీసుకొంటున్నామంటున్నారు. నెల్లూరు టౌన్‌లో చూస్తే నేను పెట్రోల్ పోయించుకొనే పెట్రోల్ బంక్‌తో సహా ఒకటి, రెండు పెట్రోల్ బంక్‌లలో తప్ప ఎక్కడా మంచి పెట్రోల్ వుండడం లేదు.....

(అంతరాయం)

అధ్యక్షా, రన్నింగ్ కామెంట్రీ ఏమిటి? మేము మాట్లాడేదే తక్కువ. కొత్తవాళ్లను ఈరకంగా డిస్టర్బ్ చేస్తే పొరపాట్లు మాట్లాడతాం కదా? ఇట్లా కొత్తవాళ్లను వేధించడం బాగా లేదు. ఇప్పుడు పట్టుకొన్న కేసులలో చర్య తీసుకోలేదు. ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి బుక్ అయిన కేసులలో అయినా చర్య తీసుకోండి. దీనికి విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయండి. ఎందుకంటే 44 కేసులు విచారణ జరిగినా అందులో ఒక్క దానిలో కూడా కల్తీ ప్రువ్ కాలేదంటే వాళ్లను ఇంకెక్కడికైనా పంపించమనండి. వాళ్లను ఇంకెక్కడైనా భద్రంగా ఉంచండి. 68 కేసులు పెడితే 5 పర్సెంట్ కూడా ప్రువ్ కాలేదంటే వాళ్లు అనవసరం, వేరే డిపార్ట్‌మెంట్‌కు పంపించండి. మీరు ఎట్లాగూ ప్రతిదానినీ ప్రైవేటైజ్ చేస్తున్నారు కాబట్టి ఇది కూడా వారికి ఇవ్వండి, వాళ్లు వెళ్లి పట్టుకొంటారు....

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, తనిఖీలు చేసిన తరువాత ఎవరిపైన అయినా కేసు పెట్టాలంటే ఎనాలిసెస్ రిపోర్ట్‌ను ఆధారం చేసుకొంటున్నారు. అయితే ప్రాబ్లం ఏమిటంటే ఎనాలిసెస్‌కోసం సాంపుల్స్‌ను హైదరాబాదుకు పంపిస్తున్నారు. అనాలిసెస్‌కోసం హైదరాబాదుకను సాంపిల్స్‌ను పంపిన తరువాత హైదరాబాద్‌నుంచి జిల్లాలకు ఒక్క రిపోర్ట్ కూడా పోవడంలేదు. దీనివల్ల ఎవరైనా కల్తీ సరకు అమ్మితే వారిపై చర్య తీసుకొనడానికి అవకాశం లేకుండా పోతోంది. అందువల్ల మంత్రిగారు ఈ అంశంపై దృష్టి పెట్టాలి. ఇప్పటికే చాలా రిపోర్ట్స్ పెండింగులో ఉన్నాయి. రిపోర్ట్స్‌ను ఫైనలైజ్ చేసి జిల్లాలకు పంపిస్తే యాక్షన్ తీసుకొనేందుకు అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలి. ఇప్పటికి ఎన్ని సాంపుల్స్ వచ్చాయి, ఎన్నింటి విషయంలో రిపోర్ట్స్ పంపించారనేది మంత్రిగారికి తెలియాలి. ఇక రెండవది ఏమిటంటే సాంపుల్స్‌ను ఎనాలిసెస్‌కు పంపినప్పుడు రిపోర్ట్ పంపించడానికి ఒక టైం లిమిట్ పెడితే బాగుంటుంది, 10, 15 రోజులలో రిపోర్ట్స్ పంపితే కల్తీ సరకు అమ్మిన వారిపై కేసులు పెట్టే అవకాశం వుంటుంది కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు : అధ్యక్షా, వివేకానందరెడ్డిగారు చెప్పారు తన రాత బాగా వుండదని, నిజంగానే వారి రాత బాగా లేదు. పెట్రోలియం మా పరిధిలోకి రాదు, పెట్రోల్, లుబ్రికెంట్స్, కిరోసిన్ మొదలైనవి చూస్తారు. లీగల్ మెట్రాలజీవారు స్టేట్‌వైడ్‌గా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసి చర్యలు తీసుకొంటున్నారు. ఇక టెస్టింగ్ కోసం 10,226 సాంపుల్స్‌ను తీసుకొన్నాం . సాంపుల్స్‌ను టెస్టింగ్ పంపించాలంటే ఆథరైజ్డ్ టెస్టింగ్ లాబొరెటరీ హైదరాబాదులోనే ఉంది, రీజనల్ ఫుడ్ లాబొరెటరీ గుంటూరులో ఒకటి వుంది. అక్కడ మాత్రం ప్రాసెస్ చేయాలి. కేసు పటిష్టంగా వుండి శిక్ష పడాలంటే టెస్టింగ్ చేయిస్తేనే ఇది సాధ్యమౌతుంది. లాబొరెటరీస్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి, మోడ్రనైజ్ చేయడానికి ఇటీవలే భారత ప్రభుత్వం 4 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. మాడ్రనైజ్ చేసినతరువాత సాంపుల్స్‌ను త్వరగా టెస్ట్ చేయడానికి అవకాశం వుంటుంది, ఎక్కువ కేసులు కూడా నిరూపణ అయ్యే అవకాశం వుంటుంది. ఆ దిశగా చర్య తీసుకొంటామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : క్వశ్చన్ నెం 25 (7070) గౌరవ సభ్యుడి రిక్వెస్ట్‌పై పోస్ట్‌పోన్ చేయబడింది.

# కడప జిల్లా తిమ్మయగారి పల్లెలో వర్ణవివక్ష

ప్రశ్న నెం . 26 (5991)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్), శ్రీ సున్నం రాజయ్య – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా?

అ) జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ప్రకారం వర్ణవివక్ష దురాచారాన్ని రూపుమాపడానికి పోలీసు శాఖ మరియు రెవెన్యూశాఖ అధికార్లు నెలలో నాలుగుసార్లు గ్రామాలను సందర్శించాలని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే ఎ, రెవెన్యూ అధికారులు జిల్లాల వారీగా ఎన్ని మండలాలను సందర్శించారు. కమిషన్ నివేదికలో నిర్ధేశించిన విధంగా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చేసిన కృషి ఏమిటి?

ఇ) కడప జిల్లాలోని తిమ్మయగారిపల్లెకు చెందిన దళితులను అగ్రవర్ణాలకు చెందిన భూస్వాములు, వర్ణ వివక్షకు గురిచేస్తూ వారికి ఇప్పటివరకు పనులకు పిలవడం లేదనే విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఆ దళిత కుటుంబాలకు ఎస్.సి. కార్పొరేషన్ మరియు డి.ఆర్.డి.ఎ. ల క్రింద ఏమైనా స్వయం ఉపాధి పథకాలను మంజూరుచేసి అమలుపరిచారా?

ఉ) లేనట్లయితే, ఆ విషయంలో ఎప్పటిలోగా చర్యలు తీసుకొంటారు?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్) :**

అ) అవునండీ

ఆ) జిల్లావారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది (అనుబంధము – 1)

ఇ) తిమ్మయగారిపల్లె గ్రామంలో వర్ణ వివక్ష ఉన్న విషయం వాస్తవమే. జిల్లా యంత్రాంగం గ్రామ సభను నిర్వహించిన తర్వాత ఆ సమస్యను పరిష్కరించింది. ప్రస్థుతం అట్టి సమస్య ఏదీ లేదు. దళితులను కూడా మామూలుగా పనులకు పిలవడం జరుగుతున్నది.

ఈ) జిల్లా షెడ్యూలు కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్, తిమ్మయగారి పల్లెకు చెందిన 20 కుటుంబాలకు 2000–2001 సంవత్సరంలో స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక సహాయంగా రూ. 2.25 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, మంత్రిగారు చాలా ఈజీ గోయింగ్‌గా సమాధానం చెప్పారు. దళితుల పోరాట ఫలితంగా ఏర్పడిన జస్టిస్ పున్నయ్య కమిషన్ 42 సూచనలను చేసింది, 8311 పిటిషన్స్‌ను పరిశీలించింది. ఆ కమిషన్ సిఫారసుల ప్రకారం పోలీసు శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు కుల వివక్షతను రూపుమాపడానికి నెలలో నాలుగుసార్లు గ్రామాలను సందర్శించాలని నిర్ణయించిన మాట వాస్తవమేనా అని అడిగితే ఈ జిల్లాలోని గ్రామాలలో ఇన్నిసార్లు పర్యటించారని మంత్రిగారు లెక్కలు ఇచ్చారు. కాని శాసన సభ్యుడిగా వున్న మాలాంటి వారికి కూడా ఆ టీములు ఎక్కడా పర్యటన చేసినట్టు కనిపించలేదు. తిమ్మయగారిపల్లె గ్రామంలో కుల వివక్షత, వర్ణ వివక్షత ఇప్పటికీ స్వేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నది. దీనిని అరికట్టడానికి అక్కడ

ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. అక్కడ కూలీ పనులను, ఇతర పనులకు దళితులను పెత్తందార్లు పిలవడం లేదు. ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటుచేసినా ఏమీ జరగలేదు. పున్నయ్య కమిషన్ నివేదికను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. స్వయం ఉపాధి కొరకు అక్కడ జిల్లా సొసైటీ ఆర్థిక సహాయం అందజేసింది అన్నారు. అక్కడ అసలైన అంతరాలను తొలగించకుండా, దళితులు, ఇతరులు అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి జీవించడానికి వీలు లేని పరిస్థితి ఉంది. జిల్లాలోగాని, రాష్ట్రంలోగాని అగ్ర వర్ణాలవారివల్ల 70 మంది దళితులదాకా నిష్కారణంగా హత్యకు గురయ్యారు.
ఉ.9.10

నిష్కారణంగా, అకారణంగా వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వడం లేదు . మహబూబ్‌నగర్ జిల్లాలో 16 మంది దళితులు అత్యాచారాలకు గురి అయ్యారు . వీటి అన్నిటికి సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ జె. ఆర్ . పుష్పరాజ్ :- దళిత వర్గానికి సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో, అంటరానితనాన్ని రాష్ట్రము నుంచి నిర్మూలించడానికి , గిరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను తొలగించడానికి జస్టిస్ పున్నయ్యగారితో కమిషన్ రాష్ట్రప్రభుత్వం నియమించింది . కమిషన్ రాష్ట్రం అంతటా పర్యటన చేసి 42 సిఫార్సులతో 2000 పేజీలతో కూడిన రిపోర్టును రాష్ట్రప్రభుత్వానికి సమర్పించడం జరిగింది . రాష్ట్రప్రభుత్వం తూచా తప్పకుండా 42 సిఫార్సులను ఆమోదించడం జరిగింది . అందుకు సమర్థవంతమైన జీవోలు ఇచ్చి సమగ్రంగా వాటిని అమలు చేస్తున్న సంగతి ఈ సందర్భంగా సభాదృష్టికి తెస్తున్నాను . గౌరవసభ్యులు వారికి ఇచ్చిన స్టేటుమెంటును చూడలేదు . ఈ రాష్ట్రంలో 1125 మండలాలు వుంటె, 26586 గ్రామలు వుంటే, వీటిని 47143 విజిట్స్ చేయడం జరిగింది . ఇంకా ఇవన్నీ రెగ్యులర్‌గా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు . పర్‌ఫార్మన్స్ ఇండికేటర్సు పెట్టడ ం జరిగింది . జిల్లా కలక్టర్లు కొన్ని వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి, ఫంక్షనరి ఇన్‌స్టిట్యూషన్స్ వైజ్ ఫర్‌ఫార్మన్స్ ఇండికేటర్సును ఫిక్సుచేయడం జరిగింది . కలక్టర్సు పర్‌ఫార్మ ర్స్ ఇండికేటర్సును మెజర్ చేయడానికివీక్లీ విజిట్స్ చేసి సివిల్ రైట్సు ఏవిధంగా వారు అమలు చేస్తున్నారు అనేదానిని కూడా ఒక ఇండికేటరుగా పెట్టడం జరిగింది . ఇది రెగ్యులర్‌గా జరుగుతా వుంది అని గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను . స్పెసిఫిక్‌గా, కేసు తిమ్మయ్యగారి పల్లెకు సంబంధించింది . కడపజిల్లాలో వుంది . గత ఎలక్షన్స్‌లో అక్కడ ఈ ఇన్‌సెడెంటు జరిగింది . మూడున్నర సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన ఇది . దానిని ఇవాళ అడుగుతున్నారు . అక్కడ రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు వారి ఇంటర్‌ఫియరెన్సుతో , గ్రామస్తుల సహకారంతో పరిష్కరించడం జరిగింది . ఈనాడు దళితులుగాని, రైతులుగాని అక్కడ సామరస్యపూర్వక వాతావరణంలో కలిసిమెలిసి జీవించడం జరుగుతున్నది . అక్కడ ఒక ప్రశాంత వాతావరణ పరిస్థితి నెలకొని వుంది . అక్కడ రెండు సమస్యలు వున్నాయ . పోరంబోకు లాండు వుంది . దానిని దళిత వర్గాలకు ఎసైన్ చేసే ఉద్దేశ్యంతో జిల్లా యంత్రాంగం, ఇరిగేషన్ డిపార్టుమెంటు ఎంక్వయిరి చేయడం జరిగింది . అవసరమైన చర్యలు తీసుకుని ఆ భూములు ఇస్తాము . రెండవది – బరియల్ గ్రౌండుకు సంబంధించి వివాదం వుంది . హైకోర్టు స్టే వుంది . దానికి కుడా రైతులు ముందుకు వచ్చి స్థలం ఇవ్వడం జరిగింది . సమస్య సామరస్యంగా పరిష్కారం అయింది . ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం వుంది . ఇది మంచి పరిణామము అని మనవి చేస్తున్నాను . ఆ భూమిని దళితులకు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందో దానిని ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి :- మంత్రిగారు తిమ్మయ్యగారి పల్లె గురించి ఇచ్చిన వివరణ పూర్తిగా సత్యదూరమని చెప్పడానికి విచారిస్తున్నాను . నేను ఆ గ్రామానికి ఈ మధ్యకాలంలో పోవడం జరిగింది . అసలు ఈసమస్య 1999వ సంవత్సరంలో ఆ గ్రామంలో ఎందుకు వచ్చింది . ఇది అసెంబ్లిలో ఇప్పటికే నాలుగవసారి చర్చించడం జరుగుతోంది . 1999వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా అక్కడ వున్న దళితులు అక్కడ వున్న భూస్వాములకు వ్యతిరేకంగా ఓట్లు వేయడానికి ముందుకు వచ్చారు . ఆ రోజు నుంచి వారు సంఘబహిష్కరణకు గురి అయ్యారు . ఈ రోజువరకు కూడా సమస్యలు

తీరడం లేదు . బంజరు భూమి అక్కడ వున 85 దళిత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒకటిన్నర ఎకరాలు, రెండు ఎకరాలకు చొప్పున పట్టాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేయాలని గడచిన నాలుగు సంవత్సరాల నుంచి ఆడిగి బాధ పడుతున్నాము . ఎందుకు చేయడం లేదు అని మంత్రిగారిని అడిగితే ఇప్పటికి కూడా ఆ భూమిని ఇచ్చే కార్యక్రమం వుంది అంటున్నారు . మంత్రిగారు చెప్పిన జవాబులో ఇరిగేషన్ శా ఖ నుంచి నొ ఆబ్జెక్షన్ తెప్పించుకునే కార్యక్రమంలో వున్నారని చెప్పారు . ఎన్ని సంవత్సరాల నుంచి తెప్పిస్తున్నారు? భూసేకరణ శాఖ వుంది, ఇరిగేషన్ శాఖ వుంది, ఎందుకు మీరు తెప్పించకుండా వున్నారు . ఇరిగేషన్ శాఖ నుంచి ఆబ్జెక్షన్ వుండడం కూడా కేవలం రాజకీయ కారణం తప్ప మరొకటి కాదు . ఇది చిన్న కుంట కింది వుంది . సబ్‌మేర్‌జెన్స్ కాకుండా పైన వున్న భూమికి క్లియరెన్సు ఇవ్వడానికి ఒక్కరోజు సరిగా పని చేస్తే ఇప్పించగలము . కాని ఇరిగేషన్ డిపార్టుమెంటు కావాలని క్లియరెన్సు ఇవ్వకుండా వుండడానికి రాజకీయంగా అడ్డు పడుతున్నారు తప్ప మరొకటి కాదు . ఇప్పటికి అయినా ఈ సభకు హామీ ఇవ్వగలుగుతారా? ఇంకో వారంలో, రెండు వారాలలో తప్పనిసరిగా ఈ క్లియరెన్సు ఇప్పించి, పట్టాలు ఇస్తామని ఖచ్చితంగా చెప్పుతారా? దురదృష్టకరం – ఒక మంత్రిగారు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు . కాని, అక్కడ వున్న దళితులకు న్యాయం చేయడం లేదు . Un fortunately, మంత్రిగారు కూడా ఒక దళితుడే . ఇంతకంటె అన్యా యం మరొకటి లేదు . నాలుగు సంవత్సరాలుగా చేయలేదు . వారికి ప్రత్యేకంగా ఎఫ్‌పి . షాపు ఇవ్వాలని అడుగుతున్నాము . అది గగనం కాదు . దళితుల సమస్యల గురించి తీర్చడానికి ఏ కొంచెం కూడా ప్రయత్నం చేయకపోతే, నిజంగా ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలి . ఈ శాసనసభలో దీనిని చర్చించడం నాలుగవ సారి .

( తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

నేను చెప్పిన దాంట్లో ఒక్క మాట పొల్లు వుంటె ఎటువంటి ఛాలెంజ్‌కు అయినా సిద్దంగా వున్నాను . మంత్రిగారు వస్తారా? డేటు ఇవ్వండి? I will be there with you ఇప్పటికే నాలుగవ సారి డిస్కషన్‌కు వచ్చింది . సిగ్గుతో తల వంచుకోవాలి . ...... ఏమి మాట్లాడతారు?

శ్రీ జె .ఆర్ . పుష్పరాజ్ ః– నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ప్రతిపక్ష నాయకులు – ఇది దళితులకు సంబంధించిన సమస్య . మీరు అన్ని సమస్యలను రాజకీయం తో మాట్లాడుతున్నారు . దళితులకు సహాయం చేయడంలో ఎవరు కూడా తీసిపోరు . దయచేసి గుర్తించుకోవాలని నేను మనవి చేస్తున్నాను . ఫేర్ ప్రైస్ షాపు గురించి ప్రస్తావించారు . దాని ఒనరు కూడా దళితుడే . సాల్వు చేయడం జరిగింది . అక్కడ భూములు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నాము . క్లాసిఫికేషన్‌ను మార్చి దానిని త్వరగా ప ంపిణీ చేయడం జరుగుతుంది . అక్కడ ప్రశాంతవాతావరణం వుంది .

శ్రీ ఎం. తిప్పేస్వామి (పలమనేరు)ః– మేము రెండు సంవత్సరాల క్రితం తిమ్మయ్యగారి పల్లె కు . క ంటె తరఫున పోవడం జరిగింది . ప్రతి ఇంటికి వెళ్లాముస అందరిని విచారించాము . దగ్గర దగ్గరగా 50 ఏళ్లుగా ఎన్నడు కూడ ఒటు హక్కు వినియోగించే అవకాశం లేదు . 1999లో మాత్రమే వారు ధైర్యంతో ముందుకు వచ్చి కేవలం ఒట్లు వేసినదానికి – ఎన్నికల్లో పొల్గొన్న పాపానికి అందరు కలిసి వారిని గ్రామ బహిష్కరణ చేసి, రేషన్, నీరు ఇవ్వకుండా – ఏ ఉపాధి కల్పించకుండా చేస్తున్నారు . నేను అక్కడికి రెండు పర్యాలు వెళ్లి చూశాను . పరిస్థితిని గమనించి అధికారులను తిట్టి, ఈ మాదిరిగా చేస్తున్నారు – ఇది పద్దతి కాదు అని చెప్పి వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించండి అంటె, ఈనాటివరకూ కూడా అంటె, 1999 నుంచి 2003 వరకు కూడా కల్పించడం లేదు.
ఉ. 9.20

ఉపాధి లేదు. స్మశానం లేదు. తినడానికి తిండి లేదు. ఒక్కరూ కూడా కూలికి పిలవరు. దుర్భరంగా జీవితాలు గడుపుతుంటే మంత్రిగారు రాజకీయాలు చేస్తున్నారనే పద్ధతిలో మాట్లాడడం పద్ధతి కాదు. ఈ నాటికి కూడా ఏ మాత్రం స్పందించకుండా, వారి బాగోగులు పట్టించుకోకుండా , దళితులను నిర్లక్ష్యం చేస్తున్నారు. వోట్లు వేసినందుకు ఇంత దారుణంగా ప్రవర్తిస్తుంటే, నాలుగు సంవత్సరాలయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చర్య తీసుకోలేదు. వారికి తినడానికి తిండి లేదు. రేషన్ షాపులో రేషన్ ఇవ్వరు. నీరు లేదు. భూమి లేదు. డబ్బు సహాయం లేదు. ఇంత కక్షగా జరుగుతుంటే మంత్రిగారు ఏమీ లేదు, బాగానే ఉంది అనడం అంటే ఎట్లా? ఎప్పుడు భూమి ఇస్తారు? ఎంత కాలానికి పరిష్కారం చేస్తారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ః ఇది మూడున్నర సంవత్సరాల క్రితం జరిగింది. తరువాత ప్రశాంత వాతావరణం ఏర్పడింది. సమస్యలు రాజశేఖర రెడ్డిగారు ప్రస్తావించారు. వాటిలో రెండు ఆల్‌రెడీ చేశాము. మూడవది భూముల విషయంలో త్వరగా పంపిణీ చేస్తామనేది మనవి చేస్తున్నాను. మా మనవి ఒకటే. ఎక్కడయినా కానీ ...

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇటువంటివి జరిగితే, ప్రశాంత వాతావరణానికి, వారికి న్యాయం చెయ్యడానికి మనం ప్రయత్నం చెయ్యాలి. ఆ దృష్టితో చూస్తున్నాము. దయచేసి రెచ్చగొట్టకుండా ఉండాలని, ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చెయ్యవద్దనీ కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ః ఒక వైపున రెవెన్యూ మంత్రిగారు పట్టాలు ఇవ్వడం లేదని అంటారు. మరొక వైపు 25 లక్షల పట్టాలిస్తామంటారు. సంతోషం. మంత్రిగారు ఏ తేదీలోగా ఇస్తారో డెడ్‌లైన్ చెప్పాలని కోరుతున్నాను. వేగ్‌గా, ఇర్రెస్పాన్సిబుల్‌గా మంత్రిగారు సమాధానం చెబితే ఎట్లా? దళితుల రెస్క్యూకి రావాలి. వారు దళిత మంత్రిగారు. వారికి అవకాశం వచ్చింది. వారి రెస్క్యూకి రావాలి. ఎప్పటి వరకూ పట్టాలు ఇస్తారో ఖచ్చితంగా చెప్పమనండి.

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు)ః ఇప్పటి వరకూ జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి, దళితుల సమస్యలను పరిష్కారం చేస్తున్న దశలో, గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇప్పటి వరకూ ఈ దుస్థితికి కారణాలు. తెలుగుదేశం ప్రభుత్వం దళితులకు అసెంబ్లీలో ఏ రకంగా ప్రాధాన్యత కల్పించారో చూడండి. దీని గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచించాలి. తెలుగుదేశం ద్వారానే దళితులకు న్యాయం జరిగింది. జరుగుతుంది. అన్ని విధాలుగా మేలు జరుగుతుంది.

శ్రీ సున్నం రాజయ్యః రాష్ట్రంలో ఎన్ని మండలాలు ఉన్నాయి? చెప్పాలి. మంత్రిగారు సమాధానం చెప్పడం అవసరం. విజిట్ చేసిన గ్రామాలు 47,143 అన్నారు. కానీ 47 వేల గ్రామాలలో ఏ రోజూ కూడా రెవెన్యూ అధికారులు కానీ పోలీసు బృందం కానీ పర్యటించలేదు. తిమ్మయ్యగారిపాలెంలో ఇంకా స్వేచ్ఛగా వివక్షత కొనసాగుతోంది. దీని మీద స్పష్టం చెయ్యాలి నాకు.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః స్టేట్‌మెంట్‌ని సభలో పెట్టాను. వారు చెప్పినది 47,143 గ్రామాలు రాష్ట్రంలో లేవు. 1125 మండలాలు ఉన్నాయి. 26,586 గ్రామాలున్నాయి. 47,143 విజిట్స్ చెయ్యడం జరిగింది. రాష్ట్రంలో అన్ని గ్రామాలలో ఒక రౌండ్ విజిట్ అయింది. సెకెండ్ రౌండ్ కంప్లీషన్‌లో ఉంది. దళిత వర్గాలకు సమానమైన న్యాయం, సామాజిక న్యాయం చేయడంలో

ఎప్పుడూ మేము ముందుంటాము. అస్పృశ్యత నివారణకు ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించినది చంద్రబాబు నాయుడుగారి తెలుగుదేశం ప్రభుత్వమే. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారు. జాతీయ స్థాయిలో ఒక కమిషన్ ఉంది. ఎస్.సి. ఎస్.టి కమిషన్ ఉంది. దీనిని రాష్ట్ర స్థాయిలో పెట్టడానికి కేంద్రం నుంచి ఆమోదం పొందింది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమేనని మనవి చేస్తున్నాను. అంతే కాదు. 1961లో ఈ రాష్ట్రంలో ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ ఇవ్వాలని దామోదరం సంజీవయ్య నిర్ణయం తీసుకుంటే, దానిని ఏ విధంగా చేశారు? దానిని తొక్కిపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. 42 సంవత్సరాల తరువాత, దళితులెవరయితే ఉన్నారో, వారికి ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ కలిగించిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే ఉంది. అన్ని శాఖలలో, అన్ని కేడర్స్‌లో రోస్టర్ పాయింట్స్‌ని అమలు చేస్తూ, ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ విధానం అమలు చెయ్యడం జరుగుతుంది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఎంతో కాలం దళిత వర్గాలను మోసం చేశారు. ఇంక చెయ్యలేరు. సామాజికపరమైన న్యాయం ఏదయినా చేస్తే, తెలుగుదేశం ప్రభుత్వమే చేస్తుందని మనవి చేస్తున్నాను. దయచేసి నా రిక్వెస్ట్ ఏమంటే, ఆ గ్రామంలో గల ప్రశాంత వాతావరణాన్ని రాజకీయ లబ్ది కోసం చెడగొట్టవద్దని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మహాత్మాగాంధీగారు 1915లో భారతదేశానికి వచ్చారు. అంతకు ముందు 20 సంవత్సరాల క్రితం కుల వివక్షతకు వ్యతిరేకంగా సౌత్ ఆఫ్రికాలో పోరాటం చేసి, ఇక్కడకు వచ్చారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా గాంధీగారు కూడా వీలుంటే, చంద్రబాబు నాయుడు గారి శిష్యుడు అంటారు. ఎందుకండీ మాట్లాడతారు? తెలుగుదేశం పార్టీ దళితులకు ఎంత దగ్గరో, ఎంత కాదో దేశానికీ, ప్రపంచానికీ తెలుసు. దాని గురించి మాట్లాడే పనే లేదు.స్పెసిఫిక్‌గా తిమ్మయ్యగారి పల్లె విషయంలో 1999లో మొదటిసారిగా వారు వోటు వేసిన దానికి, వారిని కుల వివక్షతకు గురి చేశారు. గడచిన మూడున్నర సంవత్సరాలుగా పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉంది. ఇన్ని సంవత్సరాలు ప్రయత్నం చేస్తారా? స్పెసిఫిక్‌గా చెప్పండి. ఇప్పటికి మూడు సంవత్సరాలు పూర్తయింది. ఇప్పటికీ ఇచ్చే ప్రయత్నం కాలేదు. ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఆ ప్రయత్నం సఫలం కావడానికి? స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః ఈ పల్లెకు సంబంధించి, వారు సహజీవనం చేస్తున్నారు. సామూహిక భోజనాలలో పార్టిసిపేట్ చేస్తున్నారు. రేషన్ షాప్‌నను ఒక దళితుడే నిర్వహిస్తున్నాడు. దీని మీద వారు చేసిన అభియోగం యదార్ధం కాదు.

ఉ.9.30

రాష్ట్రానికి సంబంధించిన ఇస్యూ సార్ట్ అవుట్ చేశాము. ఈనాడు తమ దృష్టికి తెచ్చేదేమంటే ఎఫ్.టి.ఎల్. క్రింద ఉంటే దానిని ఎసైన్ చేయటానికి వీలులేదు. ఈ ల్యాండ్‌కు సంబంధించిన క్లాసిఫికేషన్ మార్చాము. చేస్తాము. చేస్తామంటే వద్దంటారేమిటి అధ్యక్షా? పంచుతామంటే వద్దనంటారు ఎందుకు? సంబంధిత శాసనసభ్యురాలు ఎసైన్‌మెంట్ కమిటీకి ఛైర్మన్‌గా ఉంటారు. ఆ ఎసైన్‌మెంట్ కమిటి మీటింగ్ పెట్టించి ఇమ్మీడియెట్‌గా పంపిణీ చేస్తాము. ఏదైనా చెబితే చేసే అలవాటు మా పార్టీకి ఉన్నది. చెప్పింది చేయటమే మా అలవాటు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇప్పుడు ఈ సభలో వారి చిత్తశుద్ధి నూటికి నూరుపాళ్లు ఋజువైనది, బట్టబయలైనది. ఆయన ఎఫ్.పి. షాప్ డీలర్‌గురించి మాట్లాడారు. ఆ డీలర్ దళితుడని చెప్పారు. దళితుడనే విషయం మాకు కూడా తెలుసు. అతని డీలర్‌షిప్‌ను సస్పెండ్ చేసిన విషయం కూడా మాకు తెలుసు. ఆయనగారు ఇస్తామంటే మేమేదో వద్దని అంటున్నామని వారు చెబుతున్నారు. మూడు సంవత్సరాలుపూర్తి అయినది మహాప్రభో. ఎప్పటికి పట్టాలు ఇచ్చే కార్యక్రమం పూర్తిచేస్తారో స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఎసైన్‌మెంట్ కమిటీకి ఛైర్మన్ స్థానిక శాసనసభ్యురాలు. ఆమె రాష్ట్ర మంత్రివర్యులు కూడా. ఆమె ఎసైన్‌మెంట్ కమిటీలో కూర్చోవటంలేదు, మీటింగ్ జరపటంలేదు, ఆ మీటింగ్ జరిపినప్పుడే పట్టాలు వస్తాయి, so minister is the bottleneck అని చెబుతున్నారు. మినిష్టర్‌గారు దళిత మహిళ అయి ఉండి కూడా అక్కడి దళితులకు పట్టాలు ఇవ్వకూడదనే రాజకీయ కారణంతో ఈవిధంగా చేస్తున్నారు. కనుక ఇప్పటికైనా ఈ ఎసైన్‌మెంట్ కమిటీని ఒక వారం రోజులు, 10 రోజులు లేక ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు, వచ్చేనెల 20వ తేదీ లోపు అక్కడి దళితులకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేస్తామని చెబుతారా, లేదా?

శ్రీ డి. గోపాల్(సూర్యాపేట్): అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారికి నేను మనవిచేసేదేమంటే ఆ ఊరుగురించిన పూర్తి వివరాలు మేము అసెంబ్లీలో సబ్‌మిట్ చేశాము. సున్నం రాజయ్యగారు, మేము ఎస్.సి. కమిటి తరపున అక్కడకు వెళ్లి చూశాము. దళితులపై అత్యాచారం చేసి వారిని బహిష్కరించిన అగ్రకులాలవారిపై ఎటువంటి చర్య తీసుకున్నారో మంత్రిగారు వెంటనే తెలియచేయాలి. వారిపై ఎటువంటి కేసులు పెట్టారు? దళితులకు మంచినీరు కూడా ఇవ్వకుండా వారిని ఊరినుండి తరిమివేయటం జరిగింది. ఎన్నికల్లో ఓట్లు వేశారని ఆవిధంగా చేశారు. మంత్రిగారు కూడా ఎస్.సి. అయినప్పటికీ ఆ గ్రామాన్ని సందర్శించలేదు. అగ్రకులాలవారివల్ల వారికి చాలా అన్యాయం జరుగుతోంది. ఎస్.సి. కమిటి సమర్పించిన రిపోర్ట్‌పై మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియచేయాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: ఆ గ్రామంలో ఎవరైతే దళితులు ఉన్నారో వారికి సహాయం చేసేదాంట్లో గౌరవమంత్రి సరస్వతిగారు మీ అందరికంటే ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. దయచేసి అది వివాదం చేయవద్దు. ఎఫ్.టి.ఎల్. లెవెల్ లోపు ఉంటే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారినుండి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాలి. దానిని కూడా తెప్పించుకుని ఇమ్మీడియెట్ ఎసైన్‌మెంట్ కమిటి మీటింగ్ కన్వీన్‌చేసి వారికి భూములు పంపిణీ చేస్తామని, దయచేసి ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం): ఈ గ్రామాన్ని నేను కూడా సందర్శించటం జరిగింది. దీనిని నేను రాజకీయం చేయదలచుకోలేదు. దళితులు బహిష్కరింపబడిన గ్రామం ఇది. సభ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి ఈ అంశం వచ్చింది. జస్టిస్ పున్నయ్యగారు విజిట్ చేసిన గ్రామం ఇది. మంత్రిగారు ఎసైన్‌మెంట్ కమిటి మీటింగ్ నిర్వహించేట్లు చూసి పట్టాలు ఇప్పిస్తామంటున్నారు. ఇరిగేషన్ శాఖనుండి అనుమతి తీసుకోవటంలో ఏమైనా ఇబ్బంది ఉందో, లేదో నాకు తెలియదు. మంత్రిగారికి చెప్పి మీటింగ్ ఏర్పాటుచేయించి వెంటనే పట్టాలు ఇప్పించాలి. స్పెసిఫిక్‌గా డేట్ చెప్పాలి. దళితులకు ఇప్పటివరకు న్యాయం చేయకపోవటం దురదృష్టకరం. వెంటనే స్పందించి పట్టాలు ఇప్పించాలి. ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: మేము దళితవర్గాలకు చెందినవారికి భూములు ఇవ్వటానికి నిర్ణయం తీసుకున్నాము. ఈ విషయం ఏవిధంగానో లీకై వారికి తెలిసింది. వారేదే ఇప్పించినట్లుగా ఇంప్రెషన్ కొట్టేయటానికి ప్రయత్నిస్తున్నారు. మీరు అడగకపోయినా భూములు పంపిణీ చేస్తామని మనవిచేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Now Question No.6678, Minister for Revenue.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir,.......................... (INTERRUPTIONS)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: డేట్ చెప్పమనండి.

శ్రీ డి. నాగేందర్: డేట్ చెప్పమనండి సర్.

(అంతరాయం)

(ఈ సందర్భంగా శ్రీ సున్నం రాజయ్య మరియు ఇతర కాంగ్రెస్ సభ్యులు కొందరు శ్రీ డి. గోపాల్, శ్రీ ఆనం వివేకానందరెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ ఎమ్. మారెప్ప, డా.ఎమ్. తిప్పెస్వామి మొదలగువారు స్పీకర్ పోడియంవద్దకు వెళ్లారు. కొద్ది సమయానంతరం వారందరూ తిరిగి తమతమ సీట్లవద్దకు వచ్చి బైఠాయించారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మినిష్టర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. తొందరలోనే డెసిషన్ తీసుకుంటామని చెప్పారు. అక్కడ ఎమ్.ఎల్.ఎ ఎస్.సి., మినిష్టర్‌గారు ఎస్.సి. వారంతా అంత ఫర్మ్‌గా చెబుతుంటే ఇక్కడి రాజకీయం చేయకుండా కొన్ని రోజులు వెయిట్ చేయవచ్చు. తప్పకుండా ఫేవరబుల్ డెసిషన్ తీసుకుంటామని చెప్పారు. We cannot force. ఎమ్.ఎల్.ఎ.గారు కూడా ఇప్పుడు ఇక్కడ లేరు. ఎస్.సి.లు కొంతమంది మాట్లాడారు. అక్కడ ఒక ఎస్.సి. ఎమ్.ఎల్.ఎ. ఉంటే వారిని బలహీనం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇది ఎస్.సి.లపై అభిమానం కాదు. రాజకీయం చేయాలని అనుకుంటున్నారు. లోకల్ ఎమ్.ఎల్.ఎ. ఇక్కడ లేరు. ఒక మహిళా ఎమ్.ఎల్.ఎ.ను బలహీనపరచాలని ప్రయత్నించటం సరికాదు. మినిష్టర్‌గారు స్పష్టంగా చెప్పారు. ఎప్పుడు చేస్తారో చెప్పండి, ఇప్పుడే చేయండి అని అనటం కరెక్ట్ కాదు. మీరు సమస్యను తీసుకువచ్చారు, ఆ సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రిగారు చెప్పారు.

ఉ. 9.40

ఆ సమస్యను సానుకూలంగా పరిష్కారం చేస్తామని మంత్రిగారు చెప్పారు. వారు అంతటితో వొదిలిపెట్టలేదు. ఈరోజే, ఈ నిముషంలోనే చేయాలని ఒత్తిడి చేయడం మంచిది కాదు. సభ్యులు సహకరించాలి. ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు. ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తామని. ఇంకా ఎప్పటిలోగా చేస్తారని అడగడం మంచిది కాదు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. మీరే చూడండి . మీకు యిన్‌ఫార్మ్ చేస్తాము.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వారు మాట్లాడుతూ, దళితులకు మేలు చేసే కార్యక్రమమేనా మీరు చేసేది? ఒక దళిత శాసనసభ్యురాలిని ఏదో ఒక రకంగా యిబ్బంది పెట్టే కార్యక్రమం చేయడం న్యాయమా అని వారంటున్నారు. దళితులకు న్యాయం చేయడం అంటే , దళిత శాసనసభ్యులకు న్యాయం జరుగుతే దళితులకు న్యాయం జరిగినట్లు మీ లెక్కా? దళిత శాసనసభ్యురాలు వున్నప్పటికీ అక్కడున్న సాధారణ దళితులకు చాలా రకాలైన యిబ్బందులు వున్నాయి. తినడానికి తిండి, కట్టడానికి బట్ట లేనివారు ఆ దళితులు.వారు సంఘ బహిష్కరణకు గురియైన వారు. వారికి అక్కడున్న భూమికి పట్టాలు యిప్పించవలసిందిగా కోరుతున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

అక్కడ వృధాగా పడివున్న భూమిని, బంజరు భూమిని వారికి యివ్వడం కోసం పట్టాలు యిప్పించవలసిందిగా వారు కోరుతున్నారు. వారు మరొకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడకుండా , మరొకరి దో సిళ్ల క్రింద నీరు త్రాగకుండా , అక్కడి రైతులు పనికి పిలవకపోతే బ్రతకడం ఎట్లా అని యిబ్బందిపడకుండా వారు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా చేయడం కోసం

దళితులకు భూమి యిప్పించే కార్యక్రమం చేయండి. సభలో యిప్పటికి మూడు నాలుగుసార్లు చర్చకు వచ్చినా ,ఆ గ్రామాన్ని ప్రత్యేకంగా శాసనసభ కమిటీ విజిట్ చేసినా, ప్రత్యేకంగా రెండుసార్లు జస్టిస్ పున్నయ్య గారు విజిట్ చేసినా , ఇంతవరకు ఆ గ్రామానికి సంబంధించిన దళితులకు పట్టాలు యిప్పించే కార్యక్రమం పరిష్కరించబడలేదు. ఇప్పుడు ఈ సభలో మంత్రి పుష్పరాజ్ గారు చెబుతున్నారు '' ఉన్న బాటిల్ నెక్ అల్లా అక్కడున్న స్థానిక శాసనసభ్యురాలు, మంత్రిణికి ఎసైన్‌మెంట్ కమిటీ మీటింగ్ పెట్టడానికి యింకా సమయం దొరకలేదు'' అని. ఆ సమయం దొరికించే ఏర్పాటు చేయండి. త్వరగా మీటింగ్ పెట్టించండి. మీటింగ్ పెట్టించి క్లియర్ చేయించండి. క్లియర్ చేయకపోతే ఏమి చేస్తారో చెప్పండి. మేము యిప్పటికీ మీ గొంతు మీద కత్తి పెట్టడం లేదు. ఈ అసెంబ్లీ సమావేశాలు అయిపోయే చివరి రోజు లోపల అయినా వారికి పట్టాలు యిప్పించే కార్యక్రమం పూర్తి చేయగలుగుతారా, లేదా? ఈ ఒక్క చిన్న విషయానికి జవాబు చెప్పండంటే ముఖ్యమంత్రిగారు మేము రాజకీయం చేస్తున్నామని అంటున్నారు. రాజకీయం చేస్తున్నది మేమా, వారా? మీకు దళితులపై ప్రేమ వుంటే నాలుగు సంవత్సరాలుగా ఎందుకు నాన్చుతున్నారు? ఇది అన్యాయం కాదా? ఇప్పటికీ త్వరలో చేస్తామని అంటున్నారు. త్వరగా అంటే ఎప్పటిలోగా చేస్తారు? మాకు నమ్మకం కలగడం లేదు. మూడు సంవత్సరాలు గడచినా త్వరలో అనే కార్యక్రమం కొనసాగుతే ఎట్లా అండీ? ఎప్పటికి పూర్తవుతుంది? చెప్పండి.

శ్రీ జె. ఆర్. పష్పరాజ్: '' గొంతు మీద కత్తి పెట్టడం '' అనే మాట ఏమిటి? ముందు ఆ మాట విత్‌డ్రా చేసుకోమనండి. నేను సభకు హామీ యిస్తున్నాను. ఇమీడియేట్‌గా యన్‌వోసి తెచ్చుకొని ఎసైన్‌మెంట్ కమిటీ మీటింగ్ పెట్టి పంపిణీ చేయడం జరుగుతుందని మరొకసారి చెబుతున్నాను. I am not going to reveal the date.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: నేను చాలా స్పష్టంగా చెప్పాను. లోకల్ ఎం‌ఎల్‌ఏ యిక్కడ లేరు. తప్పకుండా చేస్తామని సోషల్‌వెల్‌ఫేర్ మంత్రిగారు చెప్పారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

You cannot force me. I am very clear on that. ఎక్కడ సంతకం పెట్టాలో, ఎప్పుడు పెట్టాలో , ఎప్పుడు చేయాలో మీరు చెబితే మంత్రులు, ముఖ్యమంత్రులు చేయవలసిన అవసరం లేదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మా మినిష్టర్ వున్నారు. లోకల్ ఎం‌ఎల్‌ఏ వున్నారు. సోషల్ వెల్‌ఫేర్ మినిష్టర్ వున్నారు. మా ద్వారా న్యాయం జరుగుతుంది. న్యాయం జరిపించి తీరతాము. మీరు ఒత్తిడి తెచ్చి ఈరోజే చేయాలనడం సమంజసం కాదు. మీ పార్టీలో లాగా బెదిరింపుల వల్ల పనులు జరగవు. మా దగ్గర ప్రజాస్వామ్య పద్ధతిలో పనులు జరుగుతాయి. మా విధానం స్పష్టంగా చెప్పాను. వారికి న్యాయం జరుగుతుంది. దయచేసి రాజకీయం చేయవద్దండీ. రాజకీయ లబ్దికోసం చేయవద్దని మరొకసారి కోరుతున్నాను.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి దళితులయొక్క సంక్షేమం పట్ల వున్న చిత్తశుద్ధి ఈ చర్చ వల్ల పూర్తిగా ప్రపంచానికి తేటతెల్లమైంది. మేము అడుగుతున్నదల్లా – మేమేమీ ఫోర్స్ చేయడం లేదు – దళితులకు మేలు చేసే విషయంలో యిప్పటికే సంవత్సరాలకు సంవత్సరాలు దొర్లిపోయినందున, యింకా ఎంతకాలం దొర్లిస్తారని అడిగాము. అంతే తప్ప మరొకటి అడగడం లేదు. ఇప్పుడు మనం ఫిబ్రవరి నెల 20వ తేదీలో వున్నాము. మార్చి 29వ తేదీనాటికన్నా ఈ కార్యక్రమం చేయండని మేము అడిగాము. అంటే మరొక 40 రోజుల్లో చేయండి. అప్పటికి కూడా చేయలేకపోతే మరలా శాసనసభా సమావేశాలు రాకుండా పోవు. మరలా జూలై, ఆగష్టులో సమావేశాలు ప్రారంభం అయ్యేనాటికన్నా దళితులకు పట్టాలు యిప్పించే కార్యక్రమం చేయకపోతే ఆ సమావేశాల్లో మా పార్టీ తరఫున ఇదే మొట్టమొదటి సమస్యగా చర్చకు తీసుకువస్తాము. మీరు చేస్తున్న ఆలస్యానికి తీవ్ర నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ప్రభుత్వం యిచ్చినటువంటి తప్పుడు తడక లెక్కలు అవాస్తవంగా వున్నాయి. తిమ్మయ్యగారి పల్లె గ్రామానికి సంబంధించి నిర్దుష్టమైన చర్య తీసకోవడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది. నేను అడిగిన ప్రశ్నకు నిర్దుష్టంగా సమాధానం మంత్రిగారి నుండి రాలేదు.1105 మండలాలకు 1125 మండలాలని చెప్పడం కంటే అబద్ధం ఇంకొకటి వుండదు. వీరి సమాధానాలకు నిరసనగా మా సిపిఐ(యం) పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీ సున్నం రాజయ్య సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ యన్. స్వామిదాస్: అధ్యక్షా, ఇది 11వ శాసనసభ. మంత్రిగారు మేము చేస్తామని చెబుతున్నారు. అంతకు ముందు వారి ఎంఎల్ఏలు 11మంది వుండి ఏమి చేశారు? వారి మంత్రులు ఏమి చేశారు? మంత్రిగారు యింత స్పష్టంగా చెబుతూ వుంటే, ఈ విధంగా మాట్లాడడం సబబు కాదు. రాజకీయ లబ్ది కోసం ఈ రకంగా మాట్లాడడం తప్పు. అంతకుముందు వారి మంత్రులు, ముఖ్యమంత్రులు ఏమి చేశారో చెప్పవలసిందిగా సభా ముఖంగా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: వారికి వ్యవసాయ భూములను యివ్వడానికి ప్రభుత్వం ఒప్పుకుంది. అదేమాదిరిగా దళితులు అక్కడ వున్నారు. అందరూ కలిసి అక్కడ సహజీవనం చేస్తున్నారు. దయచేసి దాన్ని చెడగొట్టవద్దు. దళితులకు సహాయం చేయడంలో మేము అందరికంటే ముందున్నామని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఒకటే మాట. గౌరవసభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారానికి ఎవరికీ యిబ్బంది లేదు. వారు చెప్పినట్లే చేయాలన్నదానికి మాత్రం నా అభ్యంతరం తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, Question No. 6678. Hereafter Single supplementary only.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి(తాడిపత్రి): ఇందులో చాలావరకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయింది. ప్రభుత్వ అధికారుల యిన్‌వాల్వ్‌మెంట్ వుంది. సింగిల్ సప్లిమెంటరీకి అవకాశం యిస్తే అన్ని విషయాలు బయటకు రావు. అందువల్ల సప్లిమెంటరీస్‌కు అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

## కట్టడాలు మరియు పనుల నాణ్యతపై సాంకేతిక సలహాదారుని నివేదిక

ప్రశ్న నెం . 27( 6678 )

SRI M.V.MYSURA REDDY(Kamalapuram), SRI J.C.DIWAKAR REDDY, SRI T. JEEVAN REDDY()Jagityala, SRI KANNA LAXMINARAYANA(Peddakurapadu) AND SRI K.P.KONDA REDDY (Markapur)- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Technical Adivosr to the Chief Minister has submitted a report on the quality of the various structures and works taken up by the Government in the State; and
(b) if so, the details thereof?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI) RAJU(DEPUTISING THE CHIEF MINISTER):**

(a) Yes Madam.
(b) The Advisor to the Chief Minister who is conducting inspection of ongoing works pertaining to Government Departments, has submitted a total of 276 reports covering 914 works.The concerned

Departments, after obtaining further reports from the concerned Heads of Departments, are taking necessary action to rectify the defects pointed out by the Advisor and are initiating action against the erring officers and for the recovery of loss caused to Government, if any.
ఉ.9.50

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, వారి అసమర్థత ఈ ప్రశ్నకు మంత్రి గారు చెప్పిన సమాధానంలోనే ఉంది. ఎందుకంటే తానే తుమ్మి తానే తథాస్తు అన్నట్లు ఉంది. పనుల నిర్మాణంలో నాణ్యత కొరవడిందని 1998 లో స్పెషల్ అడ్వయిజర్‌ని అపాయింట్ చేశారు. 276 రిపోర్టులు పంపించారు. 914 పనుల మీద ఇచ్చారని కూడా చెప్పారు. ఎక్కడైతే పనులు పరిశీలించి డెఫిషియన్సీస్ ఉన్నాయో వాటిని వెంటనే ముఖ్యమంత్రి గారి ఆఫీసుకు రిపోర్టులు పంపిస్తారు. ప్రిన్సిపాల్ సెక్రటరీస్‌కు రిపోర్టులు పంపిస్తారు. వారి సమాధానంలో ఏమి చెప్పారంటే obtain further reports from the Head of the Department for initiating necessary action. అని చెప్పి సమాధానంలో చెప్పారు. అంటే ఎందుకు ఇంత డిలే? ఎప్పుడైతే లోపం కనపడిందో అప్పుడే ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి ముఖ్యమంత్రి గారి పేషీకి పంపించారు. రిపోర్టు పంపించిన వెంటనే ఎందుకు చర్య తీసుకోలేకపోయారు? సుబ్బరామిరెడ్డి గారు పనులు పరిశీలించిన వాటి మీద కాని, విజిలెన్స్ కాని, లోకాయుక్త రిపోర్ట్సు కాని ఏ అధికారులు ఉంటే ఆ అధికారులపైన ఏమి యాక్షన్ తీసుకున్నారు? యాక్షన్ తీసుకున్నారా, లేక ప్రమోషన్స్ ఇచ్చారా? ఈ సుబ్బరామి రెడ్డి గారు పనులు పరిశీలించాలి అంటే ఇంకో ఆఫీసర్‌ని వేస్తే అది ఒక అవినీతి నిలయం అవుతుందని పనుల లోపాల నివారణకు ఏమైనా ప్రభుత్వానికి సలహా ఇచ్చారా? చెక్‌లిస్ట్ లాంటిది. సలహాలు ఇచ్చి ఉంటే ఆ సలహాలను ప్రభుత్వం ఏమైనా అమలు జరుపుతున్నదా?

SRI P. ASHOKGAJAPATHI RAJU: The Hon'ble Member is going on in a pre-conceived motion. The pre-conceived motion is that no action has been taken. It is wrong. Action has already been taken-up, matters have been reviewed and even in this month itself we have seen some progress since the Hon'ble Chief Minister reviewed the situation yesterday only. No dishonesty of any person and no compromise at the quality of the public works will be allowed by this Government.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారి వద్ద సమాధానం లేదని చెబితే మాకు ఏమీ అభ్యంతరం లేదు కాని వారు ఇచ్చే సమాధానం సరిగా లేదని మనవి చేస్తున్నాను. ఈ సుబ్బరామి రెడ్డి గారు 2220 మంది ఇంజనీర్స్ పైన ఆల్ క్యాటగిరీస్‌లో అభియోగాలు మోపి పంపించారు. దానిలో ఇప్పటికి ప్రభుత్వం 70 మంది పైన మాత్రమే యాక్షన్ తీసుకుంది. మిగతా వారు ఏమయ్యారు? అలాగే ఈ 276 నివేదికలలో 232 మంది ఆఫీసర్స్ పైన ఆ పనుల పైన అవినీతి ఉందని ఆరోపణ చేశారు. రు.160 కోట్లు వసూలు చేయాలని పనులు బాగాలేవని కంట్రాక్టర్లు సరిగా చేయలేదని అధికారులు కుమ్మక్కయ్యారని రు.160 కోట్లు రికవరీ చేయాలంటే ఇప్పటికి రు.6.00 కోట్లు మాత్రమే రికవరీకి నోటీసు ఇచ్చారు. ఇది ఎందుకు జరిగింది? ఈ వివక్షత ఎందుకు? ఇప్పటికే మీరు స్పెషల్ అడ్వయిజర్‌ని వేశారు. దాని పైన ఛీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు ఉన్నారు. ఇంకా ఎంతమంది ఆఫీసర్ల పైన ఆధారపడి యాక్షన్ తీసుకుంటారు? 2220 మంది ఆఫీసర్లు ఇన్వాల్వ్ అయ్యారని క్లియర్‌గా సుబ్బరామి రెడ్డి గారి స్టేట్‌మెంట్‌లో ఉంది. 70 మంది పైనే యాక్షన్ తీసుకున్నారు. మిగతా వారిపైన ఏమి యాక్షన్ తీసుకుంటారు? ఎప్పటి లోగా తీసుకుంటారు? రు.160 కోట్లు రావాలంటే కేవలం రు.6.00 కోట్లకు మాత్రమే నోటీసు ఇచ్చారు. మిగతా వారి పరిస్థితి ఏమిటి? ఎందుకు ఈ వివక్ష? ఇంకా ఏమి ఎవిడెన్స్ కావాలి? There is a very clear evidence in 232 cases. అంత క్లియర్‌గా ఉన్నా కూడా ఇంకా ముఖ్యమంత్రి గారు చూస్తారు అంటే – ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేశాకే ఈ విషయాలు బయటకు వచ్చాయి. ఆయన రెవ్యూ చేశాక ఔను ఇన్ని కేసుల పైన ఉంది అని క్లియర్‌గా చెప్పిన తరువాత ముఖ్యమంత్రి గారు, సి. ఎస్ గారు, సి. ఇ, కన్సర్న్డ్ మినిస్టర్ గార్లు ఇంతమంది ఉంది అని నిర్ణయాలు తీసుకున్న తరువాత ఈ వివక్షత ఎందుకు? ఎవరి పైన సానుభూతి చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, మనం చూస్తూనే ఉన్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి అంతా ఆరంభ శూరత్వమే. ఈ సుబ్బరామి రెడ్డి గారి చెకప్ కూడా ఆలాగే తయారయింది. ఈ మధ్య సుబ్బరామి రెడ్డి గారు ఆఫీసు ఫంక్షన్‌లో ఉన్నారా, లేదా? ఎందుకంటే సుబ్బరామిరెడ్డి గారి పేరు మీద ఈ మధ్య ఒక టెలిగ్రామ్ ఇచ్చాను. నా నియోజక వర్గంలో పెదకూరపాడు, క్రోసూరు రెండు మండలాల్లో గత 6 సంవత్సరాలుగా జరుగుతున్న పనులలో నాణ్యత లోపించి కోట్లాది రూపాయలు మిస్‌యూజ్ అయ్యాయి. పిఎమ్‌జిఎస్‌వై, ఆర్ అండ్ బి, ఆర్ ఆర్ ఎమ్ గ్రాంట్స్, పంచాయతీ రాజ్ జనరల్ ఫండ్స్ వీటి మీద రెండు సార్లు టెలిగ్రామ్స్ ఇచ్చినా కానీ రెండు సార్లు టెలిగ్రామ్ తిరిగి వచ్చింది. ప్రస్తుతం సుబ్బరామి రెడ్డి గారు ఆఫీస్‌లో ఫంక్షన్ చేస్తున్నారా, లేదా? మైసూరా రెడ్డి గారు, దివాకర రెడ్డి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఎందుకంటే ఆయనను ఒక క్వాలిటీ ఎక్స్‌పర్ట్ క్రింద అపాయింట్ చేశారు. ఒకసారి చూసి క్వాలిటీ బాగాలేదని ఇంజనీర్ల మీద యాక్షన్ తీసుకోవాలని, క్వాలిటీని రెక్టిఫై చేయాలని ఇచ్చిన రిపోర్టులు ఫర్దర్‌గా పరిశీలిస్తాము అనే విధానంలో అర్థం లేదు. ఆయన ఇచ్చిన రిపోర్టులు as it is గా యాక్సెప్ట్ చేసి క్వాలిటీని ఇంప్రూవ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ఏ అధికారుల మీద రిపోర్టు ఇచ్చారో వారి మీద యాక్షన్ తీసుకోండి. ఎప్పటిలోగా చేస్తారు? పెదకూర పాడు, క్రోసూరు విషయంలో ఇచ్చిన టెలిగ్రామ్స్‌ను మంత్రి గారు ఇప్పుడు దానిని కంప్లయింట్‌గా తీసుకుని సుబ్బరామి రెడ్డి గారికి పంపుతారా అని మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు నన్ను పోస్ట్‌మ్యాన్ గా చూస్తున్నారు. మంత్రిగా కాదు. That is the problem.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మంత్రి గారు అలా అనుకుంటే నేను చేయగలిగింది ఏమీ లేదు. ఒక శాసన సభ్యుడిగా నేను ఇచ్చిన టెలిగ్రామ్ తిరిగి వచ్చింది కాబట్టి అడిగాను. శాసన సభ్యుడి ఉద్యోగం ప్రస్తుతం పోస్ట్‌మన్ కాక ఏముంది? ప్రజలు ఇచ్చిన రిప్రజెంటేషన్స్ తీసుకు వెళ్లి అధికారులకు, మంత్రులకు ఇవ్వడం తప్ప అంతకన్నా చేస్తున్న పెద్ద ఉద్యోగం ఏమీ లేదు. దానిని వారు పోస్ట్‌మాన్ లాగ తీసుకుంటే నేను ఏమీ చేయలేను. రాజు గారు కాబట్టి వారు రాజుగారి లాగానే మంత్రి గారు ఆలోచిస్తే నేను ఏమీ చేయలేను. పెదకూర పాడు, క్రోసూరు రెండు మండలాల్లో 6 సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. నేను మీ ద్వారా సభ దృష్టికి, మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. దానిని ఎంక్వయిరీ చేసి చర్య తీసుకుంటారా?

శ్రీ పి. అశోక గజపతి రాజు:- వర్క్స్ క్వాలిటీ లోపిస్తున్నదని అందరికీ తెలుసు. కనుక అన్ని డిపార్టుమెంటులలో క్వాలిటీ కంట్రోల్ వింగ్స్ ఉన్నాయి. అయినప్పటికీ కూడా ఒక వింగ్‌ను స్థాపించడం జరిగింది. అడ్వయిజర్ టు సి.ఎమ్ స్థాయిలో చేశాము. బహుశా చాలా రాష్ట్రాలలో చేసి ఉండరు ఇది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అందుకే ఆరంభశూరత్వం అని చెప్పాను ఇందాకే.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- మీరు ఎవ్వరినీ మాట్లాడనివ్వరు. మీరు ఒక్కరే. ఇంకొకరు లేరు. అవినీతిపైన పోరాటం చేస్తే అడ్డు రావడమే. ఇదేమి సైకాలజీనో నాకు అర్థం కావడం లేదు. మీరు ఏమి చేసినా ఈ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా పని చేస్తుంది. దయచేసి అది గుర్తుంచుకోండి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అవినీతిని తీయాలని, క్వాలిటీ వర్క్స్ రావాలని ఈ కార్యక్రమం చేశారు. అడ్వయిజర్ గారు రిపోర్టు ఇచ్చారు. ఇది ఈ నెలలోనే ఒకటి, రెండ వ తేదీలలో రెవ్యూ మీటింగ్ కూడా అయింది. ఆ రెవ్యూలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. Whether the Heads of the Departments agree with the Advisor or not, the matters will be referred to the Vigilance Commission. In a democratic form of Government, we are working in accordance with the rule of law and we will definitely initiate action. We will not compromise at the quality of the public works and necessary action will be initiated against the erring officials. But, only thing is that this process has to be hastened. It is also a fact that from the last review to till now, a few more officers have been punished and this process will continue.

ఉ.10.00

యాక్షన్ లేదంటే, ఏ రాష్ట్రంలో రికవరీలు జరిగాయండీ? ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయా? చెప్పండి. ఈ చర్య ఇంకా పటిష్టంగా చేయాలి. ముందుకు తీసుకువెళ్లాలి. We are taking action against the erring officers who are dishonest and those who are compromising at the quality of the public works.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేను ప్రీ కన్సీవ్డ్ నోషన్లో ఉన్నానని అంటున్నారు మంత్రి గారు. నేను ప్రీ కన్సీవ్డ్ నోషన్లో లేను. మోషన్‌లెస్ గా మీరున్నారని నేనంటున్నాను. ఇది ప్రజాధనం. క్వాలిటీ కంట్రోల్ ఉన్నపుడు ఎందుకు ఫెయిల్ అవుతుంది? క్వాలిటీ కంట్రోల్ డిపార్టుమెంటు ఉన్నపుడు మళ్లీ ఒక అధికారిని నియమించడం అంటే మీ తప్పు కనపడుతోంది కదా. క్వాలిటీ కంట్రోల్ కావాలి. స్పెషల్ ఎడ్వయిజర్‌ను వేశారు. 1998లో ఈ పోస్టు క్రియేట్ అయినప్పటి నుంచి, ఏ వర్కులో డెఫిషియెన్సీ ఉంటే ఆ వర్కు గురించి ముఖ్యమంత్రి గారి కార్యాలయానికి, సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ గారి కార్యాలయానికి రిపోర్టులు పంపిస్తున్నారు. మరి ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఏం చేస్తున్నారు? నిద్రపోతున్నారా? ఇంజనీర్ ఇన్ చీఫ్ నిద్రపోతున్నారా? 1998 నుంచి రిపోర్టులు వస్తే ఏం చర్యలు తీసుకున్నారని అడిగితే ప్రీ కన్సీవ్డ్ నోషన్ అంటారు. ఎవరికైనా ప్రమోషన్సు ఇచ్చారా అంటే సమాధానం చెప్పలేదు.

అధ్యక్షా, మన శాసనసభకు ఎదురుగా రోడ్సు వేశారు. మీరు కూడా చూసి వుంటారు. ఎక్కడో చెప్పడం లేదు. అసెంబ్లీ నుంచి లకడీకాపూల్, అక్కడ నుంచి ఖైరతాబాదు, ఎర్రమంజిల్, పంజాగుట్ట కి ఎన్నిసార్లు రోడ్లు వేశారు? మీరే చెప్పండి. లేయర్ల మీద లేయర్లు వేశారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని అంటున్నాం. సుబ్బరామిరెడ్డి గారు రిపోర్టు ఇచ్చారు. దానిలో కొందరు అధికార్ల మీద రిపోర్టు ఉంది. ఆ అధికారులను విచారణ చేశాక ప్రమోషన్సు ఇస్తారా లేక విచారణ చేయకుండానే ప్రమోషన్సు ఇస్తారా? హైదరాబాదు రూరల్ సర్కిల్ ఎస్ఇ గారి సైన్‌బోర్డు మీదనే యాక్షను తీసుకోమని విజిలెన్సు వాళ్లు చెప్పారు. ఈయన చేసిన పని బాగా లేదని సుబ్బరామిరెడ్డి గారు రిపోర్టు ఇచ్చారు. హైదరాబాదు రూరల్ సర్కిల్ ఎస్ఇ మధుసూదన్‌రావు గారికి ప్రమోషను ఇచ్చి నియమించిన మాట వాస్తవమా కాదా? హైదరాబాదు హెడ్‌క్వార్టర్సు బిల్డింగ్ సర్కిల్‌లో ఎస్ఇ విఠల్‌రావు గారికి ప్రమోషను ఇచ్చారు. న్యాయం కాపాడే హైకోర్టు బిల్డింగులోనే కోటిన్నర రూపాయల వ్యవహారం ఉంది. దాన్ని గురించి లోకాయుక్తలో ఇచ్చారు. స్టేట్ హైవేస్ ప్రాజెక్ట్ డెప్యూటీ చీఫ్ ఇంజనీర్‌గా ఆయనను నియమించారు. ఈ రిపోర్టులో చిన్న ఉద్యోగులకు పెన్షన్ నిలుపుదల చేశారు. కాని వీరికి మాత్రం ప్రమోషన్సు ఇచ్చారు. మీ ఎదురుగా అసెంబ్లీ ముందు ఉంది ఈ రోడ్డు. ఎన్నిసార్లు వేస్తే క్వాలిటీ వస్తుంది? ఎన్నిసార్లు వేశారు? 1998లో ఈ సంస్థ ఏర్పాటు చేస్తే అప్పటి నుంచి ఏ రోడ్డును ఇన్స్‌పెక్ట్ చేసి, డెఫిషియెన్సీ ఉన్నా దాని రిపోర్టు ఆ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపించారు. ఏం చేస్తోంది మీ ప్రభుత్వం ? నిద్రపోతోందా? నేను ప్రీ కన్సీవ్డ్ నోషన్ కాదు. మీరు మోషన్‌లెస్. 1998 నుంచి ఎన్ని రిపోర్టులు వచ్చాయి? ఏం చేశారు? 4 లక్షల కిలోమీటర్లు తిరిగి రోడ్సు డెఫిషియెన్సీ ఉందని రిపోర్టు ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపించారు. 1998 నుంచి ఎంతమంది మీద యాక్షను తీసుకున్నారు? తర్వాత ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసింది కాదు. ఏ రోజుకారోజు పంపించారు ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి, సి.ఎం. ఆఫీసుకి. ప్రభుత్వం అంటే ఏమిటి? సి.ఎం. ఆఫీసు ప్రభుత్వం కాదా? ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రభుత్వం కాదా? ప్రభుత్వం అంటే మిధ్య అంటారా? ఎక్కడ పని జరిగిందంటున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- ప్రభుత్వం అంటే ఏమిటనే స్థాయికి వచ్చారు. ప్రభుత్వం లేకపోతే ఎడ్వయిజరే లేరు. అధ్యక్షా, let us not draw an immediate conclusion. ఇండివిడ్యువల్ కేసుల పేర్లేవో చెప్పారు. తొందరగా చెప్పడం వల్ల నేను నోట్ చేసుకోలేకపోయాను. రికార్డ్సు చూసి తీసుకుని, I will find out as to what exactly is happening. It is very very clear that the quality of the public works is to be improve a lot. There is no second opinion on that.

Dishonesty has to be stamped out. Now what happened is that the Advisor has gone around, he has done some inspections, he has made certain references and 276 references have also been answered in which 914 works were done.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- ఎప్పటి నుంచి? From what time?

SRI P. ASHOKGAJAPATHI RAJU: The term of the Committee was initially one year and it has been extended twice and the G.Os are with me and terms of reference were also very clear. The Committee is also sending its reports soon after its inspections.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- ప్రతిరోజూ పంపిస్తారు.

SRI P.ASHOK GAJAPATHI RAJU: We are trying to cover everything. You are saying that there is no action. I am saying that it is wrong. There is some action. References made by the Committee are being sent to various heads of departments. After the last review, they have very clearly told to the heads of departments that if they do not agree with the Advisor, the references will be referred to the Vigilance Commission. Responsibility has to be fixed against these people and it has to be done in a lawful manner. We are following it up.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, నాకర్థం కావడం లేదు. అధికారులు చేసిన దానికి మంత్రి గారు ఎందుకు భారం వేసుకుంటున్నారు? 1998 ఆగస్టులో ఈయనను అపాయింట్ చేశారు. రమారమి వీరు 5 లక్షల కిలోమీటర్లు తిరిగారు. ఏ రోజుకారోజు కాకినాడ నుంచైనా, అనంతపురం నుంచి అయినా రిపోర్టులు డైరెక్టుగా ముఖ్యమంత్రి గారికి, ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి పంపిస్తున్నారు. అధ్యక్షా, ఇప్పుడున్న ప్రతి డిపార్టుమెంటుకీ క్వాలిటీ కంట్రోల్ ఉంది. దీనిపైన ఈయనను పెట్టారు. ఈయన రిఫర్ చేసిన, ఆధారాలతో ఇచ్చిన దానిని మళ్లీ విజిలెన్సుకి పంపించడంలో అర్థం ఏమిటి? అవినీతిని ప్రోత్సహించడానికా? టైము కొంత వెళ్లబుచ్చి, సప్రెస్ చేయడానికా? అధ్యక్షా, 1998 నుంచి ఈనాటి వరకూ 2,220 మంది ఇంజనీర్ల పైన ఆయన ఆధారాలతో సహా రిపోర్టు సమర్పిస్తే మీరేం యాక్షను తీసుకున్నారు? నిన్న కాక మొన్న సిఎం గారు రెవ్యూ చేస్తే చేసి ఉండవచ్చు. ఎందుకు? ఏమయ్యా, ఇన్ని అవినీతి ఆరోపణలు వస్తే మీరేం చేస్తున్నారని రెవ్యూ చేసి ఉంటారు తప్ప, ఆఫీసర్ను, సంబంధిత మంత్రులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. రూ.160 కోట్లు గవర్నమెంటుకి రికవరీ చేయాలంటే కేవలం రూ.6 కోట్లకు మాత్రమే నోటీసులు ఇచ్చారు. మిగతావి ఎందుకు చేయలేదు? కాంట్రాక్టర్సుకు ప్రభుత్వానికి పబ్లిక్‌కు చెప్పుకోలేనిసంబంధాలున్నాయా? ఏదో చెబుతున్నారేమిటి?

ఉ 10 . 10

శ్రీ పి అశోక గజపతి రాజు ః అధ్యక్షా, సంబంధాలు వున్నాయి, చుట్టరికాలు ఉన్నాయి. There is something called decency. There is a report given by the Advisor and they have agreed it. In principle, they have agreed for having an Advisor. I am very thankful. No State ruled by the Congress has an Advisor of this nature. Reports are being followed up.

SRI J.C.DIWAKAR REDDY: There is no follow up action. That is my complaint.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Then you can say that there is no follow up action or you are not satisfied with the follow up action. I can agree with that. It is nobody's case that there is no dishonesty. The suggestion of the Member is that follow up action has to be stepped up. Agreed. It has to be stepped up. Dishonest people should not be supported in any way. Yes, we do agree. Delays add to problems. That is true. That is why frequent reviews have been started. There should not be miscarriage of justice. This is what the Government is doing. We are not going to protect any one and we have no intention to protect anyone.

## విద్యావంతులైన నిరుద్యోగ షెడ్యూలు కులాల యువజనులకు మంజూరుచేసిన పథకాలు

ప్రశ్న నెం. 28( 6965)

సర్వ శ్రీ గద్దె బాబూ రావు(చీపురుపల్లి), కె వెంకట రావు(మల్లేశ్వరం), డి వి బాలవర్ధన రావు (గన్నవరం)– గౌరవనీయులైనసాంఘికసంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) గత 5 సంవత్సరాల కాలంలో ఎన్ ఎస్ ఎఫ్ డిసి మరియు బ్యాంకుల ద్వారా 71,408 మంది విద్యావంతులైన నిరుద్యోగ షెడ్యూలుకులాల యువజనులకు రు . 182 .37 కోట్ల విలువై పథకాలను మంజూరుచేసిన విషయం వాస్తవమేనా ?
ఆ) గ్రామాలవారీగా ఆ పథకాలు మంజూరైన వ్యక్తులకు సంబంధించిన వివరాలను, వారికి మంజూరైన మొత్తాలను డైనమిక్ డేటాలో చేర్చడమవుతుందా ?
ఇ) ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా వాస్తవాలను పరిశీలించడం జరుగుతుందా ?

**శ్రీ జె ఆర్ పుష్పరాజ్ః**

అ) గత ఐదు సంవత్సరాలలో ఎన్ ఎస్ ఎఫ్ డిసి , బ్యాంకుల ద్వారా 71 . 748 మంది విద్యావంతులైన నిరుద్యోగ షెడ్యూలుకులాల యువజనులకు రు . 198 .45 కోట్ల విలువగల పథకాలను మంజూరు చేయడమయింది
ఆ) అవునండీ . గ్రామంవారీ/ లబ్ధిదారుల వారీ సమాచారాన్ని జిల్లాస్థాయిలో కంప్యూటరీకరించడమయింది .
ఇ) అవునండీ .

శ్రీ గద్దె బాబూరావు ః అధ్యక్షా, చదువుకుని ప్రస్తుతం ఉద్యోగాలు లేకుండా ఉన్న నిరుద్యోగులయిన ఎస్ . సి యువకులకు ఇది ఒక మంచి పథకం . గత 5 సంవత్సరాల కాలంలో ఎన్ ఎస్ ఎఫ్ డిసి ద్వారా గాని, బ్యాంకుల ద్వారా గానీ 71 వేల మందికి రు . 182 కోట్ల విలువగల పథకాలు మంజూరు చేశామని చెప్పారు . అయితే మీ ద్వారా మంత్రిగారిని అడిగేది గత 5 సంవత్సరాల కాలంలో ఏ సంవత్స నుండి ఎప్పటివరకు వీటిని మంజూరు చేశారు ? ఇందులో ఎస్ . సి నిరుద్యోగ యువకులకు బ్యాంకుల దారా ఎన్ని పథకాలు మంజారు చేశారు ? ఎన్ ఎస్ ఎఫ్ డిసి ద్వారా ఎన్ని పథకాలు మంజూరుచేశారు ? యువకులను ఈ పథకంలో ఎంపిక చేయడానికి అనుసరించిన మార్గదర్శక సూత్రాలు ఏమిటి ? జిల్లాల్లో వ్రాతపరీక్ష నిర్వహించారా ? ఈ పథకం లో బ్యాంకుషేర్, ప్రభుత్వ షేర్ ఎంత ? మార్జిన్ మనీ సబ్సిడి ఎంత? లబ్ధిదారునికి ఇచ్చిన యూనిట్ కాస్ట్ ఎంత ? మొత్తం ఎన్ని యూనిట్లు ఇచ్చారు . గ్రామాలవారీగా, లేక జిల్లాల వారీగా మంజూరయిన లబ్ధిదారుల వివరాలు చెబుతారా ? గత 5 సంవత్సరాలు కాకుండా ఈ పథకాన్ని ఎప్పటికీ కొనసాగిస్తారా ? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ జె ఆర్ పుష్పరాజ్ ః అధ్యక్షా, ప్రశ్నలో 71,408 మంది లబ్ధిదారులకు రు 108 . 3 కోట్లు అని చెప్పారు . యదార్థంగా 71,748 మంది నిరుద్యో యువకులకు ఉపాధి కల్పించడానికి స్కీములు ఇవ్వడం జరిగింది . ఎన్ ఎస్ ఎఫ్ డి సి

క్రింద ఫండింగ్ ప్యాట్రన్ 20 శాతం మార్జిన్ మనీ, రు 10 వేలు సబ్సిడీ, 5 శాతం లబ్ధిదారుల కంట్రిబ్యూషన్, మిగిలినది సంస్థ లోన్‌గా ఇస్తుంది . బ్యాంకు స్కీమ్ అయితే 20 శాతం మార్జిన్ మనీ, రు 10 వేలు సబ్సిడీ మిగిలింది బ్యాంక్ లోన్ రూపంగా ఇవ్వడం జరుగుతుంది . యూనిట్‌కాస్ట్ ఎన్ ఎస్ ఎఫ్ డి సి క్రింది రకరకాల స్కీములలో వేరు వేరు విధమయిన ఫండింగ్ ఉంది మినీ డైరీ, టెంట్ హౌస్, సెంట్రింగ్ మెటీరియల్, ఇంటర్నెట్ సెంటర్, ఆటోమొబైల్‌గ్యారేజ్ మొదలయిన స్కీములు ఉన్నాయి . యూనిట్ కాస్ట్ రు 60 వేల నుండి రు 1 లక్ష 70 వేలు వరకు ఉంది . అదేవిధంగా బ్యాంకు స్కీమ్ అయితే యూనిట్ కాస్ట్ రు 50 వేలు ఉంటుందని మనవిచేస్తున్నాను . సెలక్షన్ విషయానికి వస్తే జిల్లాస్థాయిలో జిల్లా కలక్టరు అధ్యక్షతన ఇ . డి, డిడి, డిఆర్‌డిఏ, ఆర్‌డివో లతో కూడిన కమిటీ ఎంపికచేయడం జరుగుతుందని సభదృష్టికి తెస్తున్నాను . పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద వున్నాయి . ఎన్ ఎస్ ఎఫ్ డిసికి సంబంధించి దేశం మొత్తం మీద 3 లక్షల మంది ఉంటే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో 1 లక్ష 25 వేల మంది ఉన్నారనే విషయాని కూడా సభదృష్టికి తెస్తున్నాను .

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట్)ః అధ్యక్షా, ఈ మధ్య ఎన్ ఎస్ ఎఫ్ డిసి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది . జిల్లాలవారీగా చూస్తే జిల్లాకు 25, 30 యూనిట్ల కంటే ఎక్కువ ఇవ్వడంలేదు . అందువలన అందరికీ న్యాయం జరిగేట్లుగా మండలానికి, లేక గ్రామానికి ఒక యూనిట్ ఇచ్చేవిధంగా చర్య తసుకోవాలని మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను .

శ్రీ జె ఆర్ పుష్పరాజ్ ః ఇప్పటికి చాలామందికి ఇస్తున్నాము . గౌరవసభ్యురాలు చెప్పిన దానిని కూడా దృష్టిలో తీసుకుని అవసరం అయితే we will increase the number of units also.

MR.DEPUTY SPEAKER: Question No.29(7135) is withdrawn by the Member. Question No.30(6664) is withdrawn by the Member.

## రాష్ట్రంలో వాల్యూయాడెడ్ టాక్స్ (వ్యాట్) అమలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.30-A(7613-E)

SRI ANAM VIVEKANANDA REDDY - Will the Minister for Commercial Taxes be pleased to state:

(a) whether it is a fact that majority of the businessmen and traders are opposing the Value Added Tax (VAT) Policy being implemented in the State; and
(b) whether it is also a fact that businessmen are being subjected to severe harassment by implementing the Value Added Tax (VAT) Policy?

MINISTER FOR REVENUE( SRI P.ASHOK GAJAPATHI RAJU) (DEPUTISING THE MINISTER FOR COMMERCIAL TAXES) :

(a) No Madam.
(b) No Madam.

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు జవాబులో నో, నో అని చెప్పారు . వారు ఈ నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత బిజినెస్ కమిటీ వారితో, ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో, ఎందుకంటే ముఖ్యంగా కన్‌జ్యూమర్ ఎవరయితే ఎఫెక్ట్

అవుతారో అటువంటి కన్జ్యూమర్స్ ఫోరంతో చర్చలు జరిపారా ? జరిపితే వారి అభిప్రాయం దీనికి అనుకూలంగా ఉందా, ఏమన్నా అభ్యంతం వచ్చిందా ?

శ్రీ పి అశోక గజపతి రాజు : చాలారోజులు సుదీర్ఘ చర్చలు జరిగాయి . కొంతమంది వ్యతిరేకంగా వున్నారు, కొంతమంది అనుకూలంగా వున్నారు . There is no unanimity among the trade and industry as to whether there should be a VAT or not. So, the Government of India is also requesting all the States to give effect to VAT from 1st April. There were meetings also held with the trade and industry organisations. Their unions have been called for. Some have objected and some have supported. This is the issue.

ఉ.10.20

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, 'వ్యాట్' మీద ట్రేడర్స్‌లో చాలా వ్యతిరేకత వుంది. ఈ రోజు వ్యాట్‌ను చూస్తే ప్రతి ఒక్క ట్రేడర్ భయభ్రాంతులు అయ్యే పరిస్థితి వుంది. ఈ రోజు నెల్లూరులో మొత్తం ట్రేడర్స్ అందరూ బంద్ పాటిస్తున్నారు. అది ఇంకా గవర్నమెంట్ దృష్టికి రాలేదంటే ఎంతవరకూ సమంజసమో ఆలోచించండి. అధిక భాగం మంది దీనిని వ్యతిరేకిస్తున్నారనేది వాస్తవమేనా అంటే మంత్రిగారు కాదని అన్నారు. కాని అధిక భాగం కాదండీ, అందరూ వ్యతిరేకిస్తున్నారు. ఈ రోజు నెల్లూరులో బంద్ జరుగుతోంది. వచ్చే నెల 5వ తారీఖున స్టేట్ ట్రేడ్ బంద్ జరుగుతోంది. దీనిని మొత్తం అందరూ వ్యతిరేకిస్తున్నారు.

ఇది సెంట్రల్ యాక్ట్ అయినప్పటికీ ఇంప్లిమెంటేషన్ స్టేట్ గవర్నమెంట్ చేయాలి. దీంట్లో శిక్షలు ఎక్కువగా వున్నాయి. చిన్నచిన్న తప్పులకు కూడా శిక్షలు ఎక్కువగా వున్నాయి. ఇది వాస్తవమా, కాదా. ఈ యాక్ట్‌ను తయారు చేసింది ఒక ఫారిన్ కన్సల్టెన్సీ. వారికి ఇక్కడ వాణిజ్యపరమైన ఇబ్బందులు తెలియవు. కన్జూమర్ పాయింట్ ఆఫ్ వ్యూలో చూస్తే ముఖ్యంగా కొనుగోలుదారులు పడే ఇబ్బందులు వారికి తెలియవు, అవి తెలుసుకోకుండా చేసిన యాక్ట్. టాక్స్ కలెక్షన్‌కు మేము వ్యతిరేకం కాదు. ఇది ప్రపంచీకరణకు అనుకూలంగా చేసిన యాక్ట్. అదే కాకుండా హోల్‌సేల్ పాయింట్ నుంచి రిటెయిల్ పాయింట్‌కు వెళ్లేసరికి ప్రతి ఒక్క ఐటమ్ మీదా దాదాపు 4, 5 రూపాయలు ఎక్కువగా ధర పెరిగే పరిస్థితి వుంది.

కొనుగోలుదారుడు నష్టపోతున్నాడు. ముఖ్యంగా మన దేశానికి చెందిన నిపుణులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ చూస్తే, ఒక్క వస్తువు మీద ఇన్‌పుట్ క్రెడిట్ ఎంత శాతం వుందో వినియోగదారుడికి తెలిసే అవకాశమే లేదు. ఈ వ్యాట్ వల్ల, ఇన్‌పుట్ క్రెడిట్ మొత్తం మినహాయింపు పోగా, వ్యాట్ మొత్తాన్ని వినియోగదారునిపై రుద్దే పరిస్థితి ఏర్పడవచ్చుననే విషయాన్ని కూడా వారు చెబుతున్నారు. అమ్మకం పన్నుకు ఇన్‌పుట్ క్రెడిట్ సమానంగా వుండాలని లేదు. అమ్మకంపన్ను, వ్యాట్ కు మధ్య వ్యత్యాసం ఎక్కువగా వుంది. అందువల్ల ధరలు ఎక్కువగా పెరిగే అవకాశం వుందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

దాని తరువాత క్లాత్ మర్చెంట్స్ ఇంత వరకూ వ్యాట్ లో లేరు. ఇప్పుడు వారిని కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేసారు. వారు అదనపు సుంకం కడుతున్నారు, చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల మేము కోరేదేమంటే, వీటన్నిటినీ దృష్టిలో వుంచుకుని, కన్జూమర్స్‌ను, ట్రేడర్స్‌నూ, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారినీ కన్సల్ట్ చేసి దీనిని ఇంప్లిమెంటేషన్‌లోకి తీసుకు రావాలని. ఇప్పటికే ధరలు ఎక్కువై కన్జూమర్స్ కొనే పరిస్థితి లేదు. రైతులు, వ్యాపారస్థులు, కొనుగోలుదారులు అదే మాదిరిగా ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి కరువు రోజులలో 'వ్యాట్ ను తీసుకొచ్చి పెడితే చాలా ఇబ్బంది అవుతుంది.

అలాగే ఇందులో ప్రతి చిన్న దానికీ అరెస్ట్‌లు చూపిస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ఎవరూ వ్యాపారం చేసే పరిస్థితి వుండదు, చేసే అవసరమూ వుండదు. అందుకనే దేశ వ్యాప్తంగా దీనిని వ్యతిరేకిస్తున్నారు, రాష్ట్ర వ్యాప్తంగా దీనిని వ్యతిరేకిస్తున్నారు. కన్‌జూమర్స్‌లోనూ, ట్రేడర్స్‌లోనూ దీని పట్ల చాలా వ్యతిరేకత వుంది. ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు మీకు ఆల్ రెడీ రిప్రజంటేషన్స్ అందజేసారు. వాటిని కన్‌సిడర్ చేసి, డిస్కస్ చేసి, యాక్ట్‌ను అమలులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోండి, అట్లా కానట్లయితే, కొన్ని మార్పులు తీసుకురావడానికి సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, పన్ను అంటే జనరల్‌గా ఎవరికీ ఇష్టం వుండదు. ఎందుకంటే డబ్బు కట్టవలసి వుంటుంది కనుక. అయితే కమర్షియల్ టాక్సెస్‌కు వచ్చేసరికి ట్రెడిషనల్‌గా మల్టీపాయింట్ టాక్స్ స్టార్ట్ అయింది. ట్రేడ్ ప్రాక్టీసెస్ ప్రకారంగానే ప్రపంచమంతానూ, మన దేశంలోనూ అదే విధంగా ప్రారంభం అయింది. ఎన్నిసార్లు టాక్స్ వుంటే ఆ ట్రేడ్ ప్రాక్టీసెస్ ప్రకారంగానే అన్నిసార్లూ పన్ను పడితే, ఇది కన్‌జూమర్ ఇంటరెస్ట్‌లో కాదు అనే భావనతో మాన్యుఫాక్చరింగ్ ఎప్పుడు ఎక్కువ అయిందో, ప్రపంచంలో అప్పుడు సింగిల్ పాయింట్ టాక్స్‌కు వెళ్లడం జరిగింది.

సింగిల్ పాయింట్ టాక్సేషన్‌లో కొన్ని ఈవిల్స్ లైక్ సిస్టర్ కన్‌సర్న్స్ వచ్చినందువల్ల ఇప్పుడు ప్రపంచంలో అందరూ వ్యాట్‌కు వెళుతున్నారు. అసలు ధర ఎంత వుంటే, దానికి పన్ను అనే విషయం, taxation should not be a reason for cascading prices అనే ఉద్దేశ్యంతో ఈ వ్యాట్ సిస్టమ్‌ను పెట్టడం జరిగింది. అయితే లాస్ట్ ఇయర్ జరగవలసింది పోస్ట్‌పోన్ అయింది. వ్యాట్ వుండాలా, వద్దా అనే చర్చ విపరీతంగా జరిగింది. అప్పుడు కొన్ని వాణిజ్య వర్గాలు కావాలని, కొందరు వద్దని అనడంతో వివాదాలు నడుస్తున్నాయి. Here the question is of a commodity which does not suffer tax gets caught, then the whole transaction can be traced అనేది, అది కూడా వస్తున్న విషయం.

ఇంకొకటి ఏమిటంటే, చిన్నచిన్న వ్యాపారస్థులు ఇందులోకి వస్తారని చెప్పి భయాందోళనలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. Those whose turnover is less than Rs.2 lakhs, they do not come under VAT. Arrest laws are being opposed by certain sections of the trade.These are for habitual type of offenders. They are not for regular mistakes that have been done. They have to take the permission of the Commissioner అని ఇది కూడా వుంది. అయితే ఒక ప్రక్క కొందరు, a section of the trade says that they do not want VAT. All the State Governments also have told the Government of India that their revenues are likely to fall because of this. But the Government of India is saying that they will compensate the revenues of the State Government. ఇది రెండు, మూడు సంవత్సరాల నుంచీ నడుస్తున్న వ్యవహారమే. ఇప్పుడు కొత్తగా వచ్చింది కానే కాదు. అందరితో చర్చించాము, చర్చించడానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు. ఎక్కడ నుంచైనా మంచి ఐడియాస్ వస్తే, తప్పకుండా స్వీకరిస్తామని తెలియజేస్తున్నాను.

మన పన్ను వ్యవస్థ పబ్లిక్‌కు నెగెటివ్‌గా వుండకూడదనే ఉద్దేశ్యంతో, వ్యాట్ అసలు ధరకు పన్ను అని వచ్చింది కాబట్టి this has happened. The Government of India has advised all the State Governments to implement it from the 1st of April. It is coming.

శ్రీ పి.జగన్మోహన రావు : అధ్యక్షా, మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. వ్యాట్‌ను ఇంప్లిమెంట్ చేయమని సెంట్రల్ గవర్నమెంట్ అన్ని స్టేట్స్‌నూ అడుగుతోంది కాబట్టి మన రాష్ట్రం కూడా దీనిని ఇంప్లిమెంట్ చేయాలని వారు చెబుతున్నారు. నేను వారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. మా సభ్యులు చాలా వివరంగా, చాలా చక్కగా సమస్యను వివరించారు. వాటి అన్నిటితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఈ రాష్ట్రంలోని ట్రేడర్స్‌లో చదువుకున్నవారి సంఖ్యతీసుకుంటే, చాలా తక్కువగా వుంది.

నీరు పెట్టిన నిబంధనలను వారు అర్థం చేసుకుని, సక్రమంగా రిటర్న్సును ఫైల్ చేసి, పన్ను కట్టాలంటే, వారికి ఆ సామర్థ్యం లేదు. అందుకని, నేను మంత్రిగారిని కోరేది, ఇల్లిటరసీ ఎక్కువగా వుంది కాబట్టి, వారి విషయంలో ఇంకా బాగా చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే, వారు బొబ్బిలిలో ఊరేగింపుగా వచ్చి మాకు మెమోరాండం ఇచ్చారు. ఇది చాలా ఘోరంగా వుంది, మాకు తెలియకుండా మేము చేసిన తప్పుకు మాకు అవకాశం ఇవ్వకుండా మమ్మల్ని జైల్‌లో పెట్టిస్తే మేము ఇబ్బందుల పాలవుతాము,ఆఫీసర్స్ మమ్మల్ని ఎక్కువగా వేధించడానికి వారికి ఎక్కువ అవకాశం ఇస్తున్నారని చెప్పారు.

మంత్రిగారు ఒక విషయం క్లారిఫై చేయాలి. రు.2 లక్షలకు పైబడి టర్నోవర్ వున్న వారికి ఇది వర్తిస్తుందని మంత్రిగారుచెప్పారు. రు.2 లక్షలంటే, టాక్సబుల్ ఇన్‌కమా, లేకపోతే టోటల్ టర్నోవరా అనేది మంత్రిగారు చెప్పాలి.
ఉ.10.30

డా. ఎమ్.ఎస్. పార్థసారధి :- అధ్యక్షా, ఈ 'వ్యాట్' కి సంబంధించి విస్తృతమైన చర్చ జరుగుతున్న మాట వాస్తవమే. భిన్నాభిప్రాయాలు ఉన్నా కూడా నిజమైన ట్యాక్స్ పేయర్స్ ఈ వ్యాట్‌ని అభినందిస్తున్నారు. దీంట్లో అధికారులు ఏర్పాటు చేసిన ప్రొవిజన్స్‌పై తీవ్ర వ్యతిరేకత ఉంది. గతంలో, విజిలెన్స్ యాక్ట్ తెచ్చినప్పుడు అందులో అరెస్ట్ చేయడం అనే ఒక క్లాజ్‌ని ఆధారంగా చూపించి అధికారులు 29 వేల కేసులను బుక్ చేస్తే, వాటిలో కేవలం 245 కేసులు మాత్రమే ప్రూవ్ అయ్యాయి. ఇందులో కూడా అరెస్ట్ అనే క్లాజ్‌ని చూపించి, అధికారులు, ట్యాక్స్ కలెక్షన్ కన్నా విపరీతంగా లంచాలు తీసుకొనే అవకాశం ఉందే తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. దయచేసి, అరెస్ట్ అనే ప్రొవిజన్‌ని మాత్రం ఖచ్చితంగా తీసివేయాలని కోరుతున్నాను. అధికారులు వారి అవినీతి కోసం కొన్ని చోట్ల చూసి చూడనట్లు వెళ్లి, మరికొన్ని చోట్ల ఈ క్లాజ్ ని దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉంది. అందువల్ల సంబంధిత అరెస్ట్ క్లాజ్‌ను తీసివేయు విధంగా కేంద్రప్రభుత్వంకి రికమండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, నా నియోజక వర్గమైన రాజమండ్రిలోని వర్తకులు 'వ్యాట్' వల్ల ఇబ్బందులేర్పడతాయన్న ఆందోళన చెంది మాకు రిప్రజంట్ చేయడం జరిగింది. సరళీకృత పన్ను విధానం వల్ల ఆదాయం పెంచుకొవచ్చన్న మార్గంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. సంక్లిష్టమైన విధానాలు ఉన్నాయి. అధికారుల జులుం వల్ల వ్యాపార వర్గాల వారు చాలా నష్టాలకు గురౌతున్నారు. ఇవి అధికారుల్లో అవినీతికి దోహదం చేస్తున్నాయి. జాతీయ విధానంగా, వ్యాట్ విధానాన్ని అవలంభించడం వల్ల మన రాష్ట్ర ఆదాయానికి పెద్దఎత్తున గండి పడుతున్న మాట వాస్తవం. కేంద్ర ప్రభుత్వం దానిని బర్తీ చేస్తామని అంటున్నది. వారు ఏ దామాషాలో బర్తీ చేస్తుందో తెలియజేశారా? మన రాష్ట్రంలో నిరక్షరాశ్యత 39%కి పైగా ఉంది. అందువల్ల, వ్యాపారస్థులకు ఫారమ్ ధాఖలు చేసే విధానం క్లిష్టతరంగా ఉంటే సామాన్య వ్యాపారస్థులు అష్టకష్టాలపాలౌతారు. జనరల్‌గా ట్యాక్స్ గ్రాస్‌లోనే కట్టే విధానం ఇప్పటివరకు అమలౌతోంది. ఎప్పటికప్పుడు డాక్యుమెంటేషన్ మెయింటేన్ చేయాలంటే ఇబ్బంది పాలౌతారు. కాబట్టి అందరితో సంప్రతించి, వ్యాపారస్థుల కష్టనష్టాలను విచారించి, తగిన విధంగా మార్పులు చేసి ఈ వ్యాట్ విధానాన్ని అమలు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు ఈ వ్యాట్ విషయమై గత రెండు సంవత్సరాలుగా చర్చ జరుగుతోంది. ఇది కేంద్ర ప్రభుత్వం తెచ్చినటువంటి చట్టమే అయినా, రాష్ట్రంలో చాలా చర్చ జరిగింది. కొంత మంది పెద్ద వ్యాపారస్తులు ఈ వ్యాట్ విధానాన్ని ఒప్పుకొన్నారు. ఇది అందరికీ తెలిసిన నగ్న సత్యం. చిన్న మధ్యతరగతి వ్యాపారస్థులు మొదటి నుండి ఈ వ్యాట్‌ని వ్యతిరేకిస్తున్నారు. వీరు వారి వారి యూనియన్స్ ద్వారా ప్రజా ప్రతినిధుల ద్వారా అనేక రిప్రజంటేషన్స్‌ని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ట్యాక్స్ వసూలు చేయడం విషయమై ఎవరికీ బేధాభిప్రాయాలు లేవు. వ్యాట్‌ని యింప్లిమెంటేషన్ చెసే విధానంలో క్రిమినల్ ప్రొవిజన్స్ పెట్టడం వల్ల భయంకరమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వీటి వల్ల వ్యాపారస్థులు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయి. వీటి విషయమై తప్పకుండా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. రెండు లక్షల రూపాయల లోపు

వ్యాపారం చేసుకొనే వారికి ఈ వ్యాట్ వర్తించదని మంత్రి గారు చెప్పారు. చిన్న ఖిల్లీ షాపు పెట్టుకొన్న వ్యాపారస్థుడు కుడా రెండు లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నాడు. 60,70 శాతం మంది రెండు లక్షల నుండి పది లక్షల రూపాయల లోపు వ్యాపారం చేస్తున్నారు. మన రాష్ట్రంలో వ్యాట్ నిబంధనలను అమలు చేసే పరిస్థితికి వస్తే వ్యాపారస్థులకు మనుగడ ఉండదు. దీనిని యింప్లిమెంటేషన్ చేసే ముందు తిరిగి పునరాలోచన చేయాలి. రాష్ట్రంలోని వ్యాపారస్తులతో ఛేంబర్ ఆఫ్ కామర్స్ వారితోను,ఇతర అసోసియేషన్స్‌తోనూ మరో మారు ప్రభుత్వం చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎక్స్‌పోర్టు చేసే ఐటమ్స్‌కి ఈ వ్యాట్ విధానం వర్తించదు. ఎక్స్‌పోర్టు చేసే ఐటమ్స్‌ని తయారు చేసేది పెద్ద పెద్ద వ్యాపారస్థులే. వీరు వాడే రా మెటీరియల్స్‌కి కట్టినటువంటి సింగల్ పాయింట్ ట్యాక్స్‌లో కూడా రెమిషన్ ఇస్తున్నారు. వీరికి ఎక్స్‌పోర్టు ట్యాక్స్ వర్తించదు. రామెటీరియల్ ట్యాక్స్ రిటర్న్ చేస్తారు. మన రాష్ట్రంలో, దేశంలో వాడే వస్తువులపై వ్యాట్ విధానముతో కన్జ్యూమర్ గానీ, ఛేంబర్ ఆఫ్ కామర్స్ గానీ వ్యాపారస్థులకు ఇబ్బంది జరిగే పరిస్థితుల గురించి పునరాలోచన చేయాలి. క్రిమినల్ ప్రొవిజన్స్ యాక్ట్‌లో ఉన్నాయి, వాటి విషయమై కూడా పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వ్యాట్ విధించడం వల్ల కమర్షియల్ ట్యాక్స్ శాఖకు వచ్చే ఆదాయం తగ్గుతుందని మంత్రి గారు చెప్పడం జరిగింది. ఎంత వరకు తగ్గుతుందో ఇప్పటికే ప్రభుత్వం దగ్గర అంచనాలు ఉండవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఎంత వరకుబర్తీ చేస్తుందో స్పష్టమైన సమాచారం మంత్రి గారు ఇవ్వాలి. చిన్న మధ్యతరగతి వ్యాపారస్థులకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి ప్రభుత్వ పరంగా ఆలోచన చేసి కేంద్రప్రభుత్వానికి అవసరమైతే మన సలహాలను ఈ సభ ద్వారా వారికి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, రాష్ట్రంలోనూ, వ్యాపారస్థుల్లోను నిరక్షరాశ్యత ఉందని చెప్పారు. అయితే, రిటర్న్స్ ఫైలింగ్‌కి వచ్చేసరికి ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఎట్లా ఉందంటే, dealers above Rs.10 lakh turnover should file monthly returns. ఈ వ్యాట్ పరిస్థితులో dealers up to Rs.20 lakh turnover will file only quarterly returns. Only those above Rs.20 lakh turnover are to file monthly returns. ఇది ఒకటి. దాని రిజిస్ట్రేషన్‌కి వచ్చేసరికి ఇప్పుడున్న పరిస్థితి ప్రతి డీలర్ before commencement of business, రిజిస్టర్ చేయాలి. వ్యాట్ యాక్ట్‌లో only dealer above Rs.2 lakh turnover is to register and no need to register before commencement. Then registration fee. ఇప్పుడు సంవత్సరాకి రిజిస్ట్రేషన్ ఫీ రెన్యువల్ ఫీ ఉంటుంది. వచ్చే యాక్ట్‌లో No registration fee and no renewal fee and security deposit etc., ఇటువంటి కొన్ని డిఫరెన్సెస్ ఉంటాయి. ప్రాసిక్యూషన్‌కి వచ్చే సరికి it provides for prosecution అధ్యక్షా, with the permission of the Commissioner of Commercial Taxes. This is for what we have in the police terminology 'habitual offenders' or what we have in the taxation terminology 'chronic defaulters.'

ఉ.10.40

ఇప్పుడు వున్న పెనాల్టీస్ కూడా ప్రస్తుతానికి five times of the tax sought to be evaded. In the new Act no penalty for delay in filing the returns and paying tax if delay is up to ten days. Normally penalty is between 10% and 25%. In any fraud it goes up to 200%. There are sections of trade particularly small things where hotels etc., are coming. They get also an inpute credit. Without an inpute crdit the cascading effect of taxs goes to the consumers. So when it is advantageous for those sections of trade, they are asking for it. Those who feel disadvantageous, they are not asking for it. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనేది, 'we will compensate you totally, so that' మీ రెవిన్యూ తగ్గదు అని. అధికారులు ఏమనుకుంటారంటే --- ఎందుకంటే, వారు అనుకుంటూ వుంటారు, మేము కూడా వింటూ వుంటాము. బాబూ, మాకు వ్యాట్ వద్దు, వ్యాట్ వస్తే the transactions become traceable-- అప్పుడు మాకు అన్‌టాక్స్ రెవిన్యూ పోతుంది అనేది అధికారులకు భయం. ఇట్లాగే ప్రతి సెక్షన్ వారికీ భయం వుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అన్‌టాక్స్ అంటే ఏమిటి ?

శ్రీ పి.అశోక్ గజపతిరాజు ః అది మీకు తెలియాలి, ట్రేడర్స్ చెప్పాలి, నాకూ తెలియదు. వ్యాట్ ఆఫీసర్స్‌కూ వద్దు, వ్యాపారస్తులకూ వద్దు, ప్రజలకూ వద్దు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దానిని అన్ని రాష్ట్రాలలోనూ ఇంప్లిమెంట్ చేయాలని అంటున్నారు. ఎకానమీలో గ్రోత్ కావాలంటే కన్‌జూమర్‌కు కాస్కేడింగ్ ఎఫెక్ట్ ఆఫ్ టాక్సెస్ రాకూడదు అనుకుంటే, వ్యాట్ ఒక్కటే మార్గం. Any suggestions can be given and they can be discussed. We have no objection. We are willing to open discussion. We will accept any suggestions.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, I suggest to the Government one thing. స్టేట్‌వైడ్ బంద్ అంటున్నారు. నెల్లూరులో ఈ రోజు బంద్ జరుగుతోంది. ట్రేడర్స్ యొక్క సమస్యలను విని, వారి సమస్యలను అవగాహన చేసుకుని, అవి సమస్యలు కాకుండా వుండడానికి, వాటిని పరిష్కరించే ప్రయత్నం మీరు ఎందుకు చేయకూడదు ? అంతవరకూ దీనిని ఆపివేయండి. ఒక వారమో, రెండు వారాలో ఈ కార్యక్రమం అమలు చేయకుండా ఆపి, వారితో చర్చించి, తరువాతే దీనిని ఇంప్లిమెంట్ చేయండి, అంతవరకూ దీనిని ఆపండని అడుగుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు ః అందరితో డిస్కస్ చేసాము, చేస్తాము కూడా. ఎందుకంటే, కొత్త లెజిస్లేషన్, the new law has to come into force w.e. 1st April. W are not going to stop talking to anybody. We have to talk. We will talk. Any good suggestions from any quarter are welcome. We invite suggestions. గత కొన్ని సంవత్సరాల నుంచీ చేస్తున్నాము, ఇప్పుడు కూడా చేస్తున్నాము.

## రాష్ట్రంలో అదనపు సెషన్స్ జడ్జి కోర్టుల ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .30-బి(7611-G)

SRI SANKINENI VENKATESWARA RAO(Thungathurthi) - Will the Minister for Law and Courts be pleased to state:-

a) Whether there is any proposal with the Government to establish Additional Sessions Judge Courts in the State;
b) If so, the number of Courts for which proposals have been received by the Government from the Court; and
c) When the said Court will be sanctioned at Suryapet of Nalgonda District and the time by which its construction will be completed?

MINISTER FOR LAW AND COURTS (SRI P.CHANDRASEKHAR):

a) Yes, Sir.
b) Twelve proposals have been received by Government from High Court.

c) High Court of A.P., from time to time have recommended for establishmnent of (971) various types of Courts in A.P. which includes establishment of Additional Sessions Judge Court at Suryapet. For establishing all the (971) Courts the expenditure is estimated to about Rs.1000/- to Rs.1500/- crores. Government of India were addressed for financial assistance. But Government fo India have informed that they are not in a position to provide any additional amount.

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రంలో అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్ ఏర్పాటు గురించి అడగడం జరిగింది. అందులో 12 కోర్టులకు సంబంధించి హైకోర్ట్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం, దానికి సంబంధించిన బడ్జెట్ గురించి మంత్రి గారు చెప్పడం జరిగింది. అయితే ప్రొద్దుటూరు, నంద్యాల ప్రాంతాలలో వున్న కోర్టులను షిఫ్ట్ చేయడం జరిగింది. అదే విధంగా నల్గొండ జిల్లాలో 5 అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్ వున్నాయి. నంద్యాల, ప్రొద్దుటూరు కోర్టులను ఏ విధంగా షిఫ్ట్ చేసారో, అదే విధంగా సూర్యాపేట కోర్టును కూడా షిఫ్ట్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అంతే కాకుండా జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో, 200 కి.మీ. పరిధిలో 5 అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్ వుండడం వల్ల కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వున్న అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్‌కు వెళ్లాలంటే అక్కడి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా వుంది. ఆ నియోజక వర్గాలలోని చివరి గ్రామాల ప్రజలకు మరీ ఇబ్బంది కరంగా వుంది. ప్రభుత్వం మీద, ప్రజల మీద ఆర్థిక భారం పడకుండా అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్‌ను సూర్యాపేటకు మార్చమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు షిఫ్టింగ్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఎప్పటిలోగా ఆదేశిస్తారో చెప్పవలసిందిగా కూడా కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, మిత్రులు వెంకటేశ్వర రావు గారు సూచించినట్లుగా ప్రభుత్వంపై అదనంగా ఏ రకమైన ఆర్థిక భారం పడకుండా ప్రస్థుతం జిల్లా కేంద్రాలలో పనిచేస్తున్న అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్‌ను, ఎక్కడైతే వాటికి డిమాండ్ ఎక్కువగా వుందో, ఆ డివిజన్ కేంద్రాలకు తరలించినట్లయితే, అక్కడ కక్షిదారులకు సౌకర్యం కలిగించడంతోపాటు ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుంది. ఎందుకంటే ఈ ప్రొడక్షన్ వారెంట్స్‌తో ప్రతి సంవత్సరమూ రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల మేరకు భారాన్ని భరించవలసి వస్తోంది. ఉదాహరణకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో 5 అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్ పనిచేస్తున్నాయి. ఒక అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్‌ను జగిత్యాలకు తరలించినట్లయితే, సగానికి సగం పని జగిత్యాల సబ్ డివిజన్‌కు వెళుతుంది. అందువల్ల జగిత్యాలలోని కక్షిదారులను ఆదుకున్న వాళ్లం అవుతాము, రాష్ట్ర ప్రభుత్వం మీద ఆర్థిక భారం తగ్గించిన వాళ్లం కూడా అవుతాము.

దయచేసి జిల్లా కేంద్రాలలో వున్న అదనపు సెషన్స్ జడ్జ్ కోర్ట్స్‌ను జిల్లాలో అవసరం వున్న ప్రాంతాలకు తరలించడానికి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. 12 కోర్ట్‌లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయని మంత్రిగారు అన్నారు, వాటి వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ : జిల్లా కేంద్రాలలో వున్న కోర్ట్‌లను షిఫ్ట్ చేయాలంటే అందుకు హైకోర్టు పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం వుంటుంది. గౌరవ సభ్యులు కోరిన ప్రకారం ఈ రెండు ప్రపోజల్స్ హైకోర్ట్‌కు వ్రాస్తాము. హైకోర్ట్ ఒప్పుకుంటే మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. షిఫ్టింగ్ ఆర్డర్స్‌ను వెంటనే ఇష్యూ చేస్తాము.

అదే విధంగా 12 కోర్టుల వివరాలను గురించి అడిగారు, అడిషనల్ ఫ్యామిలీ కోర్ట్, హైదరాబాదు, స్పెషల్ కోర్ట్ టు డీల్ విత్ ఎస్.సి./ఎస్.టి. కేసెస్, మహబూబ్‌నగర్, స్పెషల్ కోర్ట్ ఫర్ ఎస్.టి. కేసెస్, మెదక్, అడిషనల్ కోర్ట్, నిజామాబాద్, అడిషనల్ కోర్ట్ సూర్యాపేట, అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కోర్ట్, ఒంగోల్, అడిషనల్ కోర్ట్ గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, తణుకు, కొవ్వూరు, నర్సాపూర్. ఇవి కాకుండా ఇంకా మొత్తం 971 ప్రపోజల్స్ వున్నాయి, అయితే ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ ఎక్కువ అవుతుందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అడిగాము, వారు ఒప్పుకుంటే గవర్నమెంట్ ముందుకు వెళుతుంది.

ఉ.10.50

లేదు అనుకొంటే షిఫ్టింగ్ ఆఫ్ కోర్టు అయితే హైకోర్టు వాళ్లు ఒప్పుకొంటే ప్రాబ్లమ్ ఉండదు.అక్కడ బిల్డింగ్ ఉండాలి, మళ్లీ కొత్తగా బిల్డింగ్ కట్టుకోవాలంటే ప్రాబ్లమ్ అవుతుంది. హైకోర్టు వాళ్లకి మేము రాస్తాము, స్థానికులు బిల్డింగ్ ఇస్తే దానికి ఏమి ఇబ్బంది ఉండదు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:అధ్యక్షా, కరీంమ్‌నగర్ జిల్లా జగిత్యాలకు సంబంధించి గత దశాబ్ద కాలం నుంచి అదనపు జిల్లా కోర్టు కావాలని ప్రభుత్వానికి, హైకోర్టుకు విజ్ఞప్తులు చేయడం జరిగింది. భవన సముదాయం సౌకర్యాన్ని కూడా స్థానికంగా సూచించడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది. దయచేసి న్యాయ శాఖ మంత్రిగారు చొరవు తీసుకొని త్వరితగతంగా అదనపు జిల్లా కోర్టు ఏర్పాటం చేయడానికి తగు చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, అడిషనల్ జిల్లా కోర్టు కొరకు స్థానికులు అడిగారు, కాని హైకోర్టు రికమెండు చేయలేదు. హైకోర్టు దగ్గరకు పంపించాము, హైకోర్టు దగ్గర వుంది. ఒకవేళ షిఫ్టింగ్ అయితే అది చూస్తాము.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో అకామిడేషన్ వుంటే హైకోర్టు పర్మిషన్ ఇస్తే షిఫ్టింగ్ చేస్తామని అన్నారు. సూర్యాపేటలో గతంలో సబ్ కోర్టు పాత బిల్డింగ్ ఉన్నది. ఈ మధ్య కాలంలో ఎంపిల్యాడ్స్, ఎంఎల్ఏ ఫండ్సు నుంచి కొత్త సబ్‌కోర్టు బిల్డింగ్ కట్టడం జరిగింది. దానితో అక్కడ సబ్ కోర్టు పాత బిల్డింగ్ అదనంగా వుంది, చాంబర్ కూడా వుంది. అందుకే ప్రొద్దుటూరు, నంద్యాల మాదిరిగా షిఫిటింగ్ కోసం హైకోర్టుకు ప్రతిపాదనలు పంపి, వచ్చిన వెంటనే సూర్యాపేటలో అదనపు సెషన్ కోర్టు ఏర్పాటు కోసం త్వరలో ఆదేశాలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . వెంకట సుబ్బయ్య(రేపల్లె): అధ్యక్షా, తెనాలిలో రెండు అడిషనల్ సబ్ కోర్టులు ఉన్నాయి. రేపల్లె ఏరియాల్లో పక్కా భవనాలు పూర్తి స్థాయిలో ఉన్నాయి. రేపల్లె, కూచినపూడి ఎరియాల్లో ఉన్న కేసుల్లో తెనాలిలో ఉన్న సబ్ కోర్టుకంటె ఎక్కువ కేసులు ఉన్నాయి. మొత్తం రేపల్లె ఏరియా నుంచి అందరు కూడా తెనాలి వెళ్లవలసిన పరిస్థితి వస్తావుంది. ఇది హైకోర్టు వారు కూడా రికమెండు చేశారు. మంత్రిగారి దగ్గర ఫైలు వుంది. తీర ప్రాంతం నుంచి అందరు తెనాలి రావాలంటే చాలా ఇబ్బందిగా వుంది. హైకోర్టు వారు రికమెండు చేశారు కాబట్టి మంత్రిగారు సానుకూలంగా పరిశీలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు(గుడివాడ): అధ్యక్షా, గతంలో విజయవాడకి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. విజయవాడలో 2,3 అదనపు జిల్లా కోర్టులు ఉన్నాయి. గుడివాడకు షిఫ్టింగ్ కోసం గతంలో మంత్రిగారిని అడిగాను, దానిని ఏమైన పరిశీలిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, షిఫ్టింగ్ కొరకు హైకోర్టు పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం వుంది. కొత్త కోర్టులు ఏర్పాటు చేయాలంటే కొంత ప్రాబ్లమ్ వుంది. షిఫ్టింగ్ కొరకు గౌరవ సభ్యులు మరొకసారి రైటింగ్‌లో ఇస్తే, హైకోర్టుకు పంపిస్తాము, హైకోర్టు నుంచి ప్రతిపాదనలు వచ్చిన వెంటనే ఇచ్చి వేస్తాము ఇబ్బంది లేదు.

## జీరో అవర్

SRI YOUNUS SULTAN(Khamma): Sir, the subject I am going to raise is pertaining to the Minister for BC Welfare. Sir, the district of Khammam was once part of composite Warangal District. These districts contain a sizable number of people belonging to Munnur Kapu community.

Sir, during the last three years, in Khammam District, the people from Munnuru Kapu Community were facing lot of hardships in getting BC Certificates. Sir, majority of these people belongs to poor families and their children are now being denied the issuance of BC Certificates. Sir, it is surprising that in cases where a brother got a BC Certificate, his sister was denied the same, without any reaon. Sir, this is happening because of the selective approach being adopted by the lower level revenue officials. Until and unless they were given money, they were not issuing BC certificates to the people belonging to Munnuru Kapu Community. Sir, such a situation is prevailing for the past three years. Sir, therefore, through you, I would request the Hon'ble Minister for BC Welfare and also the Minister for Revenue, to kindly look into the matter and sort out the difficulties being faced by the Munnuru Kapu Community people in getting BC certificates. Sir, the association people are now waiting outside to meet the Minister and to submit him a memorandum. Through you, I would request the Minister for BC Welfare to kindly give them some time, to enable them to present their point of view.

శ్రీ ఎన్.నరసింహారావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు బి.సి. సర్టిఫికెట్సు మీద చెప్పడం జరిగింది. తప్పనిసరిగా పరిశీలించి చర్య తీసుకుంటాము.

جناب پریم سنگھ راٹھوڑ - ادھیاکشا جی میرا اسمبلی حلقہ ایک بیوپاریوں کا حلقہ ہے - 10 جنوری کے دن Sale tax Department کے لوگ videography کرنے کیلئے ایک D.O. letter جاری کئے - اس D.O. letter کا نمبر 210/2003 ہے اس کی تاریخ 3rd January 2003 ہے - اسمیں لکھا ہوا ہے کہ According to the provisions of A.P. Government Sales Tax Act میں y dealer whose turn everover is below 2 lakhs is exempted from payment. اس کے ساتھ یہ بھی لکھا ہوا ہے کہ an opportunity would be given to the dealers who are willing to enhance their turnover by circulating the following letter enclosed. ان بیوپاریوں کو نا تو کوئی لیٹر دیا گیا اور نہ ہی کوئی اطلاع دی گئی پورے دوکانوں کی videography کی گئی اور photos بھی لئے گئے - جبکہ خود order میں صاف طور پر لکھا ہوا ہے کہ جو بیوپاری کا turnover دو لاکھ روپیوں سے کم ہے ان بیوپاریوں کو ٹیکس ہی نہیں ہے - میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ ان دوکانوں کی videography کیوں کی گئی - کیا یہ لوگ چور ہیں - یہ دوکاندار جب Sales Tax کا license لیتے ہیں اسی وقت ہی ان لوگوں کے photo لیئے جاتے ہیں اس کے بعد Registration کیا جاتا ہے - Sales Tax Department کے لوگ غریب لوگوں کے گھروں کے اندر گھس گئے - اگر ایک غریب آدمی کے پاس دو کمروں کا گھر ہوتا ہے تو ایک کمرہ میں خود رہے کر دوسرے کمرے کو کرایہ پر دے لیتے ہیں - جہاں پر Gowdon لکھا ہوا ہوتا ہے وہاں پر نہیں دیکھے بلکہ گھروں کے اندر عورتوں کو دھکا مار کر کمروں میں گھس گئے ہیں اور الماریوں کو کھول کر check کئے ہیں - میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ کیا شکر، گیہوں وغیرہ الماریوں کے اندر رکھا جاتا ہے ؟ آفیسرس کی ایسی حرکتیں انتہائی خراب بات ہے - کیا بیوپاری چور ہیں - بیوپاریوں کے اندر وڈیو گرافی کرنے کا کیا مقصد ہے - یہ کونسے قانون کے تحت کیا گیا - کیا بیوپاریوں کیلئے secracy کا کوئی ایکٹ نہیں ہے - بیوپاری لوگ جو کاروبار کرتے ہیں کیا وہ دھندا نہیں مانا جاتا؟ کیا انھیں کاروبار کرنے کا حق نہیں ہے؟ ان بیوپاریوں کی videography کرنے کا کیا مطلب ہے - چوروں کی videography کی جائے، ڈاکیتوں کی videography کی جائے اور ISI Agents کی Videography کی جائے - کیا یہ بیوپاری لوگ ISI Agents ہیں؟ پھر کیا وجہہ ہے ان لوگوں کو videography کی گئی - مسٹر چیرمن صاحب میں آپ کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ میں نے ان بیوپاریوں کی جو Association ہے بات کی اور DCTO سے بات چیت کی - میں اس حلقہ کا متعلقہ ایم ایل اے ہوں - کیا ایم ایل اے کی کوئی قدر و قیمت نہیں ہے - اس تعلق سے میں نے Revenue منسٹر صاحب سے بات کی انھوں نے مجھ سے کہا کہ اچھے تجاویز لینے کے لئے تیار ہوں - Tax کے اندر simplification کرنے کیلئے تیار ہوں - چندر بابو نائیڈو صاحب کی حکومت بہت اچھا کام کر رہی ہے لیکن ڈپارٹمنٹ والے انھیں بدنام کرنے کیلئے ایسی حرکتیں کر رہے ہیں - انھیں معمول نہیں ملنے کی وجہہ سے ان بیوپاریوں کو ستایا اور ان پر ظلم کیا جا رہا ہے - یہ اچھی بات نہیں ہے - میں حکومت سے مطالبہ کرتا ہوں جو لوگ videography کئے ہیں ان کے خلاف فوری action لیں -

---

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపి యాక్షన్ తీసుకుంటాము.

جناب سید سجاد- سب سے پہلے اس ایوان کا احترام اور عزت کرنا چاہئے- ایوان کا اجلاس چل رہا ہے زیرو اوور چل رہا ہے اس ایوان میں منسٹرس موجود نہیں ہیں مسٹر ڈپٹی اسپیکر صاحب آپ تمام منسٹرس کو ہدایت دیں کہ زیرو اوور کے دوران تمام منسٹرس ایوان میں موجود رہیں- میں جو مسئلہ اٹھانے جارہا ہوں وہ وزیر داخلہ سے تعلق رکھتا ہے- وزیر داخلہ ایوان میں موجود نہیں ہے -مسٹر ڈپٹی اسپیکر صاحب آپ انھیں فوری ایوان میں آنے کی ہدایت کریں- اس ایوان کا احترام وعزت کرنا ضروری ہے- ایوان چلتے وقت دوسرے میٹنگس رکھنا اچھی بات نہیں ہے- اسمبلی کو ختم کر کے میٹنگ ہال کے اندر ہی میٹنگ کرلینگے- شہر حیدر آباد میں سب سے اہم مسئلہ ٹرافک پولس کا ہے- آج کے اخبار سیاست میں ایک نیوز آئی ہے جسمیں اڈیشنل کمشنر ٹرافک پولس نے ہلمٹ کا لزوم لگانے والے ہیں- 1986 میں بھی پولیس نے ہلمٹ لزوم لگادیا تھا اس وقت عوام کی احتجاج پر حکومت نے ہلمٹ کے لزوم کو ختم کردیا تھا- اڈیشنل کمشنر ٹرافک پولس کا کہنا ہے کہ ہلمٹ نہ لگانے کی وجہہ سے حادثات ہورہے ہیں اور لوگ مر رہے ہیں-میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ ہلمٹ نہ لگانے کی وجہہ سے لوگ مر رہے ہیں بلکہ پولیس کی غیر ضروری چالانات کی وجہہ سے، سڑکوں پر اسپیڈ بریکر نہ ہونے کی وجہہ سے اور چوراستوں پر سگنل سسٹم نہ ہونے کی وجہہ سے لوگ مر رہے ہیں- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ہلمٹ کا لزوم جو لگانے والے ہیں اس کو فوری ختم کردیں- ہلمٹ کے تعلق سے ہائی کورٹ کے آرڈر ہیں کہہ رہے ہیں- فوری حکومت کو چاہئے کہ کورٹ میں پیروی کرتے ہوئے اس آرڈر کو ختم کروادیں- شہر حیدر آباد میں تقریباً 10 لاکھ اسکوٹرس چلتے ہیں 10 لاکھ ہلمٹ کی ضرورت پڑیگی اور ان کے پیچھے بیٹھنے والوں کو بھی ہلمٹ کا لزوم لگادیتے ہیں اس طرح سے 20 لاکھ ہلمٹ کی ضرورت پڑیگی- پولیس کی جانب سے غیر ضروری آٹورکشاوں کے خلاف چالانات کی وجہہ سے ایک آٹورکشا چلانے والا فتح میدان کے پاس فلڈ لائیٹ کے اوپر چڑھ کر خودکشی کرنے کی کوشش کی تھی- آٹوڈرائیورس ہڑتال پر ہیں- جس کی وجہہ سے بچوں کو مدارس جانے کیلئے کافی تکلیف ہورہی ہے اور جو لوگ باہر سے ٹوریزم کیلئے آئے ہوئے ہیں انھیں بھی کافی تکلیف ہورہی ہے- کل اسی ایوان میں میں ہماری پارٹی مجلس اتحاد المسلمین کی جانب سے آٹورکشاوں کی ہڑتال کی جانب وزیر داخلہ کی توجہہ مبذول کروایا تھا لیکن منسٹر صاحب کوئی توجہہ نہیں دیئے -میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری اس مسئلہ پر توجہہ دیں-

ఉ.11.00

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిందంతా నోట్ చేసుకున్నాను. హెల్మెట్స్‌గురించి, హెల్మెట్స్ పెట్టుకోనందువల్ల వచ్చే ఇబ్బందులగురించి, స్కూటర్ వెనుక సీటులో కూర్చున్నవారు హెల్మెట్ పెట్టడంలో ఇబ్బంది గురించి, ఆటోడ్రైవర్ సూసైడ్ యత్నంగురించి, ఆటోడ్రైవర్స్ బంద్‌గురించి చెప్పారు. ఈ అంశాలు సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లటం జరుగుతుంది.

శ్రీ సున్నం రాజయ్య: రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాదులో గత మూడు రోజులనుండి ఆటో డ్రైవర్స్ బంద్ చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ పోలీసుల వేధింపులకు నిరసనగా, ఒక్కొక్క ఆటోడ్రైవర్‌కు రూ.500 నుండి రూ.1000 వరకు పెనాల్టీ వేయటానికి నిరసనగా, సుమారు 4,000 ఆటోలను సీల్‌చేయటానికి నిరసనగా ఈ బంద్ చేస్తున్నారు. పౌరజీవనం స్తంభించిన పరిస్థితి కన్పిస్తోంది. ట్రాఫిక్ పోలీసుల వేధింపులు వెంటనే ఆపాలి. సీజ్ చేసిన ఆటోలను బేషరతుగా వెంటనే ఇచ్చివేయాలి. హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఎల్.బి. స్టేడియం లైటింగ్ టవర్స్‌పై ఎక్కిన ఒక ఆటో డ్రైవర్ ట్రాఫిక్ పోలీసుల వేధింపులకు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ప్రభుత్వం, పోలీసుశాఖ పూర్తిగా వైఫల్యం చెందాయి. ఇది ఒక బర్నింగ్ ఇష్యూ. నగర పౌర జీవనానికి ఇబ్బంది కలుగుతోంది. కనుక దీనిని వెంటనే పరిష్కరించాలి.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఇంతకుముందు సజ్జాద్‌గారు చెప్పిన విషయమే చెప్పారు. వీరిద్దరూ ప్రస్తావించిన విషయాలు హోంమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి తగిన చర్య తీసుకునేట్లు ప్రయత్నిస్తాను.

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి) : నేను చెప్పబోయే అంశం గౌరవ రవాణాశాఖామంత్రివర్యులకు సంబంధించినది. మా మదనపల్లి నియోజకవర్గంలో బి. కొత్తకోట మండలం ఉంది. మండలంలో 75,000 జనాభా ఉన్నారు. మండల హెడ్‌క్వార్టర్‌లో 25,000 జనాభా ఉన్నారు. ఇప్పటివరకు ఒక్క బస్ స్టేషన్ కూడా అక్కడ నెలకొల్పనందున ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. అక్కడ ట్రాఫిక్ సమస్య కూడా ఉత్పన్నమౌతున్నది. బస్ స్టేషన్ విషయమైన ఎన్నోసార్లు ప్రపోజల్ ఇవ్వటం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఏమాత్రం చొరవ చూపించలేదు. బస్‌స్టేషన్ మంజూరుచేసి అతి త్వరలోనే పనులు ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. దామోదరరెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీమతి ఎ. శారదాంబ (కళ్యాణదుర్గం): అధ్యక్షా, కళ్యాణదుర్గం నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ రెండు సంవత్సరాలుగా వర్షాలు లేనందువల్ల పంటలు ఏమాత్రం పండలేదు. ముఖ్యమంత్రిగారు స్పందించి మాకు పంట నష్టపరిహారం అందించారు. అందుక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈనాడు రైతాంగం, బీదప్రజానీకం ఎలాంటి జీవనోపాధి లేకుండా చాలా కష్టపడుతున్నారు. వారికి ఏదైనా ప్రత్యామ్నాయ పనులు కల్పించి జీవనోపాధి కల్పించేవిధంగా ప్రభుత్వం స్పందించాలని సభాముఖంగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకుంటాము.

SRI KONDABALA KOTESWARARAO: This is very important Sir. This subject is pertaining to the Hon'ble Minister for Major Irrigation. ఈ రాష్ట్రంలో సంవత్సరకాలంగా చాలా తీవ్రమైన క్షామ పరిస్థితులు ఉన్న విషయం మనందరకు తెలుసు. రిజర్వాయర్స్‌లో వాటర్ లేదు. అయినప్పటికీ ప్రభుత్వం ఏవిధంగానైనా మంచినీటి సమస్య తీర్చాలనే ఉద్దేశ్యంతో ఈమధ్యన రిజర్వాయర్స్‌నుండి కాలువలద్వారా సాధ్యమైనంతవరకు నీటిని వదులుతున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నేను నిన్న మా నియోజకవర్గానికి వెళ్లి ఇప్పుడే వచ్చాను. నీరు అందించాలని ఎంతగా ప్రయత్నంచేస్తున్నప్పటికీ తీవ్రమైన క్షామం, వర్షాభావ పరిస్థితులవల్ల చెరువులలో చాలా తక్కువ శాతం మేరకు అనగా సుమారు 5% నుండి 10% వరకు మాత్రమే నీరు వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ జలాశయం ద్వారా లెఫ్ట్ కెనాల్‌కు నీరివ్వటానికి రేపు లాస్ట్ డేట్‌గా పెట్టుకున్నారని తెలిసింది. దానిని మరొక పదిరోజులపాటు పొడిగించాలి. 12000 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ జలాశయంనుండి విడుదలచేస్తే పాలేరు వరకు వస్తోంది. Quantum of water may be raised. మూడు జోన్స్‌లో ఈ పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నది. మంత్రిగారు నోట్ చేసుకోవటమే కాకుండా వెంటనే ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాము.

ఉ.11.10

## అర్జీల సమర్పణ

శ్రీ జె. రత్నాకర్ రావు(బుగ్గారం): అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్‌కు సంబంధించిన పిటిషన్. దీన్ని పిటిషన్స్ కమిటీకి రెఫర్ చేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ మీకు పంపిస్తున్నాను.

( గౌ. ఉప సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ వి . వరదరామారావు(తెర్లాం): అధ్యక్షా, ఇది చేనేత కార్మికుల సంఘానికి సంబంధించిన సమస్య. దీనికి సంబంధించిన పిటిషన్ మీకు పంపిస్తున్నాను.

( గౌ. ఉప సభాపతికి అర్జీని సమర్పించారు.)

SRI R. VENKAT REDDY(Sujathanagar): This is a petition relating to the senior citizens who are suffering for want of Dearness Allowance.

( గౌ. ఉప సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): అధ్యక్షా, ఇది అర్ఎంపి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సమర్పించిన పిటిషన్. దీన్ని తమరికి పంపిస్తున్నాను.

( గౌ. ఉప సభాపతికి అర్జీని సమర్పించారు.)

MR. DEPUTY SPEAKER: Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.01 a.m., for tea break.)

(సభ తిరిగి ఉ.గం. 11.24 ని.లకు సమావేశమైంది)
(శ్రీ ఎం.వి. కృ ష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## అంచనాల సమితి నివేదిక సమర్పణ

SRI S. RAGHURAMI REDDY: Sir, "I beg to present the first report of the Committee on Estimates (2002-2003) on reorganization of Demands for Grants (Heads of Department wise)."

CHAIRMAN:Report presented.

## ప్రభుత్వ బిల్లు

## 2003, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు

SRI M. DAMODHAR REDDY: Chairman Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2003 "

CHAIRMAN: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2003 "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

CHAIRMAN: The Rule 304 notices are postponed. Now, discussion on Motion of Thanks on Governor's Address.

## గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

(కొనసాగింపు)

శ్రీ ఇ. పెద్దిరెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్ర గవర్నర్ సుర్జీత్‌సింగ్ బర్నాలాగారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అంశాన్ని బలపరిచే అవకాశాన్ని ఇచ్చినటువంటి మీకు కృతజ్ఞతలు . ఎంతో రాజకీయ అనుభవం కలిగిన మన రాష్ట్ర గవర్నర్ శాసనసభ తొలి రోజున వారి ప్రసంగంలో ప్రధానంగా ఈ రాష్ట్రంలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితులను, కరువు పరిస్థితులను, వాటికి గల కారణాలు, వాటిని అధిగమించడానికి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అనేక అంశాలను ప్రస్తావించిన విషయం మనకందరికీ తెలుసు . గడచిన ముప్పై సంవత్సరాలలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఎవ్వరూ ఊహించని విధంగా మన రాష్ట్రంలోనే కాదు యావత్ భారతదేశంలో సుమారు పన్నెండు రాష్ట్రాలలో సాధారణ వర్షపాతం కంటె కూడా తక్కువ వర్షాలు కురియడం వల్ల ఈ అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. మన రాష్ట్రానికి వచ్చినపుడు, 848.7 ఎంఎం సాధారణ వర్షపాతం పడవలసిన పరిస్థితి వుండగా, కేవలం 573.8 ఎంఎం మాత్రమే మనకు వివిధ మాన్‌సూన్స్ ద్వారా వర్షపాతం కురిసింది. మైనస్ 32 శాతం వర్షం మన రాష్ట్రంలో కురియడం వల్ల నూటికి డెబ్బై మంది వ్యవసాయం మీద ఆధారపడిన రైతాంగం ఈరోజున అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ సందర్భంగా గమనించవలసిన అవసరం వుంది. 82 లక్షల హెక్టార్లలో పంట పొలాలను మనం సాగు చేసుకునే సాధారణ లక్ష్యం వుంటే కేవలం 64 ల హెక్టార్లు మాత్రమే మన పంట పొలాలను సాగు చేసే పరిస్థితి ఈనాడు ఏర్పడింది. అదే విధంగా ఖరీఫ్ సీజనులో 21.6 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణాన్ని సాగులోకి తీసుకరాలేకపోయాం . అలాగే రబీ సీజనులో 8లక్షల హెక్టార్లను సాగులోకి తీసుకరాలేకపోయామని తెలియజేస్తున్నాను. ఈవిధంగా చూసినపుడు, సాగైన ప్రాంతంలో కూడా అదనపు వర్షాలు పడకపోవడం వల్ల పంట దిగుబడి తగ్గిపోయి రూ. 5224 పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు తెలియజేసిన విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంత భయంకరమైన పరిస్థితిని మనమెన్నడూ చూడలేదు. ఎస్ఆర్ఎస్‌పి క్రింద అదృష్టవశాత్తు అనుకోకుండా మహారాష్ట్రలో పడిన వర్షాల వల్ల కొంతవరకు ఖరీఫ్ సీజనులో పంటలు వేసుకోగలిగాము. అయితే అక్కడ కూడా రబీ సీజనులో పంటలు వేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇక సాగర్ క్రింద చూస్తే గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితిని చూడలేదు. కేవలం ఖరీఫ్ సీజనులో కొంతవరకు సాగు చేసినప్పటికీ, రబీ సీజనులో అక్కడ కూడా పంట పొలాలకు నీరిచ్చే పరిస్థితులు లేవు. పంట పొలాలకు నీళ్లే కాదు కనీసం త్రాగునీటికి కూడా నీరు ఇవ్వగలిగే పరిస్థితులు సాగర్ జలాశయంలో లేవనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టు చూస్తే, అక్కడ కూడా సాగునీటి జలాశయం ఎండిపోయి హైడల్ పవర్ ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఈజు ఏర్పడింది. పూర్తి స్థాయిలో వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్ర రైతాంగం వర్షాభావం వల్ల అనావృష్టి ఏర్పడి సాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని అధిగమించడానికి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా రాష్ట్ర పరిధిలో వున్నటువంటి వనరుల నుంచి రూ. 342 కోట్లు తక్షణ సహాయం కోసం రిలీజ్ చేయడం జరిగింది. పశుగ్రాసం విషయంలో, క్రాస్ సబ్సిడీ విషయంలో చర్యలు తీసుకుని, పశువులకు మేతను కొనుగోలు

చేసి పెద్ద మొత్తంలో సమీకరణ చేసి, వాటిని ఆదుకునే పద్ధతిలో ఈరోజు మొదటి విడతగా ప్రభుత్వం రూ. 342 కోట్లను మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
ఉ. 11.30

అంతేకాదు, ఈనాడు కరవు పరిస్థితులను అధిగమించడానికి వీలుగా 2373 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరడం జరిగింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ఢిల్లీకి వెళ్లి గౌరవ ప్రధాన మంత్రిగారిని కూడా కలవడం జరిగింది. అంతేకాక కరవు సహాయ చర్యల క్రింద వివిధ పనులు చేపట్టడానికి 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వమని కూడా వారిని కోరడం జరిగింది. అందులోంచి ఇప్పటికివరకూ కేంద్ర ప్రభుత్వం 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే విడుదల చేసిన విషయాన్ని మీకు మనవిచేస్తున్నాను. ఇంత తీవ్రంగా కాకపోయినా గత సంవత్సరంలో కూడా మన రాష్ట్రంలో కరవు వచ్చింది. ఆ కరవును దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్ర ప్రభుత్వం అడిగిందే తడవుగా భారత దేశంలోని ఏ రాష్ట్రానికి ఇవ్వనివిధంగా మన ముఖ్యమంత్రిగారి మీద వున్న నమ్మకంతో, వీరు సమర్థవంతంగా అమలుచేయగలుగుతారు, సద్వినియోగం చేసుకొంటారు, ఆస్థులను నిర్మాణం చేసుకోగలుగుతారు అన్న విశ్వాసంతో గత సంవత్సరం కరవు బారిన పడిన ప్రజలను ఆదుకొనడానికి 37.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేంద్రం విడుదల చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ బియ్యంతో గత సంవత్సరం రాష్ట్రవ్యాపితంగా వివిధ రకాలైన 6 లక్షల పనులను చేపట్టి, 37 కోట్ల పని దినాలను కల్పించి 1 కోటీ 20 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఎవరైతే ఉన్నారో, అసంఘటిత కార్మికులు ఎవరైతే ఉన్నారో – వారందరికీ పని కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవ వల్ల, గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమాల వల్ల కరవును మరిచిపోయేవిధంగా రాష్ట్ర ప్రజానీకానికి కొంత ఊరట కలిగింది. వచ్చే సంవత్సరమైనా ఇలాంటి పరిస్థితి రాకూడదని ఆనాడు మనం అనుకొన్నాం . కాని ఈ సంవత్సరం కూడా దుర్భరమైన కరవు పరిస్థితి రావడవల్ల పేద కూలీలకు పని కల్పించవలసిన సమస్య ఏర్పడింది. ఇక ఈనాడు అన్నింటికంటే ప్రధాన సమస్య ఏమిటంటే సాగు నీటి సమస్యకన్నా త్రాగునీటి సమస్య చాలా జటిలంగా కనపడుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో సాగునీటితో పాటుగా త్రాగు నీటికి కూడా ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చి ప్రజలకు కనీసం మంచినీళ్లు అయినా త్రాగించాలని రాష్ట్రంలో 2,67,998 బోర్‌వెల్స్‌ను డ్రిల్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇంత్రివరకూ 30,869 పి.డబ్ల్యు.ఎస్. స్కీములను పూర్తి చేసుకోవడం జరిగింది. సి.పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ కూడా 375 ఫంక్షనింగ్‌లో ఉన్నాయి. అయినా ఇప్పటికీ 8455 గ్రామాలు మంచినీటి సమస్యతో సతమతమౌతున్నాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మాకు వున్న సమాచారం మేరకు ఇప్పటికి 91714 బోర్లు పూర్తిగా డ్రై అయ్యాయి. ఇప్పుడు మనం ఫిబ్రవరిలో ఉన్నాం . మార్చ్, ఏప్రిల్ , మే మాసాలు గడవాలి, , జూన్ వరకు కూడా వర్షాలు వచ్చే అవకాశాలు లేవు. రోజుకు కొన్ని వందల సంఖ్యలో బోర్లు ఎండిపోయే అవకాశాలు ఉన్నాయి. ఈ సమస్యను మనం తీవ్రమైన సమస్యగా పరిగణించవలసిన అవసరం ఉంది. ఇప్పటికి 304 గ్రామాలలో బోరు బావులుగాని, ఇతర సోర్సెస్‌గాని పూర్తిగా ఎండిపోయి ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీటి సరఫరా జరుగుతోందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఇప్పటికి 4139 బోర్‌వెల్స్‌ను డ్రిల్ చేసినప్పటికీ , 125 కోట్ల 85 లక్షల రూపాయలు తాత్కాలికంగా ఈ మంచినీటి సమస్యను ఎదుర్కొనడానికి రిలీజ్ చేసినప్పటికీ, 110 మునిసిపాలిటీలలో 39 కోట్ల 95 లక్షల రూపాయలు రిలీజ్ చేసినా ఇప్పుడు వున్న పరిస్థితులలో ఇది సరిపోయే పరిస్థితి లేదు. అయినప్పటికీ ప్రభుత్వం అయినంతమేరకు డబ్బు రిలీజ్ చేసి మంచినీటి సమస్యను ఎదుర్కొనేందుకు ప్రయత్నం చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున నేను ఇవన్నీ ఎందుకు చెపుతున్నానో మీరు అర్థం చేసుకోవాలి. కరవు చాలా తీవ్రంగా ఉండి పశుగ్రాసం లేదు, పశువులకు త్రాగడానికి నీరు లేదు, మనుషులకు కూడా నీరు లేని పరిస్థితి ఉంది. కూలీలకు పని కల్పించే పరిస్థితి లేని సమయంలో శాసన సభ జరుగుతున్న సందర్భంలో ప్రజలంతా మనపైన ఆశతో ఎదురుచూస్తున్నారని మనవిచేస్తున్నాను. ఈ సమస్యను ఆషామాషీగా తీసుకోకుండా మనకు వున్న వనరులనుగాని, ఆర్థికపరమైన అంశాలనుగాని దృష్టిలో పెట్టుకొని కరవు

బారిన పడిన రాష్ట్ర ప్రజలను ఏవిధంగా ఆదుకోవాలనే విషయంలో సలహాలు ఇవ్వాలి, ఈ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నానని మనవిచేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులను అధిగమించడంకోసం మనకు వున్న వనరులను ఉపయోగించుకోవాలంటే ఈవేళ టాక్స్‌పేయర్స్ క్రమక్రమంగా తగ్గిపోతున్నారు. ఎకనమిక్ బ్యాకింగ్ పూర్తిగా తగ్గిపోతున్నది. ఆర్థిక వనరులను కావలసినమేరకు సమకూర్చుకోగలుగుతామా లేదా అనే అనుమానం కూడా కలుగుతున్నది. ఈనాడు మనం 40 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తే ఈ కరవు పరిస్థితులవల్ల మనం ఎంత ప్రయత్నించినా అంచనాలమేరకు వనరులు సమకూరుతాయా లేదా అన్న అనుమానం ఉంది. మనకు పరిమితమైన వనరులు ఉండడంవల్ల ఏ అంశానికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి, ఉన్న వనరులను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రజానీకాన్ని ఏవిధంగా ఆదులోవాలి, రాష్ట్రంలో ఉన్నటువంటి సమస్యలను ఏవిధంగా తీర్చాలనే అంశాలను గురించి ప్రధానంగా చర్చించుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ప్రతి విషయానికి రాజకీయ రంగు పులమడం వల్ల సమస్యలు పరిష్కారం కావు. ఈరోజున ప్రజలు అంతో ఇంతో అభివృద్ధి కావాలని ఆశిస్తున్నారు. వారు ఆశించినమేరకు సహకారాన్ని అందించడానికి వనరులను ఎలా సమకూర్చుకోవాలన్న విషయంలో మనం సూచనలు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మన సూచనలుగాని, సలహాలుగాని ఆ విధంగా ఉండాలి తప్ప మరొక విధంగా ఉండకూడదు, కేవలం రాజకీయ లబ్ది కొరకు పేద ప్రజల బాధలను కూడా మనం రాజకీయం చేసే ప్రయత్నం చేయకూడదు, ఆవిధంగా చేయడంవల్ల పేద ప్రజానీకానికి ఏమాత్రం లాభం జరగదు, ప్రజల సమస్యలను రాజకీయం చేయడం పొరపాటు అని మనవిచేస్తున్నాను. ఈనాడు త్రాగు నీటి సమస్యగురించి అయితేనేమి, సాగు నీటి సమస్యగురించి అయితేనేమి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది, ఏమి ఆలోచించాలనేదానిగురించి కూడా మనం మాట్లాడవలసిన అవసరం ఉంది. ఈ భూగోళంలో మూడింట రెండు వంతులు జలాశయాలు వుంటే ఒక వంతు భూభాగం ఉన్నది. అదేవిధంగా మానవ శరీరంలో మూడు భాగాలు నీరు ఉంటే ఒక వంతు మాత్రం ఫ్లెష్ ఉన్నది. భూగర్భంలో కూడా 1/3 వ వంతు భూగర్భ జలాలు వుండాలి. అందుకు తగిన వర్షపాతం వుండేట్టు చూడాలి. అదేవిధంగా వున్న నీటిని కూడా తగిన విధంగా వాడుకొనేందుకు,ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రాజెక్టులను చేపట్టాలి. అయితే అందుకు తగిన వనరులను ఏవిధంగా సమకూర్చుకోవాలనే విషయంపై ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి.

మ.11.40

చిన్న చిన్న ప్రాజెక్టులను చేపట్టి కొంతవరకు ప్రజానీకాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో 5 వేల చిన్న నీటి చెరువులను రు . 226 కోట్లతో మరమ్మత్తులు చేయడం జరిగింది . ఇప్పటికే డ్రైనేజి సిస్టమ్‌ను , వరద కాలువలను దురవస్థలో వున్న వాటిని మరమ్మత్తు చేయడానికి 160 కోట్లు ఖర్చు చేశారు . ఏడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికి 6 పెద్ద ప్రాజెక్టులను నాబార్డు సహాయంతో చేపట్టడం జరిగింది . 4 లక్షల 20 వేల హెక్టార్లలో 26 కొత్త ప్రాజెక్టులను గుర్తించడం జరిగింది . వాటిని పూర్తిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది .వరద నీటిని ప్రాజెక్టుల కింద వున్న చెరువులకు డైవర్టు చేసే ప్రక్రియను చేస్తున్నది . ఎక్కడి నీరు అక్కడ ఇంకడానికి వాటర్ షెడ్డులను పెద్ద మొత్తంలో చేపట్టడం జరిగింది . రూ.960 కోట్ల విలువైన పనులను గ్రామాలలో టేకప్ చేసి ముందుకు తీసుకెళ్తున్నాము . ఇవాళ అనావృష్టి ఏర్పడినప్పటికీ , కరువు ఏర్పడినప్పటికీభూగర్భ జలాలను ఉపయోగించుకుంటున్నామంటె, వాటర్‌షెడ్డుల ఫలితమే . నీరు మీరు కార్యక్రమం ద్వారా రూ.1650 కోట్లను రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేసింది . వరద నీరును భూగర్భ జలాలుగా మార్చడానికి, అనవసరంగా సముద్రంలోకి పోకుండా చిన్న చెరువులు, మధ్యతరహా చెరువులను నిర్మించడం జరుగుతోంది . ప్రతి వర్షపు బొట్టును వినియోగం చేస్తున్నాము . సాగర్ కింద చూసినట్లయితే, కరీఫ్ సీజన్‌లో వాటర్ సరిగా లేనప్పుడు పొదుపుగా వాడడం వల్ల ఎక్కువ దిగుబడి వచ్చింది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కింద వన్‌వీక్ వాటర్ ఇచ్చి, వన్‌వీక్ వాటర్ ఇవ్వకుండా పొదుపుగా వాడడం వల్ల ఎక్కువ విస్తీర్ణంలో పంటను పండించుకోవడం కాకండా ఎక్కువ దిగుబడిని పొందాము . మనకున్న వనరులను సద్వినియోగపర్చుకోవడానికి వీలుగా ఇరిగేషన్ ప్రాజెక్టులలో ప్రజలను భాగస్వాములుచేసి రూ. 1200 కోట్లతో కార్యక్రమం చేపట్టాలని ప్రయత్నం చేస్తున్నది . వ్యవసాయ రంగం ఇక్కడ ఎక్కువగా వుంది . ఎక్కువ దిగుబడి సాధించింది . ఎక్కువ

గిట్టుబాటు ధర వస్తుంది కనుక అన్ని కోణాల నుంచి ఆలోచించి అనువైన రీతిలో ఈ డబ్బును ఖర్చుచేసి ఎకనమికల్ వయెబిలిటి ఫార్ములాను ప్రభుత్వం చేపడుతున్నది . నూటికి 70శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు . వ్యవసాయం ప్రధాన పరిశ్రమ మనకు . రైతాంగం కరువు భారిన పడినప్పుడు ఆదుకోగల పరిస్థితి, శక్తి ప్రభుత్వానికి వుంది అని గమనించాలి . అమెరికాలోగాని, ఇతర దేశాలలో కేవలం 10 పర్సెంటు మాత్రమే వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడినవారున్నారు . ఆ దేశాలలో ఆర్థిక పరిపుష్టి వుండడం వల్ల సంక్షోభం ఏర్పడినప్పుడు ఆదుకునే అవకాశం వుంది . ఇటువంటి విపత్తు, అనావృష్టి వచ్చినప్పుడు ఇబ్బంధి ఏర్పడినప్పుడు వారందరిని ఆదుకోవడానికి శక్తి ఈనాడు ఈ ప్రభుత్వాలకు లేదని గమనించాలి . మనం వారికి ధైర్యంగా వుండాలి . తాత్కాలికంగా కాకుండా దీర్ఘకాలికంగా రక్షణ కల్పించడానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి . వనరలు, ప్రయారిటీస్‌ను , లక్ష్యాలను వేటిని కూడా మనం తీసివేయలేము . ఇలాంటి సంక్షోభంలో, ఇలాంటి పరిస్థితిలో ధైర్యంగా వుండాలి . పూర్తిగా సహకారం అందించే పద్ధతిలో సూచనలు వుండాలని మనవిచేస్తున్నాను .

ఈనాడు ఉద్యానవనాలను విస్తృతంగా ఏర్పాటు చేయడం జరుగుతున్నది . డైవర్సిఫికేషన్ కావాలి . పూర్తిగా, భూమి పైన ప్రయారిటీస్ పద్ధతిలో వ్యవసాయాన్ని కొనసాగించాలి . అప్పుడు ఆర్థిక పరిపుష్టి జరిగే అవకాశం వుంటుంది . విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వం గుర్తించింది . ఆ పరిధ్రమను కూడా విస్తృత పర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నది . జనాభా పెరిగినట్లుగా భూమి పెరగడం లేదు . జనాభా పెరగడం వల్ల భూ కమతాలు చిన్నవి కావడం వల్ల లాభం తగ్గుతున్నది . వ్యవసాయ రంగం లాభసాటిగా లేకపోవడం వల్ల డైవర్సిఫికేషన్ జరగాల్సిన అవసరం వుంది . అందు వల్ల పాడిపరిశ్రమకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి , శిక్షణ ఇచ్చి యుూల్డింగు ఇచ్చే గేదెలను పెంచడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నాం . 45 కోట్ల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నది . 6 లక్షల 30 వేల ఎకరాలలో పశుగ్రాసం పెంపకం కోసం ప్రణాళికను సిద్ధం చేసి ముందుకు పోతున్నది . గౌరవ ముఖ్యమంత్రిగారు విజన్ 2020 దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తులో ఈ రాష్ట్రానికి అన్ని విధాలుగా మేలు జరగాలని చేయడం జరుగుతున్నది . మనకు మానవ వనరులు కూడా ఎక్కువగా వున్నాయి . వాటికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది . ప్రపంచంలో చూసినట్లయితే పారిశ్రామిక రంగంలో మనం పోటీ పడే పరిస్థితిలో లేము . అదునాతనమైన ఎడ్వాన్సుడు టెక్నాలజీ ద్వారా అన్ని దేశాలు పోటీ పడుతున్నాయి . చైనా లాంటి దేశం ప్రపంచంలో పోటీ పడే పరిస్థితి లేదు . ముందుకు పోతున్నది . వ్యవసాయ రంగం అతి పెద్ద పరిశ్రమ . బయోటెక్నాలజీ ద్వారా చిన్నచిన్న దేశాలు అధిక దిగుబడిని సాధిస్తున్నాయి. తక్కువ ధరకు వరల్డు మార్కెట్‌లో ఎక్కడికైనా సప్లయి చేసే పరిస్థితి వుంది . రెండు ప్రధాన పరిశ్రమలలో మనం పోటీ పడే పరిస్థితి లేనప్పుడు మనకున్న అవకాశం ఎక్కడ వున్నాయని గమనించినప్పుపడు కేవలం మానవవనరులు మాత్రమే . మాథమెటిక్స్, ఇంగ్లీషు , విజ్ఞానం కలిగిన చో ప్రపంచంలో ఎక్కడ అయినా బ్రతుకగలిగిన శక్తి వుంటుంది . విజ్ఞానం అందుకోవలసిన అవసరం వుంది .

ఉ. 11.50

మానవ వనరుల అభివృద్ధి విధానాన్ని ప్రోత్సహించడాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకే ప్రాధమికంగా ప్రతి వ్యక్తికి అక్షరాస్యత కావాలి. నిరక్షరాస్యత పూర్తిగా పోవాలనే లక్ష్యంతో విద్యా ప్రమాణాలు పొందడానికి వీలుగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుని, లక్షలాది మంది ఉపాధ్యాయులను తీసుకుని, వారికి ట్రెయినింగ్ ఇవ్వడం, ఆ విధంగా ఖచ్చితంగా అందరికీ విద్యనిచ్చే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయే విషయం గమనించాలి. ఈ సంవత్సరం చూస్తే, 34 వేల మంది విద్యా వాలంటీర్లను, 25 వేల మంది టీచర్స్‌ను రిక్రూట్ చేశారనేది గమనించాలి. కంప్యూటర్ విద్య, ఉపాధి శిక్షణ వంటి అనేకమైన ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి, విద్యా ప్రమాణాలు పెంచడానికి ముందుకు వచ్చింది. ప్రాధమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత, సాంకేతిక విద్యలో భారత దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించని ప్రగతి ఈ రాష్ట్రం సాధించింది. ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ, ఎం.సి.ఎ ప్రొఫెషనల్ కోర్సులలో, ప్రపంచంలో ఎక్కడయినా వెళ్లి బ్రతకగలిగే విధంగా ఉన్నత విద్యకు అవకాశం ఇచ్చారు. అమెరికా, ఇంకా ఇతర దేశాలలో భారత దేశం నుంచీ ఉపాధి అవకాశాల కోసం ఎంపిక అవుతున్న వారి సంఖ్యలో 30 నుండి 35 శాతం వరకూ ఒక్క ఆంధ్రప్రదేశ్

నుంచే ఉన్నారు. ఐ.టి. బయో టెక్నాలజీలలో శాస్త్ర పరిజ్ఞానంలో చాలా ప్రాముఖ్యత కలిగిన వారు ఉన్నారు. మానవ వనరులను పెంచి, మేధా శక్తిని పెంచి, కమ్యూనికేషన్స్‌ను పెంచడం వల్ల అభివృద్ధికి ప్రధాన కారణమయింది. దూర దృష్టితో మానవ వనవరులను పెంచి, మేధా శక్తివని పెంచి, కమ్యూనికేషన్ పెరిగినందున ప్రపంచమంతా ఒక గ్రామంగా మారిపోయింది. ఎక్కడయినా బ్రతక గలిగే అవకాశం ఉంది. మానవ వనరులను, మేధా శక్తిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. జనాభాను నియంత్రించాలి.ఉన్న వారందరి ఆరోగ్య పరిస్థితి కల్పించాలి. బాల కార్మికుల వ్యవస్థ పూర్తిగా పోవాలనే ఆలోచనతో బ్రిడ్జి కోర్సులను ప్రవేశ పెట్టి 5 లక్షల మంది పిల్లలతో పనులు మాన్పించి బడికి పంపిన ఘనత మా ప్రభుత్వానికి దక్కింది. గ్రామాలలో ఉండే చిన్న తరగతి వారు ఆర్థికంగా వెనుకబడిన వారికి, బిలోపావర్టీ లైన్‌లో ఉన్న వారికి, కూలీనాలీ చేసుకునే వారి సంబంధించి, వారి పిల్లలకు సరైన విద్య లేని కారణంగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. 74 లక్షల మంది పిల్లలకు జనవరి 2వ తేదీ నుంచీ ప్రభుత్వం భోజనం అందిస్తోంది. అందులో కొన్ని సమస్యలుండవచ్చు. వాటిని అధిగమించే దిశలో ప్రయత్నం చేస్తున్నాము. దీనిని రాజకీయం చెయ్యరాదు. కడుపు నిండా తిండి లేని పేద పిల్లలకు మద్దతునివ్వాలి, సహకారం ఇవ్వాలి. లోపాలుంటే సరిచేసుకునే విధంగా చెయ్యాలి. అంతే కానీ పథకాన్నే విమర్శించరాదు. రు. 250 కోట్లు ఈ నాడు ప్రభుత్వం కేటాయించి, బియ్యం కూడా సరిపడే విధంగా ఇచ్చి, పేద పిల్లలకు సహాయం చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని హర్షించాలి. ఒక్క పూట కూడా తిండి లేని వారు ఎంత మంది ఉన్నారనేది గమనించాలి. భారత దేశంలో అన్ని రాష్ట్రాలు దీనిని అభినందిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంలోగల గౌరవ మంత్రులు, ప్రధాన మంత్రిగారు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యతో పాటు, వైద్యానికి కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని జనాభా నియంత్రణ విషయంలో చర్యలు తీసుకుంటున్నాము. ఉన్న వారిని బ్రతికించుకోవాలి. వయో పరిమితిని పెంచుకోవాలి .సరైన వైద్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతోనే మెడికల్ కాలేజీలను ఇస్తున్నాము. ప్రతి మెడికల్ కాలేజీ హాస్పటల్ ఏర్పాటు చెయ్యడం వల్ల ఆ పరిసర ప్రాంతాలలో వారికి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా వైద్య సదుపాయాలు కలిగాయి. గ్రామాలలో ప్యారా మెడికల్ వర్కర్స్ ఉన్నారు. ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడ అన్ని రకాల వైద్య సదుపాయాలు ఇచ్చే ప్రయత్నంలో చర్యలు తీసుకుని ముందుకు పోతున్నాము. ఎయిడ్స్, పోలియోల గురించి అన్ని కార్యక్రమాలు చేపట్టి అనేక దశాబ్దాలుగా క్రానిక్ డిసీజెస్‌తో బాధ పడే వారిని పూర్తిగా ఎరాడికేట్ చేసే విధంగా కార్యక్రమాలు చేశాము. ఇప్పటికే చాలా ప్రగతి సాధించాము. ఇంకా సాధించవలసిన అవసరం ఉంది. ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని విధంగా మన ప్రభుత్వం జనాభాలోసగ భాగంగా ఉన్న మహిళలకు ఎన్నో వసతులు కల్పిస్తున్నది. గతంలో మహిళలను బయటకు రానివ్వకుండా వంటింటి కుందేళ్లుగా చేసిన సందర్భం, చదువు, సమానత్వం, సమాన హక్కులు, స్వేచ్ఛ లేకుండా ఉండేది. వాటిని ఈ ప్రభుత్వం ఆలోచించింది. గ్రామ ప్రాంతాలలో పేద మహిళలను స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటు చేశాము. ఆ విధంగా సి.ఎం.ఇ.వై, వాటర్ షెడ్, మదర్ కమిటీలు, స్వయం సహాయక గ్రూపులు – ఈ రకంగా ఎన్నిటిలోనో వారిని భాగస్వాములను చేసి, రాష్ట్రం ముందుకు పోతోంది. నాలుగున్నర లక్షల గ్రూపులను ఫార్మ్ చేశాము. 57లక్షల మంది సభ్యులు గ్రూపులలో ఉన్నారు. అంతా కలసి రు. 1400 పొదుపు చేసుకున్నారు. భవిష్యత్తులో చిన్న అవసరాలు వస్తే ఎవరి మీదా ఆధారపడకుండా స్వంత కాళ్ల మీద నిలబడే విధంగా, ఆర్థిక పరిపుష్టిని చేసుకునే విధంగా చేతి వృత్తుల ఉత్పత్తులు, డ్వాక్రా ద్వారా మార్కెట్‌లో లక్షలాది, కోట్లాది రూపాయలు టర్నోవర్ చేస్తూ, పారిశ్రామిక విప్లవం మేరకు జపాన్ మాదిరిగా ఈరాష్ట్రాన్ని మార్చే విధంగా చర్య తీసుకోవడం జరుగుతోంది. ప్రతి కుటుంబంలోను ప్రతి ఒక్కరు వస్తువులను ఉత్పత్తి చేసే పరిస్థితిలో, ప్రపంచ మార్కెట్‌కు అనుగుణంగా వస్తువులు తయారు చేసే పరిస్థితులు గ్రామసీమలలో ప్రోత్సహించే ప్రయత్నం చేయడం జరిగింది. వారిని పులప్ చెయ్యడానికి, ట్రెయినింగ్ ప్రోగ్రాం ఇచ్చి వారిని ముందుకు తీసుకుపోతున్నాము. దీపం పథకం ద్వారా మహిళలకు మేలు చేశారు. పేదలకు వ్యాపారరీత్యా కానీ, వ్యవసాయ రీత్యా భూములు కానీ లేని వారిని లక్ష్యంగా పెట్టుకుని వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, ఎవరి మీదా వారు ఆధార పడకుండా బ్రతకడానికి వీలుగా వినూత్న కార్యక్రమాన్ని చేశారు. వెలుగు పథకం పెట్టారు. రు. 2100 కోట్ల ప్రాథమిక పెట్టుబడితో గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమం చేపట్టారు.32 మొదటి తరగతి పట్టణాలలో 745 కోట్లతో పట్టణ పేదల సేవల కార్యక్రమం తీసుకున్నారు. మొదటి దశలో రు. 600 కోట్లతో, రెండవ దశలో రు. 1500 కోట్లతో ఆరు జిల్లాలలో, 180 మండలాలలో కార్యక్రమాన్ని అమలు చేశారు. 16 జిల్లాలలో 500 మండలాలలో వెలుగు పథకాన్ని ప్రవేశ పెట్టి, సుమారు 26 లక్షల

కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి చెయ్యడానికి, సెల్ఫ్ రిలయెంట్‌గా ప్రోత్సహించే పద్ధతిలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనేది గమనించాలి. ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందవలసిన అవసరం ఉంది. ఈ కార్యక్ర మం 2002 నుంచి 2008 వరకూ ఉంటుంది. ఆ విధంగా లక్ష్యంగా పెట్టుకుని 2020కి స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించాలని, ప్రతి వ్యక్తి పేదరికం నుంచి విముక్తి కావాలని పెట్టుకోవడం జరిగింది. కుటుంబాన్ని స్వయంప్రతిపత్తితో పోషించుకునేలాగా , సామాజికంగా అం దరికీ అవసరమయిన వనరులు సమకూరుస్తూ, రోడ్డు, మంచి నీరు వంటివి సమకూరుస్తూ, వ్యక్తిగత కుటుంబ ప్రయోజనాలు, ఆర్థికంగా పైకి వచ్చే విధంగా వెలుగు పథకం ఉపయోగిస్తుంది. వెనుక బడిన తరగతుల వారికీ, ఎస్.సి లకు ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టారు. వెనుక బడిన తరగతులకు సంబంధించి స్కిల్ అవసరం. పురాతన వస్తువులు అప్పటి పరిస్థితుకు అనుగుణంగా, చేతి వృత్తులు చేస్తూ గ్రామాలలో నివసించే వారు. ఆధునిక యంత్రాల ద్వారా వస్తువులు తయారు చేస్తున్న వారి పోటీకి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వారిలో స్కిల్ అప్‌గ్రేడేషన్ చేసి నైపుణ్యం పెంచి, ఆర్థిక సహాయం ఇచ్చి, పోటీ తట్టుకునేలా చెయ్యాలి. ఆదరణ పథకం కింద ట్రెయినింగ్ పెటి, స్కిల్ అప్‌గ్రెడేషన్ చేసి, ఆర్గనైజ్డ్ గ్రూప్స్‌గా చేసే ప్రయత్నం జరుగుతోంది. చేనేత రం గంలో పని చేసే వారు కానీ లెదర్ ఇండస్ట్రీలో పని చేసే వారిని కానీ లక్ష్యంగా పెట్టుకుని నిఫ్ట్ ద్వారా, ఆప్కో పునర్వ్యవస్థీకరణలో 7,50,000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసుకుని 20 చిన్న తరహా పార్కులను, తోళ్ల పరిశ్రమకు సంబంధించి 500 కోట్లతో మలుపు కార్యక్రమంగా తీసుకుని ముందుకు పోవడం జరుగుతోంది.
మ .12.00

అదే కాకుండా ఈ వెనుకబడిన తరగతులకు కాని, షెడ్యూల్డ్ కులాల వారికి కాని 10 లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఒక లక్ష్యంగా పెట్టుకున్నారు. 2.50 లక్షల ఇళ్లు ఇప్పటికే ఇచ్చిన సంగతి గుర్తు చేస్తున్నాను. ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా వారికి నివాస యోగ్యమైన ఇళ్లను మంజూరు చేసి వారందరికీ ఇళ్లను కేటాయించే కార్యక్రమంలో కూడా పెద్ద మొత్తంలో ప్రభుత్వం చేపట్టిన సంగతి గుర్తు చేస్తున్నాను. ఈ విధంగా వెనుకబడిన తరగతుల వారిని , షెడ్యూల్డ్ కులాల వారిని ఏ ఒక్కరినీ వదలకుండా ఉన్న వనరులు సూక్ష్మంగా వారికి లాభసాటిగా ఉండే విధంగా ఈ కార్యక్రమం చేపట్టి ముందుకు పోతున్న పరిస్థితులు మనం గమనించవలసిన అవసరం ఉంది. అల్ప సంఖ్యాక వర్గాల విషయం వచ్చేసరికి ఇవ్వాళ మనం లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసుకుంటున్నాము. ఎలాంటి ఇబ్బందులు లేవు. మత ఘర్షణలు లేవు. అందరూ ఐకమత్యంతో అన్నదమ్ముల లాగా కలసి ఉండే వాతావరణం కల్పించబడింది. చరిత్రలో ఎప్పటికీ ఉండిపోయేలాగ సువర్ణాక్షరాలతో లిఖించబడే విధంగా ఉండడం నగ్న సత్యం. మైనారిటీలను గుర్తించి వారికి మైనారిటీ కార్పొరేషన్, షాదీ ఖానాలు కాని, హజ్ హౌస్‌లు కానీ ఏర్పాటు చేయడం జరిగింది. 13 జిల్లాల్లో ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్ క్రింద ప్రవేశ పెట్టిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. ఆ విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

సామాజిక భద్రత ప్రభుత్వం యొక్క ప్రథమ కర్తవ్యం. ఇవ్వాళ ముసలి తనంలో వారిని ఆదుకోవడానికి, వారు నిరాదరణకు గురి కాకుండా ఉండడానికి వృద్ధులను దృష్టిలో పెట్టుకుని 15 లక్షల మందికి ఇప్పటికే పెన్షన్స్ మంజూరు చేసి ఇవ్వడం జరిగింది. ఇంకా అదనంగా నాలుగు లక్షల మంది కొత్త వారికి ఈ పెన్షన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇచ్చేది కొంచమే అయినా కూడా వారిని అందరినీ ఆదుకోవలసిన అవసరం ఉంది. సామాజిక భద్రత ఫండమెంటల్ రైట్ గురించి భారత దేశంలోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వారిని ఆ విధంగా ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము.

రైతులకు సంబంధించినంత వరకు consumer point of view లో సరసమైన ధరలకు వారికి కావలసిన వస్తువులు అందుబాటులోకి రావాలని ప్రధానంగా రైతు బజారులు ప్రవేశ పెట్టి వారి సేవలను ప్రజలకు అందించే ప్రయత్నం జరుగుతోంది. అదే విధంగా జనాభా పెరుగుదల విషయంలో చాలా వరకు చర్యలు చేపట్టడం జరిగింది. ఒకప్పుడు మనం కేరళను ఆదర్శంగా చేసుకునే వారం. అప్పటి నుంచి లిటరసి నూటికి నూరు శాతం రాష్ట్రంలో సాధించాలనుకున్నాము. నూటికి నూరు శాతం

కాకపోయినా 60 శాతం లిటరసీ రాష్ట్రంలో సాధించాము. ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమాల్లో మనం ఆ యొక్క స్టాండర్డ్స్‌కు ఎదిగాము. భారత దేశంలో ఉన్నటువంటి సరాసరి రేటుతో పోల్చుకుంటే మనం కుటుంబాలను నియంత్రించుకునే పరిస్థితిలో ముందుకు పోతున్నాము అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రధానంగా హైదరాబాదు, విశాఖపట్నం లాటి పెద్ద పెద్ద మెట్రోపాలిటన్ సిటీస్‌లో డ్రింకింగ్ వాటర్ సమస్య అధిగమించడానికి వీలుగా దశాబ్దాలుగా మనం అందరము మాట్లాడుకుంటున్నాము. కృష్ణా జలాలను తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది. వీలయినంత త్వరలో హైదరాబాదు నగరానికి తరలించే ప్రయత్నం జరుగుతున్నది. అదే విధంగా విశాఖ ప్రజలను కూడా నీటి ఎద్దడి నుంచి ఆదుకోవడానికి అదే పద్ధతిలో ప్రయత్నాలు చేస్తున్న విషయం కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రోడ్స్ విషయంలో గతంలో కేవలం ప్రధానమైనటువంటి ఇంటర్ డిస్ట్రిక్ట్ రోడ్స్, ఇంటర్ స్టేట్ రోడ్స్ తప్ప గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా కూడా మోటారబుల్ రోడ్స్ లేక అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొనే వారు. ప్రధానంగా రైతులు అనేక ఇబ్బందులు పడిన విషయం మనం గమనించుకోవాలి. ఒకప్పుడు తమిళనాడు కాని మనకంటే రోడ్‌నెట్ వర్క్‌లో బాగా ముందుండే వారు. ఇవ్వాళ యావత్ భారత దేశంలో రోడ్ నెట్ వర్కింగ్‌లో ఆంధ్ర ప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఈ రోజు మనం అందరికీ ఆదర్శంగా నిలిచాము. ఏ విధంగా చూసినా కమ్యూనికేషన్ యాక్టివిటీ మనకు చాలా పెరిగి రోడ్ నెట్ వర్కింగ్‌తో ముందుకు పోతున్నాము. రోడ్ నెట్ వర్కింగ్ లో 5 వేల కి. మీ రోడ్ మనం పూర్తి చేసుకుని జాతీయ రహదారి కూడా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో నిర్మాణం చేసుకుంటున్నామని గుర్తు చేస్తున్నాను. రు.1200 కోట్లతో శంషాబాద్ దగ్గర ఇంటర్నేషనల్ విమానాశ్రయం ఏర్పాటు చేసుకునే ప్రయత్నం జరుగుతున్నది. వైజాగ్‌లో, తిరుపతిలో ఎయిర్‌పోర్ట్స్ కాని, పోర్ట్స్ కాని స్టాండర్డ్స్ పెంచుకుని ట్రేడింగ్ చేయడానికి, ట్రాన్స్‌పోర్టేషన్ సఫలీకృతం చేసుకునే పద్ధతిలో ఈ ఎయిర్ పోర్ట్స్ విషయంలో చాలా చక్కటి చర్యలు చేపట్టి ముందుకు తీసుకుపోతున్నాము.

అదే విధంగా విద్యుచ్ఛక్తి రంగంలో అనేక సంస్కరణలు తీసుకు రావడం జరిగింది. అది అందరమూ ఆలోచించవలసిన అవసరం ఉంది. విద్యుత్తే ప్రగతి సోపానానికి దారి. విద్యుత్ లేనిదే అభివృద్ధి లేదు. నూటికి నూరు శాతం ఇరవై నాలుగు గంటలు అన్ ఇంటరప్టెడ్ విద్యుత్ ఉత్పత్తి చేసుకున్న రోజునే నిజమైన ప్రగతి సాధిస్తాము. తొమ్మిది గంటలు కోత పెట్టుకున్నామంటే తొమ్మిది గంటల పని పోగొట్టుకున్నట్టే . ప్రగతిని పోగొట్టుకున్నట్లే. ఇవాళ యావత్తు ప్రపంచంలో అభివృద్ధి చెందినటువంటి దేశాలు ఎలక్ట్రిసిటీకి వారు ఇచ్చిన ప్రాధాన్యత అందుకే వాళ్లు అంత ముందుకు పోతున్నారు. చైనా మనకంటే ముందు పదిరెట్ల అభివృద్ధి చెందింది. ప్రధానమైన కారణం ఇండస్ట్రియల్ రెవల్యూషన్, అక్కడ రిఫారమ్స్ అక్కడ ఉన్నటువంటి అన్–ఇంటరెప్టడ్ ఎలక్ట్రిసిటీ సప్లై ఆ విధంగా ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేసుకున్నారు కనుక ఆ ప్రగతిని వారు సాధించుకున్నారు. అందుకే యావత్ భారతదేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అన్నిటికంటే ప్రాముఖ్యత ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎలక్ట్రిసిటీకి తప్పకుండా ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎలక్ట్రిసిటీ మనకు సరిపోయే పద్ధతిలో సాధించుకోవడానికి వీలుగా రాష్ట్రప్రభుత్వం గత రెండు మూడు సంవత్సరాలుగా దీనిపై టార్గెటు పెట్టుకున్నారు. దీనిపైన రిఫారమ్స్ తీసుకువచ్చి కొంతవరకు ముందుకు పోయాము. పోయిన సంవత్సరంలోనే సుమారు పదమూడు వందలు మెగావాట్లు అడిషనల్‌గా ఎలక్ట్రిసిటీ యాడ్ చేసుకొని జెన్కో ఇవ్వాళ ఉన్న ప్లాన్సుతో 87.7 శాతం కెపాసిటీ లోడ్ ఫ్యాక్టర్స్ లో పని చేస్తున్నాము. ఆ విధంగా ఎఫిషియెంట్‌గా పనిచేస్తున్నాము. అయితే హైడల్ పైన ఆధార పడ్డాము . జలాశయాలలో నీళ్లు లేకపోవడం వల్ల హైడల్ లేకపోవడం వల్ల షార్ట్ ఫాల్ ఏర్పడింది. ఐనప్పటికీ భవిష్యత్తులో హైడల్ పవర్ ప్రాజెక్ట్సుపైన ఆధారపడలేము. ఎక్కువ కట్టుకోవడానికి అవకాశం లేదు. థర్మల్ పవర్ పైన అవసరమైతే న్యూక్లియర్ పవర్ పైన మనం భవిష్యత్తులో ఆధారపడవలసిన పరిస్థితులు ఉంటాయి. కనుక మనం రాష్ట్రానికి సరిపడే 9000 నుంచి 12,000 మెగావాట్లు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసుకోవడానికి ప్రణాళిక ఏర్పాటుచేసుకొంటున్నాము. జనరేషన్ కాని డిస్ట్రిబ్యూషన్ కాని స్ట్రెంగ్తెన్ చేయడానికి స్టాండర్డ్స్ పెంచుకోవడానికి ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దానికి ప్రాముఖ్యతనిచ్చి ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాము. ఈ విషయాలు దయచేసి మనమందరమూ ఆలోచించుకోవాలి. ఈ ఎలక్ట్రిసిటీని మనము

స్టెబిలైజ్ చేసుకోకుండా స్ట్రెంగ్తెన్ చేసుకోకుండా నిర్వీర్యం చేసుకోవడానికి మనమందరం ప్రయత్నం చేస్తే అనర్థాలు వస్తాయి తప్ప మంచి జరగదు . బడ్జెటులో మనకున్న ప్రయారిటీస్ తెలుసు. ఇప్పటికే 2, 3 వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తున్నాము. ఇంకా అదనంగా ఇవ్వగలిగిన పరిస్థితుల్లో ఉంటే ఇవ్వవచ్చు కాని ఇవ్వడానికి ఆర్థిక వనరులు లేవు కనుక మనమందరమూ కూడా బాధ్యత తీసుకోవాలి. దీనికి ప్రయారిటీ యాంగిల్ తీసుకోవాలి. ఎవరైతే కన్స్యూమర్స్ ఉపయోగించుకుంటున్నారో వారిని ఎడ్యుకేట్ చేయాలి. వారిని అందరినీ భాగస్వాములను చేయాలి. భవిష్యత్తులో ఒక సమయంలో తప్పకుండా ఈ రాష్ట్రానికి ఆ పరిస్థితి వచ్చినప్పుడు , ఆర్థిక వనరులు సమకూరినప్పుడు పేద వారికి సహాయం చేసే పరిస్థితి తప్పకుండా ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. ఆ స్థాయికి చేరుకునేవరకు అందరూ కూడా సహకరించాలి. దీనిని రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రత్యేకంగా ప్రతిపక్ష నాయకులను నేను కోరేది ఈ విషయంలో ఎప్పుడూ రాజకీయం చేసుకోవద్దు అని కోరుతున్నాను. ముఖ్యమైన అంశం కనుక స్ట్రెస్ చేసి చెబుతున్నాను. దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ప్రజలకు అవసరాలు పెరిగాయి. తలసరి వాడం కూడా 510 యూనిట్లు పెరిగింది. ఒకప్పుడు లక్జరీ ఐటెమ్‌గా ఉంది. ఇవ్వాళ నెసిసిటీ అయింది. చివరకు కరెంటు లేకపోతే కోడి పిల్లలు కూడా బ్రతకలేని పరిస్థితులు. మనకున్నటువంటి నిత్యావసర వస్తువులలో ప్రధానమైన వస్తువు కరెంటు అయింది. కనుక దీనిని సంవృద్ధిగా కావలసినంత క్వాలిటీ పవర్ కొరకు కావలసిన సూచనలు ఇచ్చే పద్ధతిలో మనం కూడా ముందుకు పోవలసిన అవసరం ఉంది. పారిశ్రామిక రంగంలో మనం చాలా ప్రగతి సాధించాము. ఇప్పటికే రెండవ స్థానానికి చేరుకున్న విషయం మనం అందరమూ గమనించవలసిన అవసరం ఉంది. సగటు వార్షిక వృద్ధి రేటు పది శాతాన్ని అధిగమించడం జరిగింది . పారిశ్రామిక వాటాలో 19 నుంచి 20 శాతం వరకు పెంచాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాము . మొన్న జరిగిన శిఖరాగ్ర సమావేశాలలో రు . 207 వేల కోట్లకు ఎమ్ .ఓ .యు .లో సంతకాలు చేయబడ్డాయి . ఆ విధంగా ఇవ్వాళ పారిశ్రామిక రంగంలో ప్రగతిని సాధించుకోవాలని నేను కోరుతున్నాను .

పర్యావరణం, పర్యాటకం ఈ రెండు రంగాల ప్రాధాన్యత గురించి ప్రభుత్వం ఆలోచించాలి.
మ.12.10

పర్యావరణం మీద, పర్యాటకం మీద కూడా దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వుంది. మనం ప్రయారిటీస్ ప్రకారం ముందుకు పోవలసిన అవసరం వుంది. భవిష్యత్తంతా ఐటి అంటే యిన్ఫర్మేషన్ టెక్నాలజీ, బిఐటి అంటే బయో టెక్నాలజీ, టి అండ్ టి అంటే టూరిజం అండ్ ట్రావెల్ మీద ఆధారపడి వుంది. ఇవి మూడు ప్రధాన పరిశ్రమలు. రాష్ట్ర ప్రగతికి, దేశ ప్రగతికి ఇవి మూలాధారాలు. వీటిని మనం అభివృద్ధిచేయవలసిన అవసరం వుంది. సర్వీసెస్ సెక్టార్‌లో అందరికీ ఉపాధిని కల్పించడానికి, దాన్ని బలోపేతం చేస్తూ ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాను.

గవర్నర్‌గారు ఎంతో ఉదారంగా , రాజకీయ అనుభవంతో తమ ఆలోచనా విధానాన్ని క్రోడీకరించి ఒక చక్కటి ఉపన్యాసాన్ని శాసనసభలో యివ్వడం జరిగింది. వారు ప్రస్తావించిన అన్ని అంశాలను స్పృశించే విధంగా ఆచరణలో మనం ప్రయత్నించాలి. జన్మభూమి కార్యక్రమం అనేది ప్రజలను చైతన్యవంతులను చేయడం కోసం తీసుకున్న కార్యక్రమం . ప్రజల ముంగిట ప్రభుత్వం వుండాలని, అధికారుల జవాబుదారీతనం పెరగాలనే వుద్దేశంతో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పరిస్థితులు ఏవయినా యిబ్బందికరంగా వుంటే సరిచేసుకోవాలే తప్ప ప్రజల ముందుకు ప్రజాప్రతినిధులు వెళ్లకూడదనే పద్ధతుల్లో వుండవలసిన అవసరం లేదు. మనం సరియగు పద్ధతుల్లో అర్థం చేసుకొని ముందుకు పోవాలి. 18 విడతలు జన్మభూమి కార్యక్రమం చేయడం ద్వారా మనం ఎంతో ప్రయోజనం సాధించాము. వినూత్న కార్యక్రమాలను చేపట్టడం ద్వారా భారతదేశానికే ఆదర్శప్రాయంగా పురోగమిస్తూ మన రాష్ట్రం ముందుకు పోతోంది. మీరందరూ దీన్ని బలపరచాలి. లాంగ్ యిన్నింగ్స్ ఆడుతున్న

చంద్రబాబు టైర్డ్ కాలేదు. బౌలింగ్ చేస్తున్న మీరు కూడా టైర్డ్ కాకుండా వుండండి. వారి లాంగ్ యిన్నింగ్స్ వల్ల ఫలితం కలుగుతోంది. వారు యింకా ఆడే అవకాశం వుంది. ఈ రాష్ట్రం భారతదేశానికే తలమానికంగా మారుతుందని సవినయంగా మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మనకు వచ్చిన కొత్త గవర్నర్ శ్రీ సూర్జిత్ సింగ్ బర్నాలా గారిని ఆంధ్ర రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నాను. ఆయన ఈ రాష్ట్రానికి ఒక మంచి మేలైన పరిపాలన యిచ్చే దిశలో బాగా ఉపయోగపడగలరని ఆశిస్తున్నాను. గవర్నర్‌గారు ఈ రాష్ట్ర అసెంబ్లీకి యిచ్చిన ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో భాగంగా ఈ చర్చ జరుగుతోంది. బర్నాలాగారేమో ప్రజాస్వామ్యంలో, రాజకీయబద్ధంగా పంజాబ్ రాష్ట్రంలో పెరిగిన వ్యక్తి. మంచి అనుభవశాలి. చాలా విషయాలలో చాలా రకాలుగా పరిజ్ఞానం వున్న వారు. అందులో ఆయనగారు వచ్చారు పంజాబ్ నుండి. అధ్యక్షా , పంజాబ్ అనే రాష్ట్రం భారతదేశంలోని చాలా రాష్ట్రాలకు, మనకు మార్గదర్శకమైన రాష్ట్రం . అధ్యక్షా, పంజాబ్ రాష్ట్రం భారతదేశం మొత్తానికి చెప్పగలిగింది ఏమంటే, ఒక రాష్ట్రం కేవలం వ్యవసాయాధారిత ఎకానమీ వల్ల అన్ని రకాలుగా ప్రయోజనం చెందగలుగుతుంది, ప్రగతిపథంలోకి పోగలుగుతుంది అనేది. రాష్ట్రానికి అన్నిటికంటే ముఖ్యం వ్యవసాయం అనే విధానాన్ని పంజాబ్ రాష్ట్రం భారతదేశం లోని మిగిలిన రాష్ట్రాలకు చెప్పడమే కాకుండా, మార్గదర్శకంగా నిలవగలిగింది. పంజాబ్ రాష్ట్రం మొట్టమొదటి నుండి కూడా వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వడం వల్లనే ఆరాష్ట్రం జియస్‌డిపిలో కానీయండి , పెర్ క్యాపిటా యిన్‌కంలో కానీయండి అగ్రగామిగా ముందంజలో వుంది. మనం 1950 – 60 ప్రాంతం వరకు కూడా ఎవరో ఒకరు యితర దేశాలనుండి మనకు బియ్యం యిస్తారేమో, పియల్ –480 ద్వారా గోధుమలు యిస్తారేమో, ఆ గోధుమలు వస్తే మన దేశంలోని, మన రాష్ట్రంలోని పేదవర్గాల వారికి యివ్వవచ్చు అనుకునేవారం . వాటి ఆధారంగా బ్రతకవలసిన అవసరం ఆనాడున్న పరిస్థితులు మనం మర్చిపోలేము అధ్యక్షా. మొత్తంమీద అటువంటి పరిస్థితుల నుండి బయటపడి ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఏవిధంగా ముందుకుపోయాయో, భారతదేశం ఏవిధంగా ముందుకు పోయిందో, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు ఏవిధంగా ముందుకుపోయాయో , ఆవిషయం తప్పకుండా గమనించవలసిన అవసరం వుంది. మెక్సికో లాంటి దేశం 60వ దశకంలో మనకంటే చాలా యిబ్బందికరమైన పరిస్థితుల్లో వుంది. ఆ దేశం అప్పుడు ఏమనుకున్నదంటే, ఆదేశానికి చెందిన వ్యవసాయోత్పత్తులు బాగా పెరగగలిగితే తప్ప ఆదేశంలోని వారు అన్ని రంగాలలో ముందుకు పోలేరు అనుకున్నది. ఆ ఒకే ఒక వుద్దేశంతో ఆదేశం కృషి చేసింది. మనం యిప్పటికీ అనుకుంటూ వుంటాము, సర్ నార్మన్ బోర్లాగ్ గారి సైంటిఫిక్ లీడర్‌షిప్ వచ్చింది. ఆదేశంలో టెక్నలాజికల్ అడ్వాన్స్‌మెంట్ దేశపు దశ, దిశ నిర్ణయించింది. ఆ దేశంలోని రాజకీయ ప్రజాస్వామ్యం, నాయకత్వం ఆదేశంలో గోధుమల ఉత్పత్తి పది సంవత్సరాల్లో నాలుగింతలు పెరగాలనే ఒక ఆలోచన చేసింది. ఆలోచన చేసిన తరువాత ఆదేశంలో అంతకుముందు హెక్టార్‌కు 750 కిలోగ్రాములు ఉత్పత్తి అవుతూ వుండగా 60వ దశకంలో హెక్టార్‌కు ఉత్పత్తి 3000 కిలోగ్రాములు అయ్యే పరిస్థితికి వచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ గారు అదే విధమైన పద్ధతుల్లో ఈదేశానికి సరియైన నాయకత్వం యిచ్చి పంజాబ్ లాంటి రాష్ట్రంలో భాక్రానంగల్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో అప్పుడు ప్రతాప్ సింగ్ ఖైరాన్ లాంటి ముఖ్యమంత్రులు ఏమాత్రం తక్కువ చేయకుండా మెక్సికోలో చేసినటువంటి ఎక్స్‌పెరిమెంట్స్ పంజాబ్‌లో చేసి ఫలితాలు చూపించగలిగారు. పంజాబ్ ఈనాడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశంలోనే అగ్రగామిగా వుంది. మనం, మన రాష్ట్రం కూడా అంతకంటే యిబ్బందికరమైన పరిస్థితుల్లో ఆకాలంలో వున్నాము. జవహర్‌లాల్ నెహ్రూ గారి నాయకత్వంలో ,ఈ రాష్ట్రంలో అప్పుడున్న ముఖ్యమంత్రులు సంజీవరెడ్డిగారు కానీయండి, సంజీవయ్య గారు కానీయండి, బ్రహ్మానందరెడ్డి కానీయండి, వీరి నాయకత్వంలో మన రాష్ట్రంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు వచ్చాయి. నాగార్జునసాగర్, పోచంపాడు వంటి ప్రాజెక్టులను ఆనాడు కట్టగలిగాము. మన రాష్ట్రాన్ని '' అన్నపూర్ణ'' అనిపించుకోగలిగాము. అధ్యక్షా, ఈనాటి పరిస్థితిని చూస్తే , అన్నపూర్ణ అనిపించుకున్న మన రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాలుగా ఆహారధాన్యాల ఉత్పాదకత, పెర్ క్యాపిటా ప్రొడక్టివిటీ గమనించినట్లయితే , 10 సంవత్సరాల క్రితం ఏమేరకు వున్నదో, యిప్పటికీ అదే పరిస్థితి వుంది. గడిచిన దశకంలో వ్యవసాయానికి మనం యివ్వవలసినంత యింపార్టెన్స్ యివ్వలేదని చెప్పడానికి బాధగా వుంది అధ్యక్షా. అటువంటి పంజాబ్ రాష్ట్రం నుండి

వస్తున్న బర్నాలా వంటి గవర్నర్స్ ఏదో ఒక విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక విషయం చెప్పవలసిన అవసరం వుంది. వ్యవసాయంలో కూడా గ్లామర్ వుంది. హైటెక్ వ్యాపారంలో వున్న గ్లామర్ వ్యవసాయంలో కూడా వుందని చెప్పవలసిన అవసరం , ఈయన గారిని ఒప్పించవలసిన అవసరం చాలా ఎక్కువగా వుందనే విషయం గవర్నర్ గారికి మీ ద్వారా మనవి చేయదలచుకున్నాను అధ్యక్షా. గవర్నర్‌గారు మొరార్జీదేశాయ్ గారి క్యాబినెట్‌లో వ్యవసాయ మంత్రిగా వుండి వ్యవసాయ ఉత్పాదకత పెర్ ఏకర్/ పెర్ హెక్టార్ పెంచడంలో ఎంతో శ్రద్ధ తీసుకున్న విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను. భారతదేశంలో పొటేటో కల్టివేషన్‌కు సంబంధించి , మొరార్జీదేశాయ్ ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా వున్నప్పటి నుండి చేసిన కార్యక్రమాలు, తీసుకున్న చర్యల గురించి యిప్పటికీ చాలామందికి గుర్తున్నాయి అధ్యక్షా. మనలో చాలామందికి తెలియని విషయం ఏమంటే గవర్నర్ గారు చక్కటి పెయింటర్. ఆయనకున్న అన్ని రకాల ఆలోచనలు ఈ రాష్ట్రానికి ఫలప్రదంగా ఉపయోగపడాలని, ఈ రాష్ట్రానికి ఒక మంచి మార్గదర్శకునిగా వారు వుండాలని ఆశిస్తున్నాను.

మ. 12.20

కాని మనం ఎంత ఆశించినా, ఎంత ఆలోచించినా గవర్నరుగారికి ఈ రాజ్యాంగ పరిధిలో వున్న రోల్ చాలా లిమిటెడ్. ఈవేళ గవర్నరుగారు ప్రసంగాన్ని వినిపించారు అంటే అది గవర్నరుగారు తనకు తానుగా చేసిన ప్రసంగం కాదు, తనకుతానుగా ప్రిపేర్ చేసుకొని వచ్చి మనకు చదివి వినిపించిన ప్రసంగం కాదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన మంత్రి వర్గం – రాష్ట్ర మంత్రివర్గం అనేకంటే ముఖ్యమంత్రిగారు వ్రాసి ఇచ్చిన ప్రసంగాన్ని చదివారనే అనుకోవలసి వస్తోంది.

అధ్యక్షా, ఇది గవర్నరుగారి ప్రసంగం కాదు, ఇది రాష్ట్ర మంత్రివర్గం, ముఖ్యమంత్రిగారి ప్రసంగం అని చెప్పడానికి ప్రబలమైన తార్కాణం ఉంది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రానికి రంగరాజన్‌గారు గవర్నర్‌గా ఉన్నారు. అయినా ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ఛిన్నాభిన్నమైన విషయం మనకు తేటతెల్లంగా అర్థం అవుతున్నప్పుడు గవర్నరుగారి రోల్, గవర్నరుగారి ఆలోచనా విధానం, గవర్నరుగారి ఆలోచనా పటిమ ఏ మేరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోంది అనే విషయాలు తేటతెల్లంగా అర్థమౌతున్నాయి. కొన్నికొన్ని విషయాలు చూసినప్పుడు, ఈ రాష్ట్రంలో హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ ఆధారంగా తయారైన ప్లానింగ్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును పరిశీలిస్తే గడచిన దశాబ్దంలో ఈ రాష్ట్రం 9వ స్థానం నుంచి 10వ స్థానానికి తగ్గిపోయింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక చూస్తే ఈ రాష్ట్రం చేస్తున్న అప్పుల మేరకు అయినా ఆస్తుల్ని తయారు చేసుకొంటున్నారా అంటే రూపాయి అప్పు తెస్తే ఆస్థి 43 పైసలే వుంటోంది. అంటే ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అంత దివాలాకోరుతనంతో పయనిస్తోంది. 2001–2002 వ సంవత్సరానికి సంబంధించిన ఎకనమిక్ సర్వే చూడండి. ప్రభుత్వమే ఇచ్చిన నివేదిక ప్రకారం 1995 నుంచి 2001 వరకు అంటే గడచిన ఏడు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఏవరేజ్ స్థూల ఆదాయం 5.28 పర్సెంట్ మాత్రం పెరిగింది. అదే సమయంలో దేశానికి సంబంధించిన స్థూల ఆదాయం 6.22 పర్సెంట్ పెరిగింది. పర్ కేపిటా గ్రోత్ మొత్తం భారతదేశంలో 4.2 పర్సెంట్ పెరిగితే ఆంధ్ర రాష్ట్రంలో కేవలం 3.9 పర్సెంట్ పెరిగింది. మనం చాలా గొప్పలు చెప్పుకొంటాం, మన ఘన కీర్తిని స్వంత డబ్బాతో వాయించుకొంటాం . కాని ఆర్.బి.ఐ. రిపోర్ట్ ప్రకారం ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ నేరుగా ఆంధ్ర ప్రదేశ్‌లోకి ఏమేరకు వచ్చాయంటే 1995 నుంచి 2000 సంవత్సరంవరకూ ఆరు సంవత్సరాల కాలంలో మొత్తం భారతదేశంలోకి 50,103 కోట్ల రూపాయల విలువైన డాలర్స్ వస్తే అందులో ఆంధ్ర రాష్ట్రానికి వచ్చింది 1602 కోట్లు అంటే కేవలం 3.19% of the total dollar inflows into the country have percolated into Andhra Pradesh. This is the sorry state of affairs. 100 కోట్ల భారత దేశ జనాభాలో మన జనాభా 8 కోట్లు అయితే దేశానికి వచ్చిన 50 వేల కోట్లలో మనకు వచ్చింది 1600 కోట్లు అంటే జనాభా ప్రాతిపదికపై కూడా మనకు రాలేదు. Inspite of ours being the best destination for all industries. NASCOM వారి రిపోర్టు ప్రకారం పోయిన సంవత్సరం భారత దేశం నుంచి 37,500 కోట్ల రూపాయలమేరకు సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్ జరిగితే ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేవలం 2800 కోట్ల రూపాయలమేరకు మాత్రమే ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి, అంటే కేవలం 7 పర్సెంట్ మాత్రమే జరిగాయి. అంతకుముందు సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్‌లో మనం మూడవ స్థానంలో ఉంటే

ఈమధ్యన ఐదవ స్థానానికి దిగజారిపోతున్నాం . ప్రతి విషయంలోనూ ఆంధ్ర ప్రదేశ్‌లోని స్థితిగతులు చూస్తుంటే చాలా బాధాకరంగా ఉన్నాయి. We are greatly concerned. ఇండస్ట్రియల్ సిక్‌నెస్ విపరీతంగా పెరిగిపోతున్నది. పారిశ్రామిక కార్మికులకు ఉపాధి కల్పన అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక వ్యవస్థ చూస్తే రెవెన్యూ డెఫిసిట్ విపరీతంగా పెరుగుతున్నది. ఆస్తులు కొనే కార్యక్రమం చాలా తగ్గిపోతున్నది. ప్రతి సంవత్సరం మనం కట్టే వడ్డీ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. ఈ సంవత్సరం మీ లెక్కల ప్రకారం కేవలం వడ్డీలు 7 వేల కోట్ల రూపాయలు కట్టాలి. ఎగ్రికల్చరల్ యాక్టివిటీ పూర్తిగా స్టాగ్నేషన్‌లోకి వచ్చింది., ఏమాత్రం పెరగడం లేదు. ఏ కమొడిటీకీ మినిమం సపోర్ట్ ప్రైస్ రావడంలేదు. ఈనాడు వరి ధాన్యానికి గాని, వేరుశనగకు గాని, చెఱుకుకుగానీ మినిమం సపోర్ట్ ప్రైస్ రాని పరిస్థితి ఉంది. ఎ.పి. ట్రాన్స్‌కోకుగాని, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గాని లాసెస్ విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాని ప్రభుత్వ సంస్థలను మాత్రం మీ ఇష్టం వచ్చినట్టు ప్రైవేటైజ్ చేస్తున్నారు, అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా దానం చేసివేస్తున్నారు. కాకినాడ పోర్టును అప్పజెప్పివేసారు, మీ లెక్కల ప్రకారం దానికి 20 సంవత్సరాలలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుంది అన్నారు.....

(అంతరాయం)

If anyone wants to speak, I am ready to yield. వాళ్లు ఏమైనా మాట్లాడదలచుకొంటే మాట్లాడమనండి....

అధ్యక్షా, కాకినాడ పోర్టును అప్పజెప్పారు, 20 సంవత్సరాలలో కనీసం వెయ్యి కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. అయితే వారు మళ్లీ ఒక అప్లికేషన్ పెట్టుకొన్నారట. వారు అంతకు ముందున్న ఎగ్రిమెంట్‌ను చూపిస్తే బ్యాంకులు రుణాలు ఇవ్వడంలేదట, కాబట్టి వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వలేము, అందులో సగం త గ్గించివేయండి అని ప్రభుత్వాన్ని అడిగితే రూ. 430 కోట్లు కన్సెషన్ ఇచ్చారు. నిజాం షుగర్స్‌కు చెందిన నాలుగు ఫ్యాక్టరీలను, ఒక డిస్టిలరీని డెల్టా పేపర్ మిల్ వారికి అమ్మారు, అయితే వారి దగ్గరినుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. పైగా రాష్ట్ర ప్రభుత్వమే ఇంకా తమ సొమ్మును వెచ్చించి వలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కొరకు ఇచ్చివేసింది. ఈ ఆస్థులను తాకట్టు పెట్టి వారు అప్పు తెచ్చుకొనే విధంగా ప్రభుత్వం తనదైన డబ్బును వెచ్చించి ఆస్థులను విడిపించింది, వారికి ఫ్రీగా ఆస్థులను ఇచ్చివేసింది. అసలు వారు 5 సంవత్సరాల తరువాత ప్రభుత్వానికి సంబంధించిన షేర్స్‌ను అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారం కొనాలి. ఈ 5 సంవత్సరాలలో వారు బాగా సంపాదిస్తే బాగుంటారేమో. కాని వారు ఈ 5 సంవత్సరాల కాలంలో సంస్థను జలగల్లా పీల్చి పిప్పిచేస్తే వీరు మాట్లాడడానికి ఏమీ లేదు. 5 సంవత్సరాల తరువాత వారు షేర్స్‌ను ఏమేరకు కొంటారో కనీసం బ్యాంక్ గేరంటీ అయినా తీసుకొన్నారా అంటే బ్యాంక్ గ్యారెంటీ మాకు అవసరంలేదు, కార్పొరేట్ గ్యారెంటీ తీసుకొన్నామంటున్నారు. ఈ మధ్య కాలంలో ఎన్ని చోట్ల ఇబ్బందులు వచ్చాయో మనం చూసాం . బిపిఎల్‌కు సంబంధించి పవర్ ప్రాజెక్ట్స్ ఎగ్రిమెంట్స్ చూసాం, ఎన్రాన్ చూసాం, మన రాష్ట్రంలో జివికె, స్పెక్ట్రం, కొండపల్లి మొదలైనవి చూసాం . ఈవేళ మళ్లీ అదే పద్ధతిలో చేస్తున్నాం ....

మ.12.30

ఇన్ని రకాలుగా ఈ రాష్ట్రం ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంటు కోల్పోతోంది. పోనీ విద్యార్థులైనా బాగా చదువుకుని ఉపయోగపడే పరిస్థితి ఉందా అంటే ఈ రాష్ట్రంలో ఈమధ్యకాలంలో వస్తున్న ఇంజనీరింగు కాలేజీల నుంచి బయటకు వచ్చే విద్యార్థుల పరిస్థితి చూస్తే ఇది ఒక పెద్ద సాంఘిక ఇబ్బందిగా అవుతోంది. ఇంజనీర్లకు రూ.2 వేలు జీతం కూడా వచ్చే పరిస్థితి లేదు. మీరేమో విజన్ 2020 అంటారు. మేకన్సీ కంపెనీవారు తయారుచేసిన ఈ విజన్ 2020 అనేది 1995 వ సం.నుంచి 2020 వరకూ ఈ రాష్ట్రానికి దశ దిశ నిర్దేశిస్తుందని అన్నారు. దీనికి సంబంధించి చాలా రకాలుగా చెప్పారు. మేము అప్పుడూ చెప్పాం, ఇప్పుడూ

చెబుతున్నాం. ఇది రిసోర్సెస్ బేస్డ్ కాదూ, స్ట్రేటజీ బేస్డ్ కాదు, కేవలం ఇంటెన్షన్ బేస్డ్. 1995 నుంచి లెక్క చూసుకుంటే ఇప్పటికి 8 సం.లు పూర్తి అయింది. విజన్ 20 డాక్యుమెంటులో మొదటి 8 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ 8 సం.లలో ఈ డాక్యుమెంటు ప్రకారం ఏ మేరకు అభివృద్ధిని సాధించగలిగారు? నిజానికి సాధించవలసింది ఎంత అనే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు తేటతెల్లం చేస్తూ ఒక వైట్ పేపరును పబ్లిష్ చేయగలరా అని అడుగుతున్నాను. దీని టార్గెట్ ప్రతి సంవత్సరం కనీసం రూ.48 వేల కోట్ల పెట్టుబడితో మొబిలైజు చేయాలని. కాని వచ్చింది గడచిన 8 సంవత్సరాలలో ప్రైవేటు పెట్టుబడులు, ప్రభుత్వ పెట్టుబడులకు అన్నీ కలిపి సంవత్సరానికి రూ.6 వేల కోట్లు లేవు. రూ.48 వేల కోట్లు వస్తుందనుకుంటే రూ.6 వేల కోట్లు కూడా రాకపోతే ఇది స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుందా? లేక అప్పులు తెస్తున్నాం, కనీసం తెచ్చిన వాటి మేరకైనా పెట్టుబడులు పెట్టలేకపోతున్నాం కాబట్టి, ఋణాంధ్రప్రదేశ్ అవుతుందా? మీరే చెప్పాలి అధ్యక్షా. తమరు అధికారంలోకి వచ్చినపుడు ఈ రాష్ట్రానికి ఉన్న మొత్తం అప్పులు రూ.12 వేల కోట్లు అయితే ఈవేళ అది రూ.54 వేల కోట్లు అయింది. ప్రతి రాష్ట్రానికి కొన్ని రంగాలలో బలం, ప్రయారిటీలు ఉంటాయి. కొన్ని చోట్ల వీక్‌నెసెస్ ఉంటాయి. కొన్ని రకాల వనరులుంటాయి. మన రాష్ట్రం చాలా యూరప్ రాష్ట్రాల కంటే పెద్దది. మనకు కల్చరల్ హెరిటేజ్ ఉంది.

( సభ్యులు శ్రీ గట్టు భీముడు నుంచి అంతరాయం)

అధ్యక్షా, వ్యవసాయం చేయడానికి మన రాష్ట్రానికి మంచి అగ్రి క్లైమేట్ ఉంది. మనకు సహజ వనరులు కూడా చాలా ఉన్నాయి. కృష్ణా, గోదావరి వంటి పెద్ద పెద్ద నదులున్నాయి. మంచి వ్యవసాయం చేయగల రైతులున్నారు. అధ్యక్షా, We have got one of the best industrial enterprenual base. మన రాష్ట్రానికి సంబంధించి రైతులు చాలా ఇతర ప్రాంతాలలో బంగారాన్ని పండిస్తున్నారు.ఇతర రాష్ట్రాలలో మన రాష్ట్రానికి సంబంధించిన industrial enterpreneurs are able to do well. మనది నిజానికి వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇటువంటి రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఏ కొంచెం అలక్ష్యం చేసినా ఇబ్బంది పడతాము. ఈ రాష్ట్రానికి సంబంధించి నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడినపుడు మనకు రావలసిన ఆదాయం రాకపోతే కేవలం వర్షాలు బాగా పడితేనే బాగా పరిస్థితి ఉండి, వర్షాలు లేకపోతే పం టలు రాని పరిస్థితి ఉంటే, ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రొడక్టివిటీ పెరగకపోతే ఏ విధంగా ఇండస్ట్రీస్ పెరుగుతాయి? పరిశ్రమలు ఏ విధంగా పెరుగుతాయి? పారిశ్రామిక ఉత్పత్తులను కొనేవాళ్లెవరు? దయచేసి గమనించండి.

అధ్యక్షా, 1991-2001 దశకంలో మొత్తం భారతదేశం గురించి చెబుతాను. పోయిన దశకంలో భారతదేశం మొత్తంలో వ్యవసాయం యొక్క పెరుగుదల రేటు కేవలం 2.2 శాతం. అంతకుముందు దశకంలో అనగా 1981 నుంచి 1991 వరకూ ఇదే భారతదేశంలో వ్యవసాయం యొక్క పెరుగుదల 5.2 శాతం కాంపౌండింగ్ ఉంటే, కనీసం 100 శాతం గ్రోత్ వచ్చింది. మరి ఈ దశకంలో 1991 నుంచి 2001 వరకూ లెక్క వేసుకుంటే 2.2 శాతం అంటే కేవలం 42 నుంచి 44 శాతం మాత్రమే. అంటే దాదాపు 60 శాతం పెరుగుదల తగ్గింది. ఇంతకు ముందు పెరిగిన మేరకు లెక్క వేసుకుంటే 60 శాతం తగ్గింది. మరి ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే మనది ఏ రాజస్థానో, గోవానో కాదు. భారతదేశం మొత్తం సగటు కంటే వ్యవసాయాధారిత రాష్ట్రంగా మన రాష్ట్రంలో తగ్గిన పెరుగుదల మరింత దెబ్బ తీస్తుంది. ఒక చిన్న లెక్క చెబుతాను. మొత్తం భారతదేశం గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్ రూ.13 లక్షల కోట్లు అయితే, అగ్రికల్చర్ ప్రొడక్టు రూ.3 లక్షల 60 వేల కోట్లు. అంటే 27.7 శాతం. అంటే యా.3 లక్షల 60 వేల కోట్లు భారతదేశంలో ఉన్న వంద కోట్ల జనాభాలో 66 కోట్ల మంది పంచుకుంటున్నారు. అంటే వారి పెర్‌క్యాపిటా ఇన్‌కం కేవలం రూ.5, 469 . ఇది రఫ్ లెక్క. ఒక ఫ్రాక్షన్ అటుగాని ఇటు గాని ఉండవచ్చు. కాని ఇండస్ట్రియల్ అండ్ సర్వీసెస్ లెక్క తీసుకుంటే రూ.13 లక్షల కోట్లలో రూ.3 లక్షల 60 వేల కోట్లు పోతే మిగిలిన రూ.9 లక్షల 40 వేల కోట్లు 44 కోట్ల మంది పంచుకుంటున్నారు మన భారతదేశంలో. వారి తలసరి ఆదాయం రూ.21,363. అందులో ఇండస్ట్రియల్ సర్వీసెస్ కలిపి ఉంది. దీనిలో రూ.10 వేల NOUSTRIAL SECTORతలసరి ఆదాయం ఉంది. సర్వీసెస్‌లో ఉన్న వారి తలసరి ఆదాయం రూ.30

వేలు నుంచి 40 వేలు ఉంటుంది. మరి ఆంధ్రప్రదేశ్‌కు వస్తే ఆంధ్రప్రదేశ్ గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్ మొత్తం రాష్ట్రానికి సంబంధించిన స్థూల ఆదాయం రూ.84,771 కోట్లు అయితే ఇందులో వ్యవసాయానికి సంబంధించిన ఆదాయం రూ.25,707 కోట్లు అయితే మొత్తం రాష్ట్ర జనాభా 8 కోట్లలో 5.6 కోట్లు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారనుకుంటే రూ.4,400 వార్షిక తలసరి ఆదాయం వ్యవసాయదారునికి వస్తోంది.

మ 12 . 40

ఇండస్ట్రియల్ అండ్ సర్వీసులో ఉన్నవాళ్లకు వార్షిక తలసరి ఆదాయం రు 24 వేల 600కు వస్తుంది . ఇందులో సర్వీసులో ఉన్నవాళ్లకు మరింత ఎక్కువ వస్తుంది . ఇండస్ట్రియల్ లేబర్‌కు కొంత తక్కువ వస్తుంది. సంపద అనేది, ఆదాయం అనేది సమానంగా ఉండకపోతే చాలా రకాలైన ఇబ్బందులు వస్తాయి . మన హౌస్‌లో చాలామందిమి చూస్తున్నాము . సోకాల్డ్ భూస్వామి, మెట్టప్రాంతాలలో 50 60 ఎకరాల పూర్తి సీలింగ్ లిమిట్‌లో ఉన్న భూస్వామి తన ఒక్క కొడుకును గాని, కుమార్తైను గానీ బయట వూళ్లలో వుంచి చదివించుకునే పరిస్థితిలో ఉన్నాడా ? వ్యవసాయానికి సంబంధించిన ఆదాయం ఇంత భయంకరంగా పడిపోతుంటే, మనం దానిని గురించి పట్టించుకోకపోతే ఎట్లా ? గడచిన మూడు నాలుగు సంవత్సరాలుగా ఈ విషయం చాలాసార్లు చెప్పాము . వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడానికి ఒక సెపరేట్ టెక్నాలజీ మిషన్ ఖచ్చితంగా వేయాలి "Technology Mission to improve farm productivity..." దానికి అవసరమయిన మేరకు ఎక్స్‌టెన్షన్ వర్క్ ఇవ్వాలి . దానిపై రైతులకు శిక్షణ ఇవ్వాలి . డ్రై ల్యాండ్స్ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి . మేము కూడా వీలున్నచోట, ప్రతిచోట వాటర్ కన్సర్వేషన్, సాయిల్ కన్సర్వేషన్, పవర్ కన్సర్వేషన్‌లపై చాలా శ్రద్ధ తీసుకోవాలని ఆ అవసరం ఉందని చాలా గట్టిగా చెబుతున్నాము . ఉదాహరణకు ఒక హెక్టారు వరి పండించే భూమిలో అంతకంటె తక్కువ నీళ్లతో దాదాపు 30 టన్నుల కర్రపెండలం పండించవచ్చు . అవసరం అయితే కొన్ని ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి . తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో నేరుగా కర్రపెండలం చేప, కర్రపెండలం, పప్పు తింటారు . అవసరం అయితే అటువంటి కార్యక్రమం చేయాలి They are almost substituting it to rice. క్రాప్ రొటే షన్‌లో సాధారణ పంటలు కాకుండా వేరే పంటలు వేయడం కొత్త కాదు . ఇంతకుముందు మనం చూశాము . ఇదే రాష్ట్రంలో వేరుశనగ నూనె, నువ్వుల నూనె తప్ప నూనె వేరే ఉండేది కాదు . ఈరోజు సోయాబీన్ ఆయిల్, పామాయల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ వాడుతున్నాము . అది పూర్తిగా మనకు అలవాటు అయింది . ఇంతకుమునుపు 20, 30 సంవత్సరాల క్రితం ఇదే హౌస్‌లో చాలామందిమి జొన్నలు, కొర్రలు, రాగులతో సంకటి తినేవాళ్లం . ఈరోజు చాలామందిమి. we have switched over to rice. మనకున్న పరిస్థితులను బట్టి తప్పనిసరిగా అలవాటు మార్చుకోవలసి ఉంటుంది . అదేవిధంగా ఆలోచించి పర్ హెక్టారు, పర్ ఏకర్ ప్రొడక్టివిటీ పెంచి రైతును ఆదుకోవలసిన బాధ్యత నూటికి నూరుపాళ్లు ఈ ప్రభుత్వానికి ఉంది . అవసరం అయిన మేరకు టెక్నాలజీ మిషన్స్ ఏర్పాటుచేయమనండి . దానిని గురించి ఎప్పుడూ మాట్లాడరు . అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ వర్క్ చాలా అవసరం . అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ డిపార్ట్‌మెంట్‌లో కావలసిన స్టాఫ్‌ను కూడా అపాయింట్ చేయరు . చాలా వేకెన్సీలు వున్నాయి . మిగిలిన రాష్ట్రాలతో కంపేర్ చేస్తే మన రాష్ట్రంలో సిబ్బంది చాలా తక్కువ ఉంది . అగ్రికల్చర్ వర్క్ ప్రైవేటైజ్ చేస్తామని అంటున్నారు . ప్రభుత్వోద్యోగులను నియమించరు . అల్టిమేట్‌గా రైతు ఇబ్బంది పడుతున్నాడు . మేము దానిగురించి మాట్లాడితే మా మైండ్‌సెట్ బాగాలేదని ముఖ్యమంత్రిగారు అంటారు . ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీ, టూరిజం లలో మటుకే ఉద్యోగాలు వస్తాయి అంటారు . వ్యవసాయానికి సంబంధించిన ఉద్యోగాల గురించి ఆలోచన చేయడంలేదు . గడచిన 6 సంవత్సరాల కాలంలో గవర్నరుగా వున్న డా రంగరాజన్ గారు నవంబరు చివరలో 30 . 11 . 2002 లో మాట్లాడారు. ఆయన అంతకుముందు 6, 7 సార్లు గవర్నర్స్ అడ్రస్ ఇచ్చినా ఆయన మాట్లాడింది అంతా మీరు ప్రిపేర్ చేసి ఇచ్చింది మాట్లాడారు గానీ 30 . 11 . 2002 నాడు సెంటర్ పర్ సోషల్ ఎకనామిక్ స్టడీస్ వారు కాన్ఫరెన్స్ పెడితే ఆయన నిజమైన రంగరాజన్‌గా మాట్లాడారు . ఆయన తన స్వంత స్పీచ్ ఇచ్చారు . 1994 నుండి 2000 వరకు ఈ 6 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ స్థూలఆదాయం దేశ యావరేజ్ స్థూల ఆదాయం కంటే తగ్గడానికి కారణం ఈ రాష్ట్రంలో మనం వ్యవసాయాన్ని ప్రోత్సహించక నిర్లక్ష్యం చేశామని క్యాటగారికల్‌గా మాట్లాడడం జరిగింది

. In his own words "At the All India level it is estimated that the growth-rate in agriculture in 1990's has moved down to 3% as compared with 4.1% in 1980's." 80 లో కంటే 90 లో బాగా తగ్గింది అన్నారు . ఆయన ఫిగర్స్‌లో కొంచెం తప్పులు ఉన్నాయి . "A similar experience has been seen in Andhra Pradesh, but with agriculture accounting for a large share of the State domestic product, the scaling down of the agriculture has the a much greater impact upon the overall growth. This clearly points the direction in which we should be moving and that the overall growth-rate in Andhra Pradesh is to be accelerated. Please mark the last sentence. వ్యవసాయాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించమని చాలా ఖచ్చితంగా, గట్టిగా ఆయన చెబుతున్నారు . ఇదే స్పీచ్‌లో ఇంకా కొంత మాట్లాడారు . I mentioned earlier about the importance of agricultrue in the development process in Andhra Pradesh. The contribution of agiculture to the State domestic gross product in Andhra Pradesh is very significant. Agricutlrual growth has been most beneficial effect in terms of employment and poverty reduction. It also to a more broad-based rowth. The growth strategy must be taken into account. అంటే మనకున్న ప్రాంతీయ అసమానతల గురించి కూడా మాట్లాడారు . Broadly speaking the three elements of strategy must be improved farm predices of enlarged irrigation facilities and scientific cropping pattern. The farmers particularly in dry land suffered from the vagaries of monsoon too often. This is unfortunately becoming a recurring phenomenon. ప్రతి సంవత్సరం ఇదేవిధమయిన పరిస్థితిలో ఉంటున్నాము We need to take action in many fronts. Perhaps we should set up Technology Mission to explore ways and means through which yield can be increased and cropping pattern can be modified to reduce risk and improve income. గడచిన మూడు నాలుగు సంవత్సరాలలో ఈ రాష్ట్ర అసెంబ్లీలో మేము చెప్పిన విషయాన్నే ఆయన మాట్లాడారు . కనీసం ఇప్పుడయినా మా స్పీచ్‌లు కావాలంటే...they are all public properties. టెక్నాలజీ మిషన్ కావాలి . అగ్రికల్చర్ రంగానికి ప్రాధాన్యత పెంచమని ఎన్నిసార్లు చెప్పినా చెవిటివాడి ముందు శంఖం వూదినట్లు ఉంది తప్ప, ఏ విధమైన తేడా రాలేదు . రాష్ట్రానికి సంబంధించిన రైతాంగం, రైతు కూలీలు పడుతున్న ఇబ్బందులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి తప్ప తగ్గడంలేదు . మేము చెప్పిన మాటలు అప్పుడు ఉన్న గవర్నరుగారు పోతూ... as a proverbial PARTING kick said it. కనీసం ఇప్పుడయి అర్థం చేసుకోండి . మేము చెప్పిన మాటలు మీరు వినరు , గవర్నరు గారు చెప్పినవయినా వినండి As a famous American economist said, man will ultimately do rational thing, but only after exploring all irrational things. మీరు చేస్తున్నది ఇర్రేషనల్ థింగ్స్ . మీరు ఇంకా కొంతకాలానికి రేషనల్ థింగ్స్ చేస్తారుగానీ ఇంతలోపల పుణ్యకాలం గడిచిపోతుంది . ఇంతలోపల చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . ఆత్మహత్యలే కాదు, ఆకలి చావులు కూడా చచ్చిపోతున్నారు .

మ.12.50

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఆత్మహత్యలే కాదండీ, ఆకలి చావులు కూడా చస్తున్నారు. అధ్యక్షా, 5000 సంవత్సరాల ప్రపంచ చరిత్రలో – ఎందుకంటే, మనకు తెలిసింది 5000 సంవత్సరాల చరిత్రే కాబట్టి, ఈ 5000 సంవత్సరాల ప్రపంచ చరిత్రలో 1950 వ సంత్సరం వచ్చేసరికి మొత్తం ప్రపంచ జనాభా 300 కోట్లు అయితే, 1950 నుంచి 2000 సంవత్సరం వచ్చేసరికి, ఈ 50 సంవత్సరాలలో మరొక 300 కోట్లు పెరిగింది. మరీ ముఖ్యంగా భారత దేశ జనాభా 1950 సంవత్సరం వచ్చేసరికి 40 కోట్లు అయితే, ఈనాడు అది 100 కోట్లకు చేరింది. ఈ విధంగా జనాభా పెరుగుతూ పోతూ వుంది, inspite of our best intentions. ఉన్న నదులు పెరగడం లేదు, వున్న వ్యవసాయ భూములు పెరగడం లేదు. అటువంటప్పుడు వున్న భూములలో ప్రొడక్టివిటీ పెంచుకోవడం తప్ప మరొక మార్గం వుందా అనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. బియ్యం కాని, చెరకు కాని, ఇంకా అవసరమైన దాని కంటే ఎక్కువగా ప్రొడ్యూస్ చేయగలిగితే ... we can always diversify on other plantations. ఒక వైపు రిసోర్సెస్ తగ్గిపోతున్నాయి. అటువంటప్పుడు వాటిని గురించి తప్పనిసరిగా ఆలోచించాలి. వాటి ద్వారా రైతాంగం యొక్క ఆదాయం

పెంచుకునే మార్గం ఆలోచించాలి. బియ్యానికి సంబంధించిన రాష్ట్రం మనది. బాగా ఎక్కువగా బియ్యాన్ని పండించే రాష్ట్రం మనది. మన రాష్ట్రాన్ని 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా' అంటారు. ప్రపంచంలో రైస్ ప్రొడక్షన్ యావరేజ్ పర్ హెక్టార్ 3.84 టన్నులు. చైనాలో 6.32 టన్నులు, ఈజిప్ట్‌లో 8.82 టన్నులు, ఇండోనేషియాలో 4.26 టన్నులు వుంది. మన ప్రక్కన వున్న తమిళనాడులో ఇంతకు ముందు మనకంటే తక్కువగా వుండేది, ఇప్పుడు అక్కడ కూడా 3.5 టన్నులు వుంటే, మన ఆంధ్ర ప్రదేశ్‌లో 2.7 టన్నులు మాత్రమే వుంది. ఎట్లా ? దీని గురించి ఆలోచన చెయ్యరా ? మీ ఆలోచన ఎంతసేపూ హైటెక్ గురించేనా ? కనీసం ప్రక్కన వున్న రాష్ట్రాలతోనైనా పోల్చుకోండి. ప్రపంచ యావరేజ్ కంటే ఇంకా ముందుకు పోయే ప్రయత్నం చేయండి.

షుగర్ కేన్ మనకు ముఖ్యమైన పంట. మన ప్రక్కనున్న తమిళనాడులో పెర్ హెక్టార్ 110 టన్నులు పండిస్తే, మన రాష్ట్రంలో 80 టన్నులు పండిస్తున్నాము. వీటిని గురించి తప్పనిసరిగా ఆలోచించవలసిన అవసరం వుంది. విపరీతమైన కరువు వచ్చింది. కనీవినీ ఎరుగని భయంకరమైన కరువు వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనో, లేక స్వాతంత్ర్యం రాకముందో నాకు గుర్తు లేదు కాని, దాదాపు 50 లక్షల మంది చనిపోయారు. ఈ మధ్య కాలంలో ఇంత కరువును నేను ఎప్పుడూ చూడలేదు. పోయిన సంవత్సరం అనుకున్నాను, ఇంత పెద్ద కరువు రాలేదని. కాని ఈ సంవత్సరం కరువును చూస్తే, మరీ భయంకరంగా తయారైపోయింది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

నేను భయపెట్టడం లేదు, వున్న వాస్తవాలను మాత్రమే చెబుతున్నాను. మీరు భయపడుతున్నారు. అలాగే రాష్ట్రంలో గడచిన 6, 7 సంవత్సరాలుగా రైతుల ఆత్మహత్యలే చూసాము. ఈ రోజున ఆకలి చావులు కూడా చూస్తున్నాము. రైతులు కిడ్నీలను అమ్ముకోవడం చూసాము, ఈ రోజున అన్నమో, రామచంద్రా అని గంజి మెతుకులకు గతి లేక ఆకలి చావులతో చనిపోతున్నారు. మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలలో కరువు మనకు తెలుసు.

( తిరిగి అంతరాయం )

కృష్ణ, తుంగభద్ర, గోదావరి డెల్టాలలో కూడా కరువు వుంది. ఈ సంవత్సరం రెండు కరువులు. ఒకటి కూడా కాదు. ముందు ఖరీఫ్ పోయింది. తరువాత రబీలో వర్షాలు వస్తాయి, పైరు వేసుకుందామంటే, వర్షాలు లేక రబీ కూడా ఎండిపోయింది. ఒక వైపున దేవుడు కరుణించకపోతే ఈ రాష్ట్రానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు రైతుల పట్ల కరుణ చూపించింది అనేది శ్రీహరి గారికి తెలుసు.

పాపం ఆయనేమో, నష్టపరిహారం ఇస్తానని అన్నాడు. ముందు ప్రభుత్వం నీళ్లు ఇచ్చి పొలాల్లో నాట్లు వేసుకోమని, నాట్లు వేసుకున్నాక నీళ్లు ఇవ్వకపోవడంవల్ల ఆ నాట్లు ఎండిపోయాయి. ఇది ప్రభుత్వం తప్పు కాబట్టి దీనికి నష్టపరిహారం ఇద్దామని శ్రీహరి గారు అంటే, ముఖ్యమంత్రిగారు అన్నారు, మా మంత్రి గారికి అవగాహన లేదని. ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన మేరకు తప్పనిసరిగా 9 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పిన మేరకు చిన్న కారు, సన్నకారు రైతులు, బలహీన వర్గాలకు సంబంధించిన రైతులు, దళిత రైతులు, పైర్లను వేసుకుంటే మీరు ఇస్తానని అన్న 9 గంటల కరెంటూ ఇవ్వకపోగా, కనీసం 2, 3 గంటలు కూడా సక్రమంగా ఇవ్వకపోతే, అధ్యక్షా, నా కళ్ల ముందే చూసాను, ఒక చోట ఒక గిరిజన రైతు భార్య వచ్చింది. 3 రోజుల క్రితం తావురియా నాయక్ అనే గిరిజన రైతు తాను వేసుకున్న వరి చేను ఎండిపోతే అతను అక్కడే పురుగుల మందు త్రాగి చనిపోయాడని అతని భార్య హృదయ విదారకంగా ఏడుస్తూ వుంటే, దాని గురించి ఆలోచించాలా వద్దా అనేది చెప్పండి.

అధ్యక్షా, ఇప్పుడు అంటున్నారు, మార్చి వరకూ 6 గంటల పాటు కరెంట్ ఇస్తారట, మార్చి తరువాత అసలు కరెంట్ ఇచ్చే కార్యక్రమాన్ని ఆపుతారట.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, .....

Dr. Y.S.RAJASEKHAR REDDY : I am not yielding. First, let me complete my speech. అసలు రాష్ట్రంలో నిజంగా కరెంటే లేకపోతే ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వగలరని మనం అర్థం చేసుకోగలము. We can definitely understand. కాని రాష్ట్రంలో కరెంట్ వుంది. మనకు అవసరమైన దాని కంటే ఎక్కువగానే వుంది. ఎన్.టి.పి.సి. ఇచ్చే 12 మిలియన్ యూనిట్లను మనం డ్రా చేసుకోవడం లేదు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వారి కాప్టివ్ పవర్ జనరేషన్ వారి అవసరాల కంటే ఎక్కువగానే వుండి, మీరు తీసుకోండి అంటే మనం తీసుకోవడం లేదు. ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రొడక్షన్‌ను తగ్గించుకోమంది. కారణం ఏమిటి ? కారణం కరెంట్ వుంటే రైతులకు ఇవ్వవలసి వుంటుంది. ఎవర్ని ప్రక్కన పెట్టాలి అంటే, ముందుగా రైతులే కనపడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీకి కట్ లేదు, కమర్షియల్ అవసరాలకూ కట్ లేదు, డొమెస్టిక్ అవసరాలకూ కట్ లేదు. కోత ఎవరికి పెద్దామా అంటే, రైతులే కనపడతారు. 9 గంటల పాటు ఇవ్వడానికి కరెంట్ లేకనే కాదు. మన దగ్గర కరెంట్ వున్నా, రైతులకు ఇస్తే, వారు ఇచ్చేది, ముష్టి స్లాబ్ రేటే కదా. 9 గంటల పాటు కరెంట్ ఇచ్చినా, 6 గంటల పాటు కరెంట్ ఇచ్చినా, 3 గంటల పాటు కరెంట్ ఇచ్చినా అదే రేటు ఇస్తారు. రైతులు అంటే మీకు ఇంత తీవ్రమైన నిర్లక్ష్యం వుంటే, ఇది న్యాయమా అని అడుగుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, రైతు కూలీలు పనులు లేక వందలు, వేలు కాదు, ఒక్కొక్క జిల్లా నుంచి లక్షల సంఖ్యలో వలస పోతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 14 లక్షల మంది రైతు కూలీలు వలస పోయారు. అనంతపురం జిల్లాలో వున్న రైతు కూలీలు ఆ జిల్లాలో ఎక్కడా కనపడడం లేదు. ప్రక్కనున్న కర్ణాటకకో, తమిళనాడుకో వలసపోయారు. నేను స్వయంగా వెళ్లి చూసాను, నల్గొండ జిల్లాలో తూర్పుగూడెం అనే గ్రామం వుంది. 350 కుటుంబాలు అక్కడ వున్నాయి, అందులో 100 మంది ఇప్పటికే వెళ్లిపోయారు, ఇంకొక 50 మంది పోవడానికి సిద్ధంగా వున్నారు. తాళాలు వేసిన ఇంటిని నేను చూసాను.
మ.1.00

వరంగాల్ జిల్లా జనగాం లో మా సహచర శాసనసభ్యుడు లక్ష్మయ్య గారి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఇల్లిల్లు సర్వే చేయించారు. 11200 కుటుంబాలు తాళాలు వేసుకొని తరలి వెళ్లి పోయారు. వారి పేర్లు కుడా ఉన్నాయి. we will submit you that list. You can verify that. We are ready for the probe. మీరు సిద్ధమైతే చెప్పండి. 'పనికి ఆహార పథకం' క్రింద గత సంవత్సరం 31 లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చింది. దీంట్లో ఎన్ని రకాలుగా దుర్వినియోగం జరిగిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

రాష్ట్రంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. సోదరీమణులు నాలుగైదు మైళ్లు నడిచివెళ్లి నీరు తెచ్చుకొంటున్నారు. హైదరాబాద్ నగరంలో కూడా అక్కడక్కడ క్యూల్లో బిందెలు పెట్టుకొని గంటలతరబడి వేచి పట్టుకొంటున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో మంచినీటి లెవల్ పూర్తిగా పడిపోతోంది. ఈ విషయం చెపితే, ప్రభుత్వం మేమేమి చేయాలి వర్షాలు కురవడం లేదు, దేవుడు కరుణించలేదని చెపుతోంది. గడచిన రెండు సంవత్సరాలుగా 'నీరు – మీరు' అనే పథకంపై రూ.1600 కోట్లు ఖర్చు చేశారు. ఆ సొమ్ముతో కంటూరు కందకాలు, ఇంకుడు గుంటలు, చెక్‌డ్యామ్స్ తదితరాలు చేశామని చెపుతున్నారు. వీటి వల్ల

ప్రయోజనమే ఉంటే, మంచినీటి విషయంలో ఈ రోజు ఇంత భయంకరమైన పరిస్థితులు ఎందుకు ఉన్నాయని అడుగుతున్నాను. ఎక్కడ పడితే అక్కడ, కేవలం పచ్చచొక్కాల భోజన పథకాలే అవుతున్నాయి తప్ప మరొకటి కాదు. కరువు వచ్చిందనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉండాలి. ప్రభుత్వం కూడా కరువు వస్తుందనే విషయాన్ని గమనించాలి.

గత శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి గార్ని అడిగాము. రాష్ట్రంలో పశువులు బ్రతికే పరిస్థితులు లేవని, గడ్డి సరఫరా చేసే కార్యక్రమాలను ఇతర ప్రాంతాల నుండి, ఇతర రాష్ట్రాల నుండైనా చేయాలని చెప్పాము. కాని చర్యలు చేపట్టలేదు. పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి. 5వేల రూపాయల ఖరీదు చేసే పశువులను వెయ్యి రూపాయలకు, పది వేల ఖరీదు చేసే పశువులను రెడు వేలు, రెండువేల ఐదునందల రూపాయలకు అమ్ముకొంటున్నారు. రైతులు తమ పశువులను అమ్ముకొంటుంటే కడుపు తరుక్కుపోతోంది. ఇన్ని రకాలుగా రైతులు ఇబ్బంది పడుతుంటే కరెంటు బకాయిలను, కో-ఆపరేటివ్ ఋణ బకాయిలను, పంటల ఋణ బకాయిలను వసూలు చేసే వారికి ఏ కొంచెం కూడా దయార్ద్ర హృదయం రావడం లేదు.

కేంద్ర ప్రభుత్వాన్ని రూ.1860 కోట్లు ఒక పర్యాయం, రూ. 2170 కోట్లు మరో పర్యాయం, ఈ మధ్య రూ. 2373 కోట్లు, నీటితోబాటు 20 లక్షల టన్నుల బియ్యాన్ని ఇవ్వమని అడిటినట్లు రాష్ట్ర ప్రభుత్వం చెపుతూ వచ్చింది. అవి వస్తేనే ఇక్కడ పనులు చేస్తామని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ఇంత కరువు వస్తే, లక్షలాది మంది వలసలు వెళుతుంటే, ఏ ఒక్క గ్రామంలో నైనా కరువు పనులు జరుగుతున్నాయా? అని ప్రశ్నిస్తున్నాము. ఈ విషయమై, ముఖ్యమంత్రి గారు మీ గుండెపై చెయ్యి వేసుకొని చెప్పాలి. ప్రభుత్వం కరువు నిమిత్తం రూ.340కోట్లు అలాట్ చేసిందని చెప్పారు. అందులో ఖర్చు చేసింది కేవలం రూ.180కోట్లు మాత్రమే. మీరు అడ్వర్టైజ్మెంట్స్ నిమిత్తం చాలా ఖర్చు చేస్తున్నారు. జంటనగరాలకు కృష్ణా జలాల తరలింపు కి సంబంధించి హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల సంస్థ పైప్ లైన్ పనులను దించడం, ట్రెంచ్ త్రవ్వడం లాంటి పనులు చేస్తున్నామని తెలుపుతూ పూర్తి పేజీ అడ్వర్టయిజ్మెంట్స్ని ఇచ్చింది. దీనికి రూ.20లక్షల వరకు ఖర్చు చేసి ఉంటుంది. మీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అడ్వర్టయిజ్మెంట్ బడ్జెటు కేవలం రూ.30 కోట్లు మాత్రమేనని అంటారు. ఇవన్నీ దీంట్లో రావు. ఎక్కడైనా ఏ కార్యక్రమానికైనా ఫౌండేషన్ వేసేప్పుడు, ఇనాగరేషన్ చేసేప్పుడు అడ్వర్టయిజ్మెంట్ ఇచ్చుకొంటే అభ్యంతరం లేదు. కానీ పనులు జరుగుతున్నాయని చెప్పడానికి, పైపులైన్స్ దించడానికి, ట్రెంచ్ త్రవ్వకాలకు కూడా అడ్వర్టయిజ్మెంట్స్ ఇచ్చుకోవాలాండి. ముఖ్యమంత్రి గారు ఇవేం పద్ధతులండి. ఇంత అన్యాయమైన పబ్లిసిటి ఉండకూడదండీ మీకు. ప్రభుత్వమంటే ఎంత విశ్వాసమో ప్రజలకు అర్థమౌతోంది.

(కాంగ్రెస్ సభ్యులు షేమ్ .... షేమ్ .... అని అన్నారు)

అధ్యక్షా, ప్రతి సంవత్సరం కరువు వస్తూనే ఉంది. శాశ్వత కరువు నివారణ చర్యలు గైకొనడంలో ప్రభుత్వం ఎందుకు అశ్రద్ధ వహిస్తోంది. తప్పనిసరిగా ఈ విషయమై ఆలోచించాల్సిన అవసరం ఉందా లేదా? గడచిన రెండు దశాబ్దాల కాలంలో కాల్వల క్రింద మేజర్ ప్రాజక్టుల క్రింద, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల కాలువల క్రింద పారే భూమి పది లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. బావులు, బోరు బావుల క్రింద పండే భూమి 25 లక్షల ఎకరాలు పెరిగిన మాట వాస్తవం కాదా. ఈ 10 లక్షల ఎకరాలు కాల్వల క్రింద తగ్గడానికి రాష్ట్ర ప్రభుత్వం కారణమైతే 25లక్షల ఎకరాలు బావుల క్రింద బోర్ల క్రింద పెరగడానకి కారణం రైతాంగం కాదా. అటువంటప్పుడు ఈ రైతాంగానికి సంబంధించి ఉన్న ఇబ్బందులను గమనించాల్సిన అవసరం లేదా? అని అడుగుతున్నాను.

' ప్రజా శక్తి' పేపర్లో మన గవర్నర్ గారు చెప్పిన మాటలను ఇక్కడ చెపుతాను. పంజాబులో ఉచిత విద్యుత్ని గడచిన సంవత్సరాల్లో ఇచ్చినందువల్ల.... that helped Punjab to grow more food. పంజాబులో ఆకాలీదళ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉచిత విద్యుత్ని ఇచ్చిన మాట వాస్తవం. పోయిన సంవత్సరం ఎన్నికలప్పుడు మేము అధికారంలోకి వస్తే ఉచిత

కరెంటు ఇస్తామని చెప్పిన మాట కూడా వాస్తవం. ఆరు నెలల క్రితం దాన్ని డిస్ కంటిన్యూ చేశారు. కారణమేమంటే, పంజాబులో ఉన్న స్థానిక పరిస్థితులే. పంజాబ్‌లో చాలా చోట్ల ఇళ్లు, పండ్ల తోటలు ఒకే చోట ఉంటాయి. కాటేజీ ఇండస్ట్రీలను కూడా అక్కడే పెట్టుకొంటుంటారు. వ్యవసాయానికి ఇచ్చే కరెంటుని ఇళ్లలోని ఎయిర్ కండీషనర్స్‌కి, కాటేజీ ఇండస్ట్రీస్‌కి వాడుకొంటుంటే పంజాబు గవర్నమెంట్ ఉచిత కరెంటు ఇచ్చే కార్యక్రమాన్ని డిస్ కంటిన్యూ చేసింది. దీనికి ప్రత్యామ్నాయంగా లక్ష రూపాయలు ఖర్చు కాగల సోలార్ పంపుసెట్లను రైతులకు ఇచ్చి శాశ్వత ప్రయోజనం కల్పించాలని చూస్తోంది. రైతులు కేవలం 30,40 వేల రూపాయలు పెట్టుకొంటే, మిగిలిన రూ.60 వేలని సబ్సిడీగా ఇచ్చి, సోలార్ పంపుసెట్ల ద్వారా రైతులు నీటిని తోడుకొనే విధంగా శాశ్వత ప్రయోజనం కల్పించాలని ప్రయత్నం చేస్తోంది.

మెట్ట ప్రాంతంలోని రైతులు ఉచిత కరెంటు ఇవ్వమని అడగడం లేదు. మెట్ట ప్రాంత రైతు ఏమడుగుతున్నాడంటే, డెల్టా ప్రాంతంలో రెండు, మూడు వందల రూపాయలకు నీరు ఇచ్చేది ఏమిటి, నేను ఇన్ని రకాలుగా బావులు త్రవ్వుకొని, పంపులు ఏర్పాటుచేసుకొని, వాటికి మోటార్లు బిగించుకొని కరెంటు వాడుకొంటే, దాని మెయింటెనెన్స్ ఖర్చే కాకుండా, కరెంటు బిల్ కట్టడానికయ్యే ఖర్చు సంవత్సరానికి వేలాది రూపాయలు వస్తోంది. ఇన్‌పుట్ కాస్ట్ ఒకే విధంగా చేయాల్సిన అవసరం ఉందా, లేదా?

మ. 1.10

ప్రక్కన డెల్టా ఉంది. ఒక జిల్లాలో 20 మైళ్ల ఇవతల డెల్టా ప్రాంతం కొంత, అవతలకు పోతే మెట్ట ప్రాంతం కొంత ఉంది. మెట్ట ప్రాంతంలో రైతుకు ఎంత ఎక్కువ ఖర్చు వుంటే ,డెల్టా రైతుకు అంత తక్కువ ఖర్చు వుంటే , ఇద్దరు పండించే ఉత్పత్తి ఒకటే ఐతే ఇదానికి వచ్చే ఖరీదు , దీనికి వచ్చే ఖరీదు ఒకటే ఉంటోంది. ఇన్‌పుట్ కాస్ట్‌యట్‌పార్**,** ఈక్వల్‌గా తీసుకురావలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా లేదా? మీరు గమనించండి. మేము ఉచిత కరెంటు ఇస్తున్నాము అంటే, ఉచిత కరెంటు ఇచ్చినంత మాత్రాన ఈక్వేట్ కాదు. కానీ అది ఎంతోకొంత ఆ దిశలో ప్రయత్నం చేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదు.

ఇంతకు ముందు నేను చెప్పినట్లు వ్యవసాయ పంపుసెట్లమీద చాలా ఎక్కువ మంది రైతాంగం ఆధారపడ్డారు. కేవలం కొన్ని రాష్ట్రాల గురించి వాటికి సంబంధించిన ఫుడ్ గ్రైన్స్ ప్రొడక్షన్స్ ఎంత వున్నాయి? పంపు సెట్స్ ఎన్ని న్నాయో చూద్దాము.

ఉత్తర ప్రదేశ్ లో మొత్తం 42 లక్షల మిలియన్ టన్స్ ఫుడ్ గ్రైన్స్ ప్రొడక్షన్ వుంటే 420 లక్షల టన్స్ ఫుడ్ గ్రైన్స్ ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడ వున్న పంప్‌సెట్స్ కేవలం 8 లక్షలు. పంజాబ్‌లో 25 మిలియన్ టన్స్ ఫుడ్ గ్రైన్స్ ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడ వున్న పంప్‌సెట్స్ 5,60,000 లక్షలు మాత్రమే ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో 14 లక్షల మిలియన్ టన్స్ ఫుడ్ గ్రైన్స్ ఉత్పత్తి చేస్తున్నారు. పంప్ సెట్స్ 19.32 లక్షలు, బహుశా మరో రెండు మూడు లక్షల పంప్‌సెట్స్ ఎక్కువ కూడా వుండవచ్చు. వెస్ట్ బెంగాల్‌లోని ఫుడ్ గ్రైన్స్ ఉత్పత్తి ఆల్‌మోస్ట్ ఆంధ్ర ప్రదేశ్ వుంది. అంటే 13.83 మిలియన్ టన్స్ ప్రొడక్షన్ వుంది. కానీ పంప్‌సెట్స్ కేవలం 1.07 లక్షలు మాత్రమే. హర్యానాలో 13 మిలియన్ టన్స్ ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేస్తే, అక్కడ వున్న పంప్ సెట్స్ సంఖ్య కేవలం 4 లక్షలు మాత్రమే. తమిళనాడులో దాదాపు 9 మిలియన్ టన్స్ ఆహారధాన్యాలు ఉత్పత్తి చేస్తే అక్కడ వున్న పంప్‌సెట్స్ సంఖ్య 16 లక్షలు మాత్రమే.

అధ్యక్షా, ఈ ఫిగర్స్ చూస్తే ఆంధ్ర ప్రదేశ్‌లో , తమిళనాడులో ఆహారధాన్యాల ఉత్పత్తికి పంపుసెట్ల మీద ఆధారపడే రైతాంగం చాలా ఎక్కువ వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో 14 మిలియన్ టన్స్ ఆహార ధాన్యాల ఉత్పత్తికి 20 లక్షల పంప్‌సెట్స్ ఉన్నాయి. తమిళనాడులో 19 మిలియన్ టన్స్ ఉత్పత్తికి 16 లక్షల పంప్‌సెట్స్ ఉన్నాయి. కాబట్టి ఇక్కడ చాలా ఎక్కువ వఅవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఇంత తీవ్ర కరువు పరిస్థితులలో రైతాంగం వుంటే వారికి కరెంటు బకాయిలు మాఫీ చేయడమే కాకుండా , కనీసం ఇప్పటికైనా శాశ్వతంంగా బకాయిలు మాఫీ చేయాలి. మేము అడగడం కాదు. మా కన్విక్షన్ కోసం అడగడం

కాదు. It is because of the conviction we are asking. తప్పనిసరిగా కన్విక్షన్ చేయవలసిన అవసరం వుందని అడుగుతున్నాను. ఎక్కడైనా కూడా సబ్సిడీలో ఏదైనా ప్రొడక్షన్ ఓరియెంటెడ్ సబ్సిడీ వల్ల చాలా మేలు జరిగిందని అందరూ గమనించాలి. These are all not the consumption based subsidies. అందువల్ల మన రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేకమైన పరిస్థితులు వున్నాయి. రాష్ట్రంలో కరెంటు తక్కువ ధరకు ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం లేదు.
If at all you have got sincerity and honesty తప్పనిసరిగా ఈ రాష్ట్రంలో కావలసినంత హైడ్రో పవర్ వుంది. కావలసినంత రీసోర్సెస్ లైక్ నాచ్యురల్ గ్యాసెస్ ఉన్నాయి. Resources like natural gase, resources like coal వున్నాయి. మనం వీలైనంత తక్కువ రేటుకు కరెంటు ఉత్పత్తి చేసుకుని ఆ కరెంటును రైతాంగానికి తక్కువ రేటుకు, లేక పూర్తిగా ఉచితంగా ఇచ్చే ప్రయత్నం చేయాలి. ఇంతకు ముందు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ వారికి ఉత్తరం రాస్తే వాళ్లు సెమినార్ కండక్ట్ చేశారు. అందులో చాలా పార్టీల వారు పాల్గొన్నారు. కమ్యూనిస్టులు కూడా వచ్చారు. రాష్ట్ర రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కానీ పెద్ద పెద్ద రైతులను, కార్పొరేటి రైతులను అందులో మినహాయించాలని అన్నారు. దాదాపు అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ , తాతారావు గారితో సహా ప్రతి ఒక్కరూ రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పారు.

ఒక పాయింట్ చెప్పారు. రాష్ట్రంలో రైతాంగానికి ఇచ్చే కరెంటు క్రాస్ సబ్సిడీగా ఇండస్ట్రీస్ మీద ఎక్కువగా చార్జ్ చేయవద్దు. అవసరం వుందని బడ్జెటు నుంచి చూపించారు. బడ్జెటు నుంచి తప్పనిసరిగా కావలసిన విధంగా సబ్సిడీ ఏర్పాటు చేయాలి. రాష్ట్ర రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇచ్చే కార్యక్రమం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. కొన్ని కొన్ని దేశాలతో పోలిస్తే మనం మన దేశంలో వ్యవసాయానికి యిచ్చే సబ్సిడీ చాలా తక్కువ. యూరోపియన్ కమ్యూనిటీలో పర్సెంటేజ్ ఆఫ్ సబ్సిడీ కంపేరిటివ్ టోటల్ అగ్రికల్చర్ డొమెస్టిక్ ప్రొడక్ట్ ........

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి ఎమ్.బి.బి.ఎస్. చేశారు. ఎకనామిక్స్ చేసి వుంటే కరెక్ట్‌గా అర్థం చేసుకునే వారు. కానీ వారు ఎమ్.బి.బి.ఎస్. చేశారు. ఇప్పుడు వారు చెప్పిన లెక్కల ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో 22 లక్షల కనెక్షన్స్ , అంటే హైయ్యెస్ట్ కనెక్షన్స్ ఉన్నాయి. వెస్ట్ బెంగాల్‌లో లక్షా యాభైవేలు అని చెప్పారు. అంటే వారి రాష్ట్రంలో మన రాష్ట్రం కంటే చాలా తక్కువగా వున్నాయని లెక్కలు ఇచ్చారు. ఈ రోజు వెస్ట్ బెంగాల్‌లో చూసినట్లైతే 90 శాతం ఫ్లో ఇరిగేషన్, దాని వల్ల వాళ్లు కరెంటు చార్జీ కట్టే పని లేదు. ఇరిగేషన్ బడ్జెట్ లేదు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పైన వాటర్ వుంది కనుక ఆ లక్షా యాభైవేల ఎకరాలకూ పై నుండి నీరు వస్తుంది. మన రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం . మన పవర్ బడ్జెట్ రూ. 10 వేల కోట్లు . మొత్తం బడ్జెటు చూస్తే రూ. 8 వేల కోట్లు ఉంది. ఇలా చూసినట్లైతే ఓవరాల్‌గా వారు చెప్పిన లెక్కల ప్రకారం 22 లక్షలకు ఎక్కువ పంప్ సెట్స్ వున్నాయి. మాగ్జిమం సబ్సిడీ అగ్రికల్చర్‌కు వెళుతున్నది. మనం రూ. 17,150 కోట్లు 7 సంవత్సరాలుగా పవర్ సబ్సిడీ ఇచ్చాము. అందువలన రైతులను ఆదుకున్నాము. ఇంకా ఎక్కువ ఇవ్వడం సాధ్యం కాదు. వారి లాజిక్ ఎక్కువ అగ్రికల్చర్ కనెక్షన్స్ ఉన్నాయి కనుక ఇంకా ఎక్కువ సబ్సిడీ ఇవ్వాలని చెబుతున్నారు. రేట్లు చూసినట్లైతే .....

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- వారు చెప్పేది రైతులకు ఎక్కువ ఇవ్వమని చెబుతున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అదే చెబుతున్నాను. వారు అర్థం చేసుకోవాలి. ఎవరైతే తక్కువ పంప్ సెట్స్ వాడుతున్నారో వారు ఎక్కువ చార్జీలు వేస్తున్నారు. ఎక్కడైతే ఎక్కువ పంప్ సెట్స్ ఇచ్చారో , ఆ విధంగా అగ్రికల్చర్‌కు ఎక్కువ పవర్ ఇచ్చి రైతులను ఆదుకునేందుకు వారికి తక్కువ ఇస్తే దానిపైన వారికి బాధగా వుంది. కనెక్షన్స్ ఎక్కువ ఉన్నాయి. అదే విధంగా మాగ్జిమం ఇస్తున్నాము. రేట్ తక్కువ చార్జ్ చేస్తున్నాము. వేరే చోట్ల ఎక్కువ రేటు చార్జ్ చేస్తున్నారు. కనెక్షన్స్ 3

లక్షలు ఐతే మనం ఉచితంగా ఇచ్చే వాళ్లం . మనకు ఈ అవస్థ వుండేది కాదు. వీటిని మనం గమనించాలి. ఐనా కూడా వారు మనకంటే ఎక్కువ అప్పులు చేశారు . ఓవరాల్‌గా ఎక్కడెక్కడో తిరిగి మళ్లీ ఉచిత పవర్‌ను రాజశేఖర్ రెడ్డిం జస్టిఫై చేయాలనుకుంటులన్నారు. నేననేది మన కంటే ఎక్కువ ఆదాయం కర్ణాటక రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌లో వస్తున్నది. సర్వీస్‌లో వస్తున్నది. కానీ వ్యవసాయానికి వారు సబ్సిడీ ఫ్రీ గా ఇవ్వడం లేదు. దాని గురించి అడిగితే ఆ రైతాంగం పరిస్థితి వేరు, ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి వేరు అంటున్నారు. మహారాష్ట్రలో ఇండస్ట్రియల్ స్టేట్ అది. ఆ విధంగా వారు ముందుకు పోయారు. అలాంటిది ఇక్కడ అక్కడా పవర్ చార్జీలు మన కంటే ఎక్కువ ఉన్నాయి. అక్కడి విషయం మాట్లాడితే ఆ పరిస్థితులు వేరు అంటున్నారు. పంజాబ్ విషయం మాట్లాడితే , అదేదో వాళ్లు కొత్తగా, మొత్తం ఈ ఆర్నెల్లలో ఆల్టర్నేట్ పంప్‌సెట్స్ ఇచ్చి, సోలార్ ఎనర్జీ పెట్టి మొత్తం ఆల్టర్నేట్ చేశారని అంటున్నారు. అదీ వేరుగా ఇచ్చారు అంటున్నారు. ఆ టెక్నాలజీ ఏదో తీసుకు వస్తే, ఫ్రీగా వచ్చే టెక్నాలజీ మనం వెంటనే పెడతాము. మీకు కూడా మంచి పేరు వస్తుంది. అందుకు నాకు ఏమీ అభ్యంతరం లేదు. మీరు పేపర్లలో కూడా చూసి వుంటారు ఈ రోజు రాజస్థాన్‌లో మనకంటే ఎక్కువ కరువు అంటే విపరీతమైన కరువు వుంది. అలాగే వర్షాలూ పడలేదు. అప్పుడు కూడా వ్యవసాయానికి కరెంటు చార్జీలు వసూలు చేస్తున్నారు. మరి అక్కడా కాంగ్రెసు గవర్నమెంటే వుంది. వాటిని గురించి చెప్పకుండా ఎంతసేపూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఐసలేటెడ్‌గా కంపేర్ చేస్తున్నారు. అది మంచిది కాదు. ఆయన ఎకనిమిక్స్ స్టూడెంట్ అయితే ప్రాపర్‌గా అర్థం చేసుకుని వుండే వారు . మరి ఆయన డాక్టరు గనక ఇంకా ఈ విధంగా పోతున్నారు. భారత దేశంలోని ఇతర రాష్ట్రాలన్నింటి కంటే వ్యవసాయానికి ఎక్కువ సబ్సిడీ ఇచ్చే ఏకైక రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రమే. ఆ విధంగా మనం ఆదుకుంటున్నాము. అయినా కూడా ఈ రోజు పిల్ఫరేజ్, తెఫ్ట్ అవీ కలెక్ట్ చేసి క్రిసిల్ రేటింగ్‌లో ఆంధ్ర రాష్ట్రం యుటిలిటీ ఏదైతే వుందో అది బ్రహ్మాండంగా చేశారని వారు అప్రిషియేట్‌చేస్తున్నారు. మ.1.20

ఆ విధంగా డొమెస్టిక్, ఇండస్ట్రీస్ దగ్గర కలెక్టు చేసుకొని అగ్రికల్చర్‌కు కన్‌సెషన్ ఇస్తున్నాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము.

డా.వై.స్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను అయితే ఎకనమిక్ స్టూడెంటును కాను. నేను ఏమైనా ఎకనమిక్ స్టూడెంటును అని అన్నానా, కాని అవసరమైన మేరకు కామన్ సెన్సు అయితే వుంది. గత 25 సంవత్సరాల ప్రజాజీవితంలో ప్రజలు పడుతున్న ఆవేదనను, ఆర్తిని అర్థం చేసుకొనే మనస్సు అయితే వుంది.

(అంతరాయం)

దయాకర్ వదిలై, మరి అంత అన్యాయంగా మాట్లాడితే, పులివెందలలో ఏదన్నా జరిగితే నేను కారణం అయితే, ఆంధ్ర రాష్ట్రం మొత్తంలో జరిగితే (ముఖ్యమంత్రిని ఉద్దేశించి) ఈయనే కారణమా? ఏమి పద్ధతి మాట్లాడేది.

పంజాబ్‌లో సోలార్ పంపు సెట్లు ఇస్తున్నారు అట కదా? ఇక్కడ కూడా ఇద్దామని అంటున్నారు, ప్రాక్టికల్‌గా అనలేదు, తెలుసుకోమనండి, చెప్పండి. నాకు తెలుసు పంజాబ్‌లో సబ్‌సాయిల్ చాలా మటుకు 10, 12 అడుగులు వుంటుంది. ఇక్కడ మనకు ఏమో బోర్‌వెల్స్ ఎక్కువ వేశారు. బోర్ వెల్సులో సోలార్ పంపు సెట్సు అంత మేరకు పనిచేస్తాయో లేదో , ఏదైనా కాస్టు అవుతుంది నాకు తెలియదు, కొంచెము కనుక్కోండి. After all, you have got all the machinery. ఇప్పటికే వ్యవసాయదారులకు సబ్సిడీ ఇస్తున్నాము అంటున్నారు. మీరు ఇచ్చే రెండు వేల కోట్లో, మూడు వేల కోట్ల సబ్సిడీలో మీరు చెప్పే కాకిలెక్కల ప్రకారం వ్యవసాయదారులకు సబ్సిడీ ఇస్తున్నది రఫ్‌గా 100 కోట్ల రూపాయలు. (ముఖ్యమంత్రిగారి వైపు చూస్తూ) ఇంకా ఎక్కువా? ఒ.కె. ప్రభుత్వం రైతాంగం దగ్గర వసూలు చేసే డబ్బు 300 కోట్ల రూపాయలు, అంతేనా?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ప్రతి రోజు కంపేరిజన్ ఒకటి చేస్తున్నారు. నిన్న కూడా నేను చాలా స్పష్టంగా చెప్పాను. 300 కోట్లరూపాయలు సమస్య కాదు. రేపు మీకు అప్పు ఇవ్వాలన్నప్పుడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా, ఐడిబిఐ, ఐ.సి.ఐ.సి.ఐ, , పి.ఎఫ్.సి., ఆర్.ఇ.సి, ఎవరు డబ్బులు ఇవ్వాలన్నా ఒక పద్ధతి ప్రకారం రిఫార్మ్స్ తీసుకొచ్చి తిరిగి పే చేస్తారు అని నమ్మకం వుంటేనే కాని ఎవ్వరు ఇవ్వడం లేదు. అందుకనే గవర్నమెంట్సు ఒక పద్ధతి ప్రకారంగా పోతున్నారు. ఎక్కడెక్కడో తిప్పుకొని మళ్లీ మూడు వందల కోట్ల రూపాయలు కదా? ఇచ్చి వేయమంటున్నారు. నేను చాలా సందర్భాలలో చెప్పాను. 300 కోట్ల రూపాయలు కాదు 10 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్టుమెంటు పెట్టాము, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్సిమిషన్ కోసం డబ్బులు కావాలి. మనం ఇచ్చిన డబ్బులు 17 వేల కోట్ల రూపాయలు సబ్సిడీకే పోయింది. ఇన్వెస్టుమెంటు పెట్టలేకపోయాము. మొత్తం బడ్జెట్టులో 2300 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం సబ్సిడీ ఇస్తున్నాము. 1500 కోట్ల రూపాయలు పెట్టుకున్నాము, అదనంగా 800 కోట్ల రూపాయలు అవుతుంది. 2300 కోట్ల రూపాయలు మనం ఖర్చు పెట్టే పరిస్థితికి వస్తున్నాము. 3800 కోట్ల రూపాయలు ఇరిగేషన్‌కు పెట్టుకున్నాము. ఈ రెండు ఒకసారి చూసుకుంటే సుమారు 6 వేల కోట్ల రూపాయలు ఈ రెండింటికి అవుతున్నాయి. 40 శాతం బడ్జెట్టు ఈ రెండింటికే ఖర్చు పెడుతున్నాము. ఇవి అన్నీ వాస్తవాలను మనం మభ్యపెట్టుకొని ఒకే సెక్టార్లో పెట్టినట్లు , ఇరిగేషన్, వెల్ఫేర్, లేకపోతే పేదవాళ్లకు ఇవ్వలేదని మీరు ఇప్పుడు మాట్లాడుతున్నారు. అన్నీ బ్యాలెన్సు చేసుకొని పోతున్నాము. ఇచ్చిన దాంట్లో మ్యాగ్జిమమ్ అగ్రికల్చర్ సబ్సిడీలు ఇచ్చాము. అదే విధంగా మళ్లీ బారోయింగ్ తెచ్చి జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్సిమిషన్‌కు పోతన్నాము. ఈ విషయాలు అన్నీ చాలా సార్లు చెప్పాను. ఇది చేయకపోతే ఒక్క పైసా కూడా రాదు. ఇప్పుడు 6 గంటల పైన ఒక్క నిముషము కూడా ఇవ్వమని కర్నాటక ఒపెన్‌గా ఏనౌన్సు చేశారు. మహారాష్ట్రలో 4 గంటలు కరెంటు ఇస్తున్నారు. నేను అందుకనే చాలా సందర్భాలలో చెప్పాను. ఇక్కడ వుండే ప్రతిపక్ష నాయకులు అందరు, కర్నాటక, మహారాష్ట్ర లేక వాళ్లు పరిపాలించే రాష్ట్రాలు అన్నీ చూసి ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కువ ఇస్తున్నామా, ఇతర రాష్ట్రాల వాళ్లు ఎక్కువ సమయం కరెంటు ఇస్తున్నారా చూసి నాకు సలహా ఇస్తే ఇంప్లిమెంటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అక్కడకు వస్తే మాత్రం మాకు అవి అన్నీ అవసరం లేదు, వేరే రాష్ట్రాలతో పోటీ లేదు, ఆంధ్ర రాష్ట్రం గురించే మాట్లాడుతాము అంటారు. వారికి కన్వీనియంట్ అయితే మాత్రం వేరే రాష్ట్రాల గురించి మాట్లాడుతారు. ఏదైనా సరే ఏదన్నా ఒక విషయం చెబితే వాస్తవానికి దగ్గరగా మాట్లాడాలి. ఒక ప్రతిపక్షనాయకుడు హుందాగా మాట్లాడాలి, వాస్తవాలను దృష్టిలో పెట్టుకోవాలి, రెండు గంటలు కూడా కరెంటు ఇవ్వలేదంటే ఎవరూ నమ్మరు. వాస్తవాలు వాస్తవాలుగా వుంటాయి. వాస్తవాలకు దగ్గరగా మాట్లాడితే ప్రజలు నమ్ముతారు కాని ఇంకొటి కాదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఒక విషయం మీ దృష్టికి తేదల్చుకున్నాను. మన రైతులు ఇబ్బందులో ఉన్నారు. రైతాంగ సమస్యలు ఉన్నాయి సబ్సిడీ పార్ట్సు ఉన్నాయి, వాళ్లను సపోర్టు చేయవసిన అవసరాలు అన్నీ ఇవి అన్నీ వున్నాయి. దీని మీద రెండో థాట్ లేదు. కాని పవర్‌కు వచ్చే సరికి బోర్ వెల్సు గురించి ఒకసారి మనందరం కూడా ఆలోచన చేయాలి. ఇప్పుడు లేకున్నా వచ్చే తరం వాళ్లు మాత్రం మన గురించి ఒక విషయంలో తప్పుపడతారు. మొత్తం మనం పవర్ సబ్సిడీ స్లాబ్ సిస్టమ్ పెట్టి వేశాము. భూగర్భ జలాల గురించి మనం ఎవ్వరం ఆలోచన చేయడం లేదు. మొత్తం గ్రౌండ్ వాటర్ డిప్లీట్ అవుతుంది. నేను మా జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఉన్నప్పుడు డ్రింకింగ్ వాటర్ గురించి సర్వే చేస్తే 30 గ్రామల్లో మాత్రమే ఫ్లోరిసెస్ ఉండేది. ఇవాళ 300 గ్రామాల్లో ఫ్లోరిసెస్ స్టార్ట్ అయిపోయింది డిప్లీట్ అయిపోయాయి, బోరువెల్సు అన్నీ లోతుకు పోయి , 300, 400 అడుగులు లోపలికి పోయాయి. గ్రామాల్లో నీరు తగ్గిపోవడానికి కారణం ఏమంటే బోర్‌వెల్సును రెగ్యులేట్ చేయలేకపోయాము. మనం రెగ్యులేటు చేయకపోవడం ఫలితంగా ఎప్పుడు కరెంటు వస్తే అప్పుడు ఆన్ చేసుకొని రైతులు బోర్లు వేసుకుంటున్నారు. మనం రాత్రి పూట కరెంటు ఇస్తే రాత్రిపూటే ఆన్ చేసుకొని పెడుతున్నారు. భూగర్భ జలాలు ఎండిపోయాయి. రాష్ట్రంలో ఒకసారి సర్వే చేసి మనందరం ఎవరి నియోజకవర్గంలో వారు భూగర్భ జలాల పరిస్థితి ఎక్కడకు పోతున్నాము అనేది ఇవి అన్నీ మనం అందరం ఒకసారి చూసుకోవాలి, లేకపోతే వచ్చే జనరేషన్ మనల్ని క్షమించరని చెప్పి మీ అందరికి నేను రిక్వెస్టు చేస్తున్నాను. This

is a fact. చాలా జిల్లాలో ఈ రోజు వ్యవసాయానికి, త్రాగునీటి సమస్య స్టార్టు అయిపోయింది. డ్రింకింగ్ వాటర్ ఫ్లోరిసెస్‌తో నిండి పోయింది. నేను నిన్న రెవ్యూచేశాను, మా దగ్గర యాచారం లోపల నిన్న 12 బోర్లు వేస్తే రెండు బోరల్లో కొద్దిగా నీరు వచ్చింది. 10 బోర్లలో అసలు వాటరే రాలేదు. ఇది పరిస్థితి ఒక వైపు. మనం ఆలోచన చేయకుండా, ఫ్రీ కరెంటు, ఈ రకంగా భూగర్భ జలాలు అన్నీ ట్యాప్ చేసిన తరువాత రేపు పరిస్థితి ఏమిటి? అంతా ఒకసారి ఆలోచన చేయాలి, ఆ విధంగా ఆలోచన చేయకపోతే మాత్రం ఫ్యూచర్ జనరేషన్ మనల్ని క్షమించరని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

DR. Y.S. RAJASEKHARA REDDY: I would recommend to the Chief Minister to consider making our Devender Goud as the Irrigation Minister. నేను ప్రాక్టికల్‌గా ఆలోచన చేయమని కోరుతున్నాను. It is not that we are talking off our hats. Absolutely not. గడచిన 4,5 సంవత్సరాలు వరుసగా రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున కరువు వస్తోంది, ఈ సారి రాష్ట్రం మొత్తం వచ్చింది, దయచేసి గమనించమని కోరుతున్నాను. జూన్, జులై మాసాల్లో బాగా వర్షాలు వస్తున్నాయి. మెట్ట రైతులు అందరు బాగా సేద్యం చేసుకుంటున్నారు, విత్తనం వేసుకుంటున్నారు. విత్తనం వేసిన తరువాత 40,50,60 రోజులు కంటిన్యూ డ్రై స్పెల్సు వస్తున్నాయి. ఇన్‌వేరియబుల్‌గా ఇవి అన్నీ ఎండిపోతున్నాయి, రైతులు విపరీతంగా నష్టానికి గురౌతున్నారు. ఈ స్టేజీ నుంచి బయటపడడానికి మార్గం ఏమిటో ఆలోచించండి. సపోజ్ మొత్తం రాష్ట్రంలో కోటి హెక్టార్లు భూమి ఉంటుందని అనుకోండి, అందులో ప్రస్తుతం ఏదో ఒక విధంగా ఇరిగేషన్ వస్తున్నది. 55, 60 శాతం ఇంకా 40, 45 శాతానికి ఏదో ఒక విధంగా May be little percentage this side or that side. You cannot go on depend upon the vagaries of the monsoons.
మ.1.30

మమ్మల్ని అడిగితే 22 లక్షల పంప్‌సెట్స్ కాదు, ఒక్క వెట్టింగ్ లేక రెండు వెట్టింగ్‌లకు నీరు అందచేయటం కోసం ఇంకా ఎక్కువ బోర్‌వెల్స్, ఆర్డినరి వెల్స్ కావాలి. మొత్తం మీద మెట్టపంటలు కాపాడటానికి ఇవి తప్ప వేరేవి ఏమైనా ఉన్నాయా? శాశ్వత ప్రాతిపదికపై తప్పనిసరిగా మేజర్ ప్రాజెక్ట్స్ నిర్మాణం చేయాలి. అండర్‌గ్రౌండ్ వాటర్‌ను పెంచాలి. మీరుచేసే నీరు-మీరు కార్యక్రమం సక్సెస్ కావటంలేదు, సక్సెస్ కావాలి. అండర్‌గ్రౌండ్ రిజర్వాయర్స్‌ను ఏర్పాటుచేయాలి. Something called underground reservoirs చాలా దేశాల్లో ఏర్పాటుచేస్తున్నారు. ఆవిధంగా గ్రౌండ్‌వాటర్ లెవెల్స్ పెంచుకోవాలి. ఏదో ఒకవిధంగా మెట్టప్రాంతాలకు సంబంధించి 40 లక్షల హెక్టార్లలో అదనంగా మరో 20 లక్షల హెక్టార్లలో ఇరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించండి. ఒకటి, రెండు వెట్టింగ్స్‌కు అవకాశాలు కల్పించండి. మెట్ట రైతుల కనీసం ఒక్క పైరు అయినా పండించుకునేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందా, లేదా? పుచ్చలపల్లి సుందరయ్యగారు 1978-79లో ఒక స్పీచ్ ఇచ్చారు. ఆనాడు మీరు కూడా ఉన్నారు. ''ఈ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు ఏదో ఒకవిధంగా కనీసం ఒక్క పైరుకైనా నీరు అందించే బాధ్యత ప్రభుత్వానిదే'' అని వారు అన్నారు. ఒక రైతు ఉన్నాడనుకోండి. అతనికి కేవలం 10 ఎకరాల్లోనే పైరు ఉందనుకోండి. నీటినిలువ ప్రతి సంవత్సరం పడిపోతూ ఉంటే అతను ఏవిధంగా బ్రతికిబట్టకట్టగలడు? దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ ఫ్రీగా కరెంట్ ఇస్తున్నాము కాబట్టి మోటారు ఆన్ చేసి పండుకుంటాడని అన్నారు. అక్కడక్కడ ఆవిధంగా జరిగితే జరగవచ్చు, అందరూ ఆవిధంగా చేయరు. రైతుల ప్రాధాన్యతలను మనం గుర్తిద్దాం. Afterall water conservation and power conservation is very important. ఈ విషయంలో మాకు ఏవిధమైన తేడాలేదు. తప్పనిసరిగా ఈ విషయాన్ని ఆలోచన చేసి ఇప్పుడు ఉన్న పంపుసెట్స్ సంఖ్య పెంచాలి. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఒక లక్ష , రెండు లక్షలు పంపుసెట్ కనెక్షన్స్ ఇవ్వమని చాలా గట్టిగా అడుగుతున్నాము. మెట్ట రైతులు కనీసం ఒక పంటైనా పండించుకునే ఏర్పాటుచేయాలి.

ఎవరైనా వ్యవసాయంగురించి ఏది మాట్లాడినా వీరు రిఫామ్స్‌కు వ్యతిరేకం అనే ముద్ర వేస్తున్నారు. సబ్సిడీలగురించి ఎక్కడ మాట్లాడినా, ఫ్రీ పవర్‌గురించి ఎక్కడ మాట్లాడినా వీరంతా రిఫామ్స్‌కు వ్యతిరేకమని మట్లాడుతున్నారు. మనం ఇక్కడ ఇస్తున్న వ్యవసాయ సబ్సిడీలు చాలా తక్కువ. యూరోపియన్ కమ్యూనిటీస్‌కు సంబంధించిన దేశాల్లో టోటల్ అగ్రిల్చరల్ డొమెస్టిక్

ప్రొడక్ట్ రూ.100 ఉంటే అందులో రూ.49 సబ్సిడీగా ఇస్తున్నారు. జపాన్‌లో రూ.100లో రూ.65 సబ్సిడీ ఇస్తున్నారు. యు.ఎస్.ఎ.లో రూ.100లో 24% సబ్సిడి ఇస్తున్నారు. అదర్ దేన్ EUROPIAN COMMUNITYYలోని రూ.40 సబ్సిడీ రూపంలో ఇస్తుండగా మన భారతదేశంలో మాత్రం 6.50% మాత్రమే సబ్సిడీగా ఇస్తున్నారు. డబ్ల్యు.టి.ఓ. నార్మ్స్ ప్రకారం, ప్రపంచబ్యాంక్‌కు మేము బడ్జెట్‌లో ఫలానా ఉత్పాదకత కోసం సబ్సిడీలు ఇచ్చుకుంటున్నామంటే ఏ ఒక్కరికీ అభ్యంతరం ఉండదు. దానిగురించి ఎక్కువగా భాధపడవద్దు. మన అవసరాల కొద్దీ మనం ఇవ్వాలి. మనం ప్రపంచబ్యాంక్‌కు జీతగాళ్లం కాకూడదనే ఉద్దేశ్యం నాకు చాలా గట్టిగా ఉన్నది. ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సిసోడియా కమిటి రిపోర్ట్ ప్రకారం governmental expenditure on agriculture per hectare is lowest in Andhra Pradesh, next only to Rajasthan. రాజస్థాన్ మనకంటే తక్కువ. మనది per hectare governmental expenditure on agriculture is just Rs.74, whereas in Haryana it is Rs.1072. ఇది మా రిపోర్ట్ కాదు, ప్లానింగ్ కమిషన్ రిపోర్ట్.

ఉత్పాదకత పెంచటం కోసం ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. దీంట్లో ఏమాత్రం తేడా లేదు. నిన్నగాక మొన్న గవర్నర్‌గారు కూడా ఇదే మాట అన్నారు. మన కొత్త గవర్నర్‌గారు కూడా ఇదే మాట అన్నారు. ఈ సంవత్సరం because of drought హైడల్ పవర్ ఉత్పత్తి బాగా తగ్గింది. హైడల్ పవర్ 1000 కోట్ల యూనిట్లు ఉత్పత్తి అవుతున్నది. టోటల్ వ్యవసాయానికి దీనిని మార్క్ చేస్తే మీరు ఇచ్చే సబ్సిడీ తగ్గుతుంది కదా? ఆ మేరకు చేయండి. ఇందులో ఏమాత్రం తేడా ఉండకూడదు. మేము ఎన్నికల కోసం మాట్లాడటంలేదు. Special treatment for agriculture ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

ఈ మధ్య కాలంలో గడచిన కొంత కాలంగా మనం ఒక ముఖ్యమైన అంశాన్ని గమనిస్తున్నాము. Because of liberalisation interest rates తగ్గుతున్నాయి. 1981 నుండి 1990వ దశకంలో మన భారతదేశంలో వ్యవసాయోత్పత్తియొక్క పెరుగుదల రేటు 5.2% అని ఇంతకుముందు చెప్పాను. ఆ రోజు వ్యవసాయానికి సంబంధించిన వడ్డీ రేటుకంటే ఇండస్ట్రీస్, వాణిజ్య రంగంలో వడ్డీ రేటుస కనీసం 4% నుండి 6% ఎక్కువగా ఉండేది. అందుకే ఆ దశకంలో అంత పెద్దయెత్తున వ్యవసాయం అభివృద్ధి చెందింది. కాని దురదృష్టవశాత్తు ఈ మధ్య కాలంలో మనం గమనిస్తున్నాము, రైతు ట్రాక్టర్ ఋణం తీసుకుంటే రైతుపై 14% నుండి 15% వరకు వడ్డీ రేటు పడుతోంది. కాని ఇంపోర్టెడ్ కారు కొనుక్కుంటే మాత్రం దానిపై వడ్డీరేటు 6% మాత్రమే. పంట ఋణం తీసుకుంటే రైతు చెల్లించే వడ్డీ రేటు 15% నుండి 16%. కాని ఒక లక్షాధికారి తను ఇళ్లు కట్టుకోవటానికి లక్షల రూపాయలు, కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నప్పు అతనిపై పడే వడ్డీ రేటు 8.75% మాత్రమే. ఇంతకంటే అన్యాయమైన విషయం మరొకటి ఉన్నదా? రైతుపై 14%, 15% వడ్డీ వేస్తున్నారు. అదే ఒక కోటీశ్వరుడు ఇళ్లు కట్టుకుంటే కేవలం 8.75% మాత్రమే. ఒక పారిశ్రామికవేత్త, వాణిజ్యవేత్త తాను తీసుకున్న ఋణంపై చెల్లించే ప్రైమ్ లెండింగ్ రేటు అది. రిలయన్స్, టాటావంటి పెద్దపెద్దవారు అయితే అది కేవలం 9% మాత్రమే. వేరే ఇండస్ట్రీస్‌కు 11% నుండి 12% కాగా వ్యవసాయదారునికి మాత్రం 14%, 15%, 16%గా ఉంటోంది. ఏదైనా తగ్గిస్తే అది రిబేటు మాత్రమే. 1981 నుండి 1990వ దశకంలో వడ్డీ రేటు మామూలుగానే తక్కువగా ఉండేది కదా? 6%, 7%గా ఉన్న వడ్డీ రేటు ఈనాడు 16% ఎందుకు అయినది? 16% వడ్డీ రేటు పెంచి 4%, 5% రిబేటు ఇస్తున్నామంటే ఇదెక్కడి న్యాయం? ఎట్టి పరిస్థితుల్లో వ్యవసాయాన్ని, వ్యవసాయదారున్ని కాపాడాలి. ఇండస్ట్రీస్‌కు, వాణిజ్యానికి వడ్డీలు తగ్గించండి, నాకు అభ్యంతరం లేదు. అంతకంటే తక్కువ వడ్డీ రేటు వ్యవసాయదారునికి ఇవ్వాలి. వ్యవసాయదారునికి ఇచ్చే వడ్డీ రేటు 1%, లేక 2% కంటే ఎక్కువ ఉండకూడదు. Not only subsidy on power, అవసరమైన గవర్నమెంట్ సబ్సిడి దీంట్లో కూడా ఇవ్వాలి. దురదృష్టం ఏమంటే ఎక్కడైనా రైతుకు లాభం ఉండదు, వ్యవసాయానికి లాభం ఉండదు. టి.వి.లలో ఇండస్ట్రీస్‌కు సంబంధించి మూడు ఛానళ్లు వస్తాయి. వాణిజ్య రంగానికి సంబంధించి 2 ఛానళ్లు వస్తాయి. షేర్ మార్కెట్ బాగుంటే భారతదేశంలో ఎకానమీ బాగుంటుందని అంటారు. ఎకానమీ చాలా బ్రహ్మాండంగా ఉంటుందంటారు.

మ.1.40

70% మంది పూర్తిగా ఆధారపడిన వ్యవసాయరంగం గురించి మాట్లాడేవారు లేరు. ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులగురించి ఆలోచిస్తే వారి పరిస్థితి చాలా దారుణంగా మారిపోయింది. వారు పంటలు పండించటానికి కూడా సరైన నీటివసతి లేకుండాపోయింది.

1999వ సంవత్సరంలో మీరు అధికారంలోకి వచ్చారు. అది రెండవసారి. తరువాత మూడు, నాలుగు నెలలకు బడ్జెట్ సెషన్ వచ్చింది. ఆ బడ్జెట్ సెషన్‌లో ఓట్ ఆన్ ఎకౌంట్ పెట్టుకుంటామన్నారు. కారణం ఏమన్నారంటే మేము చాలా క్రొత్త ప్రక్రియ అమలుచేయబోతున్నాం, జీరోబేస్డ్ బడ్జెట్ తీసుకువస్తున్నాం, ఈ బడ్జెట్‌లో ఏది అవసరమో, ఏది అవసరం లేదో ప్రతి రోజు, ప్రతి వారం మానిటర్ చేసే అవకాశం ఉంటుందన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారి ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామన్నారు. నేను ఆ రోజే చెప్పాను. ఇది క్రొత్తగా ప్రవేశపెడుతున్నది కాదని, 1985లో రామారావుగారు ప్రవేశపెడతామన్నారు, ప్రవేశపెట్టారు కూడా. దాని తరువాత దానికి సంబంధించిన అతీగతీ తెలియలేదు, మరలా మీరిప్పుడు అటువంటి బడ్జెట్ ప్రవేశపెడతామంటున్నారు అన్నాను. 2000-01 సంవత్సరంలో మీరు ప్రవేశపెట్టిన శూన్యాధార బడ్జెట్ కొనసాగుతుందా లేకపోతే మామూలు బడ్జెట్ కొనసాగుతుందా అన్న విషయం ప్రస్తుతం ఆర్థిక మంత్రిగారు లేరు కాబట్టి మీరే చెప్పాలి. జీరోబేస్డ్ బడ్జెట్‌లో రెవెన్యూలోటు ఏమాత్రం ఉండదన్నారు. కాని అది ఎంతమాత్రం వాస్తవమో దయచేసి గ మనించండి.2000-01 సంవత్సరంలో రెవిన్యూ లోటు ర.3595 కోట్లు అయితే అంతకుముందు సంవత్సరం కేవలం రు.1233 కోట్లు మాత్రమే.జీరో బేస్‌డ్ బడ్జెట్‌లో మరి గత సంవత్సరం కంటే తక్కువ రావాలి కదా అంటే మొదటి సంవత్సరం కాబట్టి అలా వచ్చింది. తరువాతి సంవత్సరంలో అది తగ్గిపోతుందన్నారు. కాని తరువాతి సంవత్సరంలో కూడా అది పెద్దగా తగ్గలేదు. ఆ సంవత్సరంలో ఆ లోటు రు.2881 కోట్లు వచ్చింది. అదీ రు.2500 కోట్ల మేరకు అదనపు పన్నులు వేసి వసూలు చేసినప్పటికీ అంత వచ్చింది. 2002-03 సంవత్సరానికి అంటే ఈ సంవత్సరానికి చూస్తే రు. 2000 కోట్ల మేరకు కొత్త పన్నులు వేస్తే రు.3320 కోట్ల మేరకు రెవిన్యూ లోటు వచ్చింది. ఇది ఎంతమేరకు న్యాయమో , మీ ఆర్థిక సంస్కరణలు ఎక్కడికి పోతున్నాయో మీరే ఆలోచించండి. 1990-95 వరకు కాంగ్రెస్ అధికారంలో వున్న మొత్తం ఐదు సంవత్సరాలకు సంబంధించి రెవిన్యూ లోటు పర్సెంటేజి చూస్తే కేవలం 2.64 శాతం అయితే 1995 నుండి 2003 వరకు మీ పరిపాలనలో ఆ శాతం 13.99 శాతానికి అంటే ఆల్‌మోస్ట్ 14 శాతానికి వచ్చింది. పోనీ ఆదాయం తగ్గిందా అంటే లేదు. పన్నులు వేసి అదనపు ఆదాయం రాబడుతున్నారు కదా. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు యావరేజ్ ఇన్‌కమ్ రు.7146 కోట్లు కాగా తెలుగుదేశం ఈ 8 సంవత్సరాల కాలంలో రు.16,395 కోట్లు అంటే రెట్టింపు కన్నా ఎక్కువ పెరిగింది. అదే 1990-95 మధ్య ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం రు.35,734 కోట్లు కాగా అందులో రెవిన్యూ లోటు రు. కేవలం రు.942 కోట్లు మాత్రమే వుంది. అదే 1995-2003 మధ్య కాలంలోని 8 సంవత్సరాల్లో రు.1,31,162 కోట్లు పన్నుల రూపంలో వసూలు చేసుకున్నారు. కాని రెవిన్యూ లోటు రు.18,355 కోట్ల మేరకు వుంది. అంటే ఇది ఎంత భయంకరమైన పరిస్థితో ఒకసారి ఆలోచించండి. మీరు కొత్తగా తీసుకువచ్చిన రు.45 వేల కోట్ల అప్పులకు ఏమాత్రం ఆస్తులను సమకూర్చలేకపోయారు. అందులో 18 వేలకు పైగా రెవిన్యూ లోటు కింద పోయింది కాబట్టి మీ ఆస్తులు పెరిగే కార్యక్రమాలు తగ్గిపోయాయి. ఈ సంవత్సరానికి మీరు చేసిన ఆస్తులు పెంచే కార్యక్రమాన్ని ఒకసారి గమనించినట్లయితే అది కేవలం 11 శాతానికి మించే పరిస్థితి కనపడడం లా. ఇక మీ బడ్జెట్ ఫిగర్స్ విషయానికి వస్తే ఏవేవో కొత్త కొత్త పదాలు, పేర్లు చూపిస్తున్నారు. క్విక్ ఎస్టిమేట్స్ అంటారు.....రివైజ్డ్ ఎస్టిమేట్స్ అంటారు.... అడ్వాన్స్ ఎస్టిమేట్స్ అంటారు... ప్రొవిజనల్ ఎస్టిమేట్స్ అంటారు. ఇలా రకరకాల పేర్లతో ఏవేవో ఫిగర్స్ చూపించారు. అల్టిమేట్‌గా అందులో రెవిన్యూ లోటు తప్ప మరొకటి కనపడదు. గడచిన కొన్ని సంవత్సరాలుగా మన ఖర్చుల మేరకు ఆస్తులు ఏమాత్రం పెరిగాయో చూసినప్పుడు 1993-94 లో మొత్తం ఖర్చులో 20 శాతానికి పైగా ఆస్తులు పెరిగాయి. 1995-96లో 18 శాతం మాత్రమే వచ్చింది. 1996-97లో కనీసం ఒక శాతం కూడా ఆస్తులు పెరగ లేదు. అంటే వంద రూపాయలు ఖర్చు చేస్తే ఒక్క రూపాయి ఆస్తిని కూడా క్రియేట్ చేయలేదు. 1997-98 లో 6.5 శాతం వుంది. ఆ విధంగా ఇప్పటికి గడచిన మూడు సంవత్సరాలుగా ఇది

11 శాతానికి మించే పరిస్థితి కనపడడం లేదు. అటువంటప్పుడు అంతకుముందున్న 20 శాతానికి చేరుకోవాలంటే అది ఎప్పటికి సాధ్యమౌతుందో?... ఏమాత్రం నమ్మకం లేని పరిస్థితి వుంది. ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖామాత్యులు చాలా గట్టిగా చెబుతున్నారు. మేము తెచ్చిన అప్పులకు సరిపోయే ఆస్తులను సమకూరుస్తున్నామని చెప్పడం దివాళాకోరు తనం కాదా? మేము అడిగితే ఫిజికల్‌గా ఆస్తులు కనబడకపోయినా, కనబడని ఆస్తులు చాలా వున్నాయని చెబుతారు. రోడ్లు, బ్రిడ్జిలు ఇవన్నీ ఆస్తులు కాదా? అని అంటారు. సామాన్య మానవుల జీవన ప్రమాణాన్ని పెంచడం కూడా ఒక రకంగా ఆస్తిని పెంచడం అని చెబుతారు. సామాన్య మానవుని జీవన ప్రమాణాన్ని పెంచి, వారియొక్క అవసరాలను తీర్చడానికి ఖర్చు పెడుతున్నాం, ఇది ఫిజికల్‌గా కనబడదు అని చెప్పడం జరిగింది.

మ.1.50

కాని ఏమేరకు ఇవి పెరిగాయనే విషయాన్ని గమనించాలనుకున్నపుడు హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇన్‌డైసెస్‌ను పరిగణలోకి తీసుకోవలసి వుంటుంది. ప్రజలకు సంబంధించి బస్ ట్రాన్స్‌పోర్టేషన్ అవైలబుల్‌గా వుందా, న్యూస్‌పేపర్స్ అవైలబుల్‌గా వున్నాయా లేదా, వారికి సానిటరీ లెట్రిన్స్ అవైలబుల్‌గా వున్నాయా లేవా, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీస్ ఏమేరకున్నాయి, వారికున్న మంచినీరు సేఫ్ డ్రింకింగ్ వాటర్ అవునా కాదా చూడాలి, వాటన్నింటినీ కూడా హ్యూమన్ డెవలప్‌మెంటు ఇన్‌డైసెస్ అంటారు. మాది హైటెక్ గవర్నమెంటు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇన్‌డైసెస్‌కు సంబంధించి యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వారికి ఒక కార్యక్రమం అప్పజెప్పుతామన్నారు. భారతదేశంలో మొట్టమొదటగా హ్యూమన్ డెవలప్‌మెంటు రిపోర్టు తయారుచేసే కార్యక్రమాన్ని యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వారికి అప్పజెప్పింది ఈ రాష్ట్రమే. అది కూడా చంద్రబాబునాయుడు గారు మొదటిసారి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో . అయితే తర్వాత ఎందుకోగాని దాని గురించి పట్టించుకోలేదు, ఆలోచనే చేయలేదు. ఇదే కార్యక్రమాన్ని ఆ తర్వాత అప్పజెప్పిన మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రంలో యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వాళ్లు ఇచ్చిన రిపోర్టును బేస్ చేసుకుని, తప్పులను సరిదిద్దుకోవడానికి కరెక్టివ్ మెజర్స్‌ను తీసుకుని పూర్తి చేయడం జరిగింది.

అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదనుకుంటా. ప్లానింగ్ కమీషన్ ఈ మధ్య కాలంలో ఒక హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు తయారు చేసింది. దాన్ని 2002లో రిలీజ్ చేసింది. ప్లానింగ్ కమీషన్ తయారుచేసిన నేషనల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు ప్రకారం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతకుముందు 1991 సంవత్సరం వరకు 9వ స్థానంలో వుండగా ఈరోజు అది పదవ స్థానానికి దిగజారి పోయింది. ఈ హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు చాలా విషయాలను బేస్ చేసుకుని in 70 different parametersdata pertaining to social indicators have been presented in a unique manner to the development ladder. చాలా సైంటిఫిక్‌గా తయారు చేసిన రిపోర్టు అది. ఈ రిపోర్టు ప్రకారం హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇన్‌డైసెస్ విషయంలో భారతదేశంలోని 15,16 రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు 1991 వరకు తొమ్మిదవ స్థానంలో వున్న ఆంధ్రప్రదేశ్ ఈ రోజు పదవ స్థానానికి దిగజారిపోయింది. పోనీ తొమ్మిదవ స్థానం నుంచి ఎనిమిదవ స్థానానికి పొమ్మనడం లేదు. కనీసం ఉన్నటువంటి తొమ్మిదవ స్థానాన్ని అయిన నిలుబెట్టుకునే కర్తవ్యం ప్రభుత్వానికి లేదా? ప్రక్కన వున్న కర్ణాటక రాష్ట్రం అప్పుడు ఏడవ స్థానంలో వుంటే ఇప్పటికీ అది ఏడవ స్థానంలోనే వుంది. కేరళ ఇంతకుముందు ఒకటవ స్థానంలో వుంటే ఇప్పటికీ ఒకటవ స్థానంలోనే వుంది, అదే విధంగా మహారాష్ట్ర అప్పుడు నాలుగవ స్థానంలో వుంటే ఇప్పటికీ నాలుగవ స్థానంలోనే వుంది . అలాగే తమిళనాడు ఇంతకు ముందు మూడవ స్థానంలో వుంటే ఇప్పటికీ మూడవ స్థానంలోనే వుంది. దయచేసి ఆలోచన చేయండి. The document says that the last decade of the 21st century has seen a visible shift in the focus of development planning from a mere expansion of production of goods and services and the consequent growth in per capita income to planning for enhancement of human well being. The notion of human well being itself is more broadly conceived to include not only the consumption of goods and services, but also the accessibility to all the sections of the population అధ్యక్షా, దయచేసి గమనించండి. especially the deprived classes who are living below the minimal poverty line to the basic necessities of a productive and socially meaningful life. మామూలు పావర్టీ లైన్ కాదు, మినిమల్ పావర్టీ లైన్. ఒక మీనింగ్‌ఫుల్ లైఫ్ వుండాలనే దాన్ని

బట్టి చేసిన రిపోర్టులో ఈవిధంగా వస్తే, గడచిన కొన్ని సంవత్సరాలుగా తీసుకొస్తున్న అప్పులన్నింటితో ప్రజల జీవన ప్రమాణాలను పెంచే కార్యక్రమాలు చేస్తున్నామని మీరు చెబుతున్న మాటలు నీటి మూటలు కావా? ఇప్పటికి కూడా ఈ రిపోర్టు లేకపోతే మమ్ములను ఖాతరు చేసే వారు కాదు, ప్రొహిబిట్ చేసే వారు. ఇలాగే చెబుతుంటారనే వారు. ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడుగారు, ముఖ్యమంత్రిగారు గంటలు గంటలు చెప్పుకుంటూ పోయేవారు. ప్రభుత్వం చేస్తున్నది మీకు కనబడవని చెప్పేవారు. ప్లానింగ్ కమీషన్ ఈవిధంగా రిపోర్టు ఇచ్చిన తర్వాత ఇక ఏమి మాట్లాడుతారో చెప్పండి? కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంటున్నారూ ఈ రాష్ట్రం పూర్తిగా దివాళా తీసిందని. ఆర్‌బిఐ అంటోందీ ఈ రాష్ట్రానికి సంబంధించిన ఫారెన్ డైరెక్ట్ ఇన్‌ఫ్లోస్ కేవలం మూడు శాతమని. నాస్‌కమ్ అంటోందీ ఈ రాష్ట్రం ఐ.టి. ఎక్స్‌పోర్ట్స్‌లో మూడవ స్థానం నుంచి ఐదవ స్థానానికి పడిపోయిందని. ఎకనామిక్ సర్వే రిపోర్టు అంటోందీ రాష్ట్ర స్థూల ఆదాయం (మొత్తం దేశాన్ని లెక్కలోకి తీసుకుంటే) దేశం యొక్క యావరేజ్ కంటె తక్కువ వుందని. అలాగే రాష్ట్రంలో సగటు వ్యక్తి ఆదాయం(పర్ కేపిటా ఇన్‌కమ్) కూడా నేషనల్ యావరేజ్ కంటె తక్కువ వుంది. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇన్‌డైసెస్ రిపోర్టు ఈవిధంగా వుంది అధ్యక్షా . ఏ ఒక్క విషయంలో మీరు గొప్పో చెప్పండి. ఏ ఒక్క విషయంలో ఈ రాష్ట్రం చాలా బాగుందో చెప్పండి. హైదరాబాదు నగరం విషయానికి వస్తే, ఇది మోస్ట్ ఫేవర్డ్ డెస్టినేషన్ అంటారు. Welcome to IT capital of Andhra Pradesh అంటారు. కాని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎగుమతిలో మాత్రం మన రాష్ట్రం మూడవ స్థానం నుంచి ఐదవ స్థానానికి పడిపోయింది. మనకు చాలా గొప్పగొప్ప పేర్లున్నాయి. పసిపిల్లలు చచ్చిపోయే విషయంలో అంటే child mortality లో మన రాష్ట్రం భారతదేశంలో నెంబర్ వన్. పసిపిల్లలు పని చేసే విషయంలో – child labour లో మన రాష్ట్రం నెంబర్ వన్. రాష్ట్రంలో 35,20,000 మంది – child labour వున్నారు. Sexually Transmitted diseases అంటే సుఖ వ్యాధుల్లో మన రాష్ట్రం నెంబర్ వన్. ఎయిడ్స్‌లో నెంబర్ టూ. దళితులపై అత్యాచారాలు every alternate day జరుగుతున్నాయి. ల్టాప్ మరణాలు రాష్ట్రంలో చాలా ఎక్కువ. ఇక మహిళలపై అత్యాచారాలు చాలా గొప్పగా వున్నాయి. నిరుద్యోగులకు ఏవైనా ఉద్యోగాలు చూపించే కార్యక్రమాలు చేయగలిగామాంటే, ఈ దేశంలో వున్న రాష్ట్రాలలో ఉద్యోగావకాశాలు కల్పించే విషయంలో మనం 24 వ స్థానంలో వున్నాం . గత ఐదు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు కల్పించిన శాతం కేవలం 0.35శాతం . ఇది బీహార్ రాష్ట్రంలో మనకంటె చాలా ఎక్కువగా వుంది. మనకంటె ఐదింతలు ఎక్కువగా అంటే 1.59శా తం అక్కడ వుంది. అధ్యక్షా, మనం ఇవన్నీ గమనించాలి.

అధ్యక్షా, నేషనల్ గేమ్స్‌ను బ్రహ్మాండంగా నిర్వహించామన్నారు, రూ. 138కోట్లు ఖర్చు పెట్టామన్నారు. దాన్ని మేము కాదనడం లేదు. అయితే గేమ్స్ నిర్వహణకు ఖర్చు పెట్టేదానికంటె గేమ్స్‌లో, స్పోర్ట్స్‌లో నిష్ణాతులను తయారుచేయడానికి ఎక్కువ ఖర్చు చేయమని మనవి చేస్తున్నాం . ఇంతకుముందు జరిగిన ఏషియన్ గేమ్స్‌లో మెడల్స్ సాధించిన క్రీడాకారుడు వరంగల్‌లో రాళ్లు కొట్టుకుంటున్న విషయాన్ని చూశాం . అటువంటి వాళ్లకు మీరు ఏవిధమైన ప్రోత్సాహకాలు ఇస్తున్నారు? ఈ సంవత్సరం నేషనల్ గేమ్స్‌లో మెడల్స్ మనకు విపరీతంగా వచ్చాయి. 232 మెడల్స్ వచ్చాయనుకుంటా. మెడల్స్ సాధించిన వారిలో ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన వాళ్లు ఎంతమంది , ప్రక్క రాష్ట్రాల నుంచి అరువు మీద ఎంతమందిని తీసుకొచ్చామో చెప్పండి రాములు గారూ. నాకేమీ సంబంధం లేదు, అంతా ముఖ్యమంత్రిగారికే సంబంధమని అంటారా! నేషనల్ గేమ్స్‌లో మెడల్స్ సాధించిన వారి పేర్లను గమనిస్తే, మల్హోత్రాలు, భట్టాచార్యలు, ద్వివేదులు, థావన్ లున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వుండే క్రీడాకారులకు, ప్రజలకు ఇటువంటి పేర్లు ఎప్పుడొచ్చాయో నాకైతే అర్థం కావడం లేదు.

మ.2.00

(అంతరాయం)

గేమ్స్‌లో గెలవాలంటే మెడల్స్ సాధించాలంటే ఇప్పటికైనా రాష్ట్రంలోని ఈ రాష్ట్రంలోని యువకులలో స్పోర్ట్స్‌మెన్‌షిప్‌ను డెవలప్ చేయడం, కాంపిటేటివ్ స్పిరిట్‌ను డెవలప్ చేయడం, ముందుకు పోయేవారిని చూసి నేను కూడా ముందుకు పోవాలనే భావన

వారిలో కల్పించాలి, స్పోర్ట్‌మెన్‌షిప్‌ను డెవలప్ చేయడానికి కావలసిన సదుపాయాలను పెంచాలి. స్టేడియంలను నిర్మించాలి, వారికి ట్రయినింగ్ తరగతులను నిర్వహించాలి. కాని ఈరోజున రాష్ట్రంలో కొన్ని వందల ఫిజికల్ ట్రయినింగ్ టీచర్స్ పోస్టులు వేకెంట్‌గా వున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. దానిగురించి మీకు ఏమాత్రం ఆలోచన లేదు. కాని ఇతర రాష్ట్రాలకు చెందిన అరువు క్రీడాకారులను మా రాష్ట్రానికి చెందినవారు అని చూపించుకొంటారు. మన రాష్ట్రంలోని కోదాడలో 10వ తరగతి చదివిన విద్యార్థి ప్రక్కనే వున్న జగ్గయ్యపేటలో ఇంటర్మీడియట్ చదవాలంటే అతను ఆంధ్రా ప్రాంతానికి చెందిన లోకల్ క్యాండిడేట్ కాడు, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన లోకల్ క్యాండిడేట్ కాదు. ఇప్పుడు వున్న చట్టం ప్రకారం కాంపిటేటివ్ ఎగ్జామినేషన్‌లో పాల్గొనాలంటే నాలుగు సంవత్సరాలు ఒకేచోట చదివి వుండాలి. సూర్యాపేటలో 10వ తరగతి చదివిని విద్యార్థి జగ్గయ్యపేటకు పోయి ఇంటర్మీడియట్ చదవాలంటే రెండు చోట్ల కూడా లోకల్ క్యాండిడేట్ కాకుండా పోయే పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్‌కు చెందని వారిని, ఎప్పుడూ హైదరాబాదును కూడా చూడని ఇతర రాష్ట్రాల వారిని ఇక్కడికి దిగుమతి చేసుకొని వారందరూ ఆంధ్రులు అని చెప్పే మీ ప్రయత్నాన్ని అభినందించక తప్పదు. ఈమధ్యన చూసున్నాం ......

శ్రీ పి. రాములు : అధ్యక్షా.......

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ఐ యామ్ నాట్ ఈల్డింగ్...తరువాత ఆయనకు అవకాశం వస్తుంది ....

చైర్మన్ (శ్రీ పి. రాములును ఉద్దేశించి) : హీ ఈజ్ నాట్ ఈల్డింగ్, వాట్ కెన్ ఐ డు?.....

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ఈ మధ్య ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. చంద్రబాబు నాయుడుగారిని ఎడిషనల్ ఛార్జ్ నేషనల్ క్రికెట్ బోర్డు చైర్మన్‌గా చేస్తే ఆస్ట్రేలియా నుంచి ముగ్గురిని, ఇంగ్లండ్‌నుంచి ముగ్గురిని , పాకిస్తాన్ నుంచి మరొక ముగ్గురిని, భారతదేశం వారిని ఇద్దరిని తీసుకొని మొత్తం 11 మందితో టీమ్‌ను ఏర్పాటుచేసి ఆడిస్తే ఏమాత్రం అనుమానం లేకుండా గెలుస్తాం , ఈనాడు టివిల ముందు కూర్చుని ఎవరు గెలుస్తారో అనే ఆందోళనకు అవకాశం లేకుండా ఖచ్చితంగా మనమే ప్రపంచ కప్పును గెలుస్తాం . భారత దేశమే ప్రపంచ కప్పును గెలుస్తుంది అధ్యక్షా. I very sincerely and strongly urge upon this august House that let us make a unanimous resolution. మనం యూనానిమస్‌గా ఒక తీర్మానం చేద్దాం . We will recommend to the Government of India to see that Sri Nara Chandrababu Naidu is appointed as the Chairman of Ithe All India Cricket Board.

(కాంగ్రెస్ పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అలా చేసినట్లయితే ఏ విధమైన ఇబ్బంది లేకుండా మనం ప్రపంచ కప్‌ను గెలుచుకోవచ్చు....

(అంతరాయం)

మనం ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను చూస్తున్నాం ఈ దేశంలో 1991 వ సంవత్సరంనుంచి ప్రైవేటైజేషన్ చేసే కార్యక్రమం మొదలైంది . ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం కొంత మారింది ప్రభుత్వం తన వద్ద వున్న డబ్బును వ్యాపారంలో పెట్టకుండా ప్రైవేటు రంగాన్ని వ్యాపారంలోకి తీసుకువచ్చే ఆలోచన చేసింది. అయితే అంతమాత్రాన ప్రభుత్వ రంగానికి చెందిన ఆస్థులన్నింటినీ ప్రైవేటు రంగానికి అప్పజెప్పాలన్న ది ప్రభుత్వ పాలసీలో ఎక్కడా లేదు. కాని మన రాష్ట్రంలో మాత్రం అది

జరుగుతున్నది. మన ఆలోచనా విధానం ఎలా వుందంటే ప్రైవేటు సెక్టార్ అంటే చాలా గొప్పది, గవర్నమెంట్‌యొక్క నిర్వహణ ఎందుకూ పనికిరాదు అనే విధంగా ఉంది. బ్యాంకులు తమకు రావలసిన బకాయిలను వసూలు చేసుకొనడానికి వన్ టైం సెటిల్‌మెంట్ చేస్తున్నాయి, బ్యాంకులు తాము ఇచ్చిన అప్పులను వసూలు చేసుకొనడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఒక్క సంవత్సరంలో రెండు సార్లు వన్ టైం సెటిల్‌మెంట్‌కు కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. అయితే ఇది ప్రయివేట్ ఫ్యాక్టరీలకుగాని, కార్మికులకుగాని ఏవిధంగా ప్రయోజనకరమో నాకు అర్థం కావడంలేదు. ఎప్పుడైనా ప్రభుత్వం తాను నిర్వహించవలసిన బాధ్యతను తాను నిర్వహించాలి. కాకినాడ పోర్ట్‌గాని, ఎలక్ట్రిసిటీ బోర్డుగాని, గ్యాస్ గాని, సింగరేణి కాలరీస్‌గాని – ఇలాంటి వాటిని ప్రైవేటైజ్ చేసే కార్యక్రమాన్ని దయచేసి ఆలోచన చేయకూడదని మనవిచేస్తున్నాను. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్ట్స్ సామాన్య మానవుడిని ఎక్స్‌ప్లాయిట్ చేసే కార్యక్రమాలు చేస్తారు. వారికి సామాజిక స్పృహ వుండేందుకు పెద్దగా అవకాశం ఉండదు. వారికి కావలసిందల్లా లాభాలు, లాభాల గురించే వారు ఆలోచన చేస్తారు. ఇటీవల సింగరేణి కాలరీస్ కార్మికులు వచ్చి నాకు చెప్పారు, సింగరేణి కాలరీస్‌లో జరుగుతున్న చట్టవిరుద్ధమైన కార్యక్రమాన్ని ఆపండి అని అక్కడి కార్మికులు దాదాపు రెండు వారాలు సమ్మె చేసారు. అక్కడ రూ. 5 కోట్లు పెట్టి కోల్ సపరేటర్ అనే ఒక ఇన్‌స్ట్రుమెంట్‌ను కొనే ప్రొగ్రాం పెట్టి ప్రైవేటువాళ్లకు ఇప్పించే కార్యక్రమం చేస్తే కార్మికులను పిలిపించి మాట్లాడి సమ్మెను విరమింపజేసే పని చేయకుండా కార్మికులకు రెండింతలు వేతనాలు ఇస్తాం, అధికారులకు మూడింతలు వేతనాలు ఇస్తాం అన్నారు. ఇది తప్పు. పర్‌సిక్యూషన్ ఇది. ప్రతి ఒక్కరూ బ్రతకడానికి అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ఈవిధంగా అడ్డగోలుగా చంపే ప్రయత్నం చేయకూడదని మనవిచేస్తున్నాను. ప్రైవేటైజేషన్ చేసే విషయంలో చాలా జాగ్రర్తగా వుండాలని మనవిచేస్తున్నాను.

ఇక ఎ.పి. ట్రాన్స్‌కో – సుబ్బారాయుడిగారి విషయానికి స్తే ప్రతి సంవత్సరం రు. 2000 కోట్లు, రు.2500 కోట్లు, రు.3000 కోట్లు సబ్సిడీ ఇస్తున్నామని విపరీతంగా గొప్పలు చెప్పుకొంటున్నారు. ఇది నాకు అర్థం కావడంలేదు. రెండు వేల కోట్లు, మూడు వేల కోట్లు సబ్సిడీ ఇస్తున్నామంటే ఈ డబ్బు ఎవరిది? ఇది ప్రజల డబ్బు. ఎలక్ట్రిసిటీ బోర్డులో అవినీతివల్ల, మీ చేతగానితనం వల్ల నష్టాలువస్తే ఈ ఏడు సంవత్సరాలలో కనీసం ఐదు సార్లు రేట్లు పెంచారు. ఈవేళ కరెంటు వస్తుందో లేదో తెలియదు కాని ఇళ్లలో నెలాఖరుకు వచ్చే కరెంటు బిల్లు మాత్రం ఖచ్చితంగా షాక్ కొడుతున్నది.

(కాంగ్రెస్ పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

ఈరకంగా కరెంట్ రేట్లు పెంచుకొంటూ పోతున్నారు. ఇక ఈనాడు రిఫామ్స్ అంటున్నారు. రిఫామ్స్ అంటే ఏమిటి? మీరు థర్మల్ ఎఫిషియన్సీని పెంచుకొంటే మంచిది, డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను తగ్గించుకొంటే మంచిది.
ఈనాడు ఎపిజిపిసిఎల్ ఉత్పత్తి వ్యయం మెగావాట్‌కు 2 కోట్ల 75 లక్షల రూపాయలు అయితే జివికె మొదలైన వారికి 3 కోట్ల 75 లక్షల రూపాయలకు ఇస్తారు.. మీరు పిల్ఫరేజ్ తగ్గించండి, మెగావాట్‌కు ప్రొడక్షన్ కాస్ట్ తగ్గించండి.
మ.2.10

ఇక్కడ మనం పెట్టిన ఎన్‌టిపిసి PER MW COST నాలుగు కోట్లు అయితే మీరు సంతకం చేసిన BPL ఎంవొయు ఆరు కోట్ల రూపాయలు ఎవరి నెత్తిమీద పడుతుంది? ఇది సామాన్యమనవుని నెత్తిన పడుతుంది . సబ్సిడీలు ఇస్తున్నారు మీ అవినీతివల్ల ఈ విధంగా రేట్లు పెరుగుతున్నాయి తప్ప మరొకటి కాదు . రిఫామ్స్ వల్ల, మీరు చేసె ఎఫిసియెన్సి వల్ల, ట్రాన్సుమిషన్, డిస్ట్రబ్యూషన్ లోపాలు తగ్గించడం వల్ల యూనిట్ రేటు తగ్గితే చాలా సంతోషం . సొకాల్డు ప్రైవేటైజేషన్ అది కూడా కాంపిటిషన్ వుందని మర్చిపోయి, టారిఫ్ పెంచే కార్యక్రమం చేస్తే ఏ విధంగా రాష్ట్ర ప్రజలకు మేలు చేయగలదనే

విషయాన్ని చెప్పాల్సిన అవసరం వుంది . ఎపిఎస్ఇబి నిర్వహణ దయచేసి గమనించాలని కోరుతున్నాను . 1987 నుంచి 1994 వరకు లాభాలో వుంటె, 1994 నుంచి 1998 వరకు వరుసగా నష్టాలు వస్తున్నాయి . 1994 – 1995 నుంచి ప్రతిసంవత్సరం దాదాపు 3 వేల కోట్లు నష్టం వస్తున్నది . ఇంతకంటె అన్యాయమైన విషయం మరొకటి వుండదు . ఇర్‌టిసి కూడా అట్లాగే వుంది . 273 కోట్లు నష్టంతో వుంది . ఎన్నోసార్లు ఆర్‌టిసి రేట్లు పెంచారు . ఆర్‌టిసి . గొప్పగా పని చేస్తుంది అంటారు – నేషనల్ అవార్డ్సు ఫర్ ఫుయల్ ఛొౖటుటర్ఫీజోౖ వచ్చింది అంటారు – కాని, నష్టాలు మటుకు విపరీతంగా పెరుగుతున్నాయి . ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో ఎక్కువ చార్జీలు వున్నా నష్టాలు కూడా అదేవిధంగా వున్నాయి . ప్రతి సంవత్సరం ఇండస్ట్రియలిస్టులను తీసుకువస్తున్నారు, ఎంవొయులు సంతకాలు పెడుతున్నారు . కనీసం లక్షకోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తాయని మమ్మల్ని ఊరించారు . కాని, నిజంగా వచ్చేది 10 శాతం కూడా లేదు . 2001 పార్టనర్‌షిప్ సమిట్‌లో ఎంవొయులు 37 వేల కోట్లు అయితే, మీ లెక్కల ప్రకారం ఎచివ్‌మెంట్సు, నిజంగా వచ్చింది 3,700 కోట్లు మాత్రమే . 2003 సమిట్‌లో 17,200 కోట్లు ఎంవొయులు సంతకాలు ఏయితే 10శాతం కంటె ఎక్కువ రావడానికి వీలు లేదు . 1989 నుంచి 94 వరకు 5 సంవత్సరాలలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు పెట్టుబడులు 14,655 కోట్లు అయితే , 1994 నుంచి 2001 వరకు, 7 సంవత్సరాలలో 14,309 కోట్లు వుంది. ఇది ఏమిటి అధ్యక్షా ? ఫారెన్ కన్‌సల్టెన్సి పెట్టుకుని, వందల కోట్లు రూపాయలు ఇచ్చారు . ఒక్క కుప్పం ప్రాజెక్టుకు – కన్‌సల్టెన్సికి దాదాపు 16 కోట్లు ఇచ్చారు . రోడ్లకు కూడా కన్‌సల్టెన్సి వుంది . ఆంధ్రప్రదేశ్‌ను షోకేసు చేయడానికి కన్‌సల్టెన్సి కావాలి . ఏర్‌పోర్టుకు కన్‌సల్టెన్సి కావాలి . అందుకు వందలాది కోట్లు ఇచ్చారు . ఇచ్చినా ఇండస్ట్రియల్ పెట్టుబడులు కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్న 5 సంవత్సరాలలో వచ్చినంత కూడా 7 సంవత్సరాలలో రాలేదు . ముఖ్యమంత్రిగారు దావోస్ ఇప్పటివరకు ఎన్నోసార్లు పోయారు . వరుసగా 5 సార్లు పోయారు ముఖ్యమంత్రిగారు . సింగపూర్, మలేషియా, అమెరికా ,దుబాయి పోయారు . ఎక్కడపడితే అక్కడ ఆంధ్రప్రదేశ్‌ను షోకేసు చేస్తామన్నారు . కనీసం అంటె, 100 డెలిగేషన్స్ అయినా వచ్చి వుంటారు ఆంధ్రప్రదేశ్‌కు . బిల్‌క్లింటన్, టోనీబ్లెయర్, బిల్ గేట్స్ వీరందరూ వచ్చారు . ఏమి జరిగింది? We have got the distinction of holding Joint Summit with the CII highest number of times. విపరీతమైన పబ్లిసిటి చేసుకున్నారు . ఇంత చేసినా మనకు ఎఫ్‌డిఐ. లో 3 శాతం కూడా రాలేదు . గడచిన 7 – 8 సంవత్సరాలలో కొత్తగా పరిశ్రమలు రాలేదు . వున్న పరిశ్రమలు మూతపడే విషయంలో మాత్రం ఏమాత్రం ఇబ్బంధి లేదు . ఎంప్లాయిమెంటు, ప్లానింగు కమిషన్‌కు సంబంధించిన రిపోర్టు – ఎంప్లాయిమెంటు గ్రోత్ ఇన్ ఆంధ్రప్రదేశ్ – లో 1983 నుంచి 1994 వరకు అల్ ఇండియా ఏవరేజ్ 2.1 పర్సెంటు అయితే, ఎంప్లాయిమెంటు గ్రోత్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 2.4 పర్సెంటు వుంది . ఈ ఆరు సంవత్సరాలలో ఆల్ ఇండియా ఏవరేజ్ 1.6 పర్సెంటు అయితే, ఆంధ్రప్రదేశ్‌లో 1.1 పర్సెంటు వుంది . ఇక మహిళల విషయానికి వస్తే, ఆల్ ఇండియా ఏవరేజ్ 1983 నుంచి 1994 వరకు 1.7 పర్సెంటు అయితే ఆంధ్రప్రదేశ్‌లో 2.7 శాతం వుండేది . ముఖ్యమంత్రిగారి పదవికాలంలో ఆల్ ఇండియా ఏవరేజ్ .9 పర్సెంటు అయితే ఆంధ్రప్రదేశ్‌లో .3 పర్సెంటు వుంది . మీరు డ్వాక్రా గ్రూపులు, స్వాధికారిత, ఎంపవర్‌మెంటు ఆఫ్ వుమెన్ ఎన్నో కార్యక్రమసాలు చేసినా .3 పర్సెంటు తీసుకువచ్చిన ఘనకీర్తి మీ ముఖ్యమంత్రిగారికి వుంది . ఖీజ్బిజుట్చ జ్యా . ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ గురించి ఎకనమిక్ సర్వే – 167 పేజీలో ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఏ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వుందో దయచేసి గమనించండి. ఇండస్ట్రీ అంటె, మమూలుగా తక్కువ వాల్యూ తీసుకొచ్చి వాల్యూ యాడ్ చేయడమే . ఎకనమిక్ సర్వే 2001–2002లో గ్రాస్ వాల్యూ యాడెడ్. (167 పేజీలో) 1994 – 95 లో గ్రాస్ వాల్యూ యాడెడ్ 22.8 పర్సెంటు వుంది . 1996లో 15.21 పర్సెంటుకు తగ్గింది . 1996–97లో 11 పర్సెంటు వచ్చింది . 199798 లో 9.8 కు వచ్చింది . 1998–99 లో 8.7 పర్సెంటు వచ్చింది. దినదినప్రవర్ధమానం అవుతుందా? దినదినం చిక్కిపోతుందా, మీరు ఆలోచించండి? ఇంత అన్యాయమైన పరిస్థితిలో వుంది . 7 సంవత్సరాల నుంచి తమరు ముఖ్యమంత్రిగా వున్నారు . ఇప్పటికి అయినా కూడా మీరు , 7 సంవత్సరాల నుంచి ప్రాక్టీసు చేసిన ప్రయారిటీస్ గురించి ఆలోచన చేయండి? ప్రయారిటిస్ ఈ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించాయా లేదాయని ఆలోచించాలి . Only in the interest of the State – ఆలోచించాలి . తెలుగు దేశం పార్టీ 8 సంవత్సరాలు అధికారంలో వుండి, చూపించిన ప్రయారిటిస్

వల్ల ఈ రాష్ట్రానికి ఏమి జరిగింది? ఈ రాష్ట్రానికి వ్యవసాయం ఎంతో ముఖ్యమైనది . ఇవన్నీ ఒకసారి ఆలోచించాలి . మిగిలిన దేశాల నుంచి ఉదాహరణలు అయినా తీసుకుని నేర్చుకోవలసిన అవసరం వుంది .

ము. 2.20

యు.ఎస్.ఎస్.ఆర్ టెక్నాలజీలో చాలా గొప్ప దేశం. ఆ రోజున యునైటెడ్ సోషలిస్ట్ సోవియెట్ రిపబ్లిక్ రష్యాగా ఉన్నప్పుడు, మొదట జంతువుని స్పేస్‌లోకి పంపిన దేశం. మనిషిని మొదటగా స్పేస్‌లోకి పంపిన దేశం. మొత్తం ప్రపంచమంతా 100 మిలియన్ టన్నులను మ్యానుఫ్యాక్చర్ చేస్తుంటే, ఒక్క రష్యానే 100 మిలియన్ టన్నుల స్టీల్‌ను మ్యాన్యుఫ్యాక్చర్ చేసేది. అటువంటి రష్యా కూడా కేవలం ఫుడ్ సెక్యూరిటీ గురించి పట్టించుకోకపోతే, వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే, ఎంత ధనం ఉన్నా, టెక్నాలజీలో ఎంత అడ్వాన్స్‌గా ఉన్నా, రేషన్ కోసం క్యూలో నిలబడవలసిన పరిస్థితి వచ్చింది. ఆ దేశం ముక్కలు చెక్కలయింది అనేది మనం కొంచెం గమనించాలి. మన దేశంలో గల అవకాశాలను, మన రాష్ట్రంలో గల అవకాశాలను సక్రమంగా వాడుకోవలసిన అవసరం ఉంది. ఫార్మ్ ప్రాక్టీసెస్‌ను పెంచుకోవాలి. మన రాష్ట్రంలో, దేశంలో పేదలకు ఇంకా ఎక్కువ ఆర్థిక స్వావలంబన వచ్చేలా ఏర్పాట్లు చెయ్యాలి. ప్లానింగ్ కమిషన్ రిపోర్ట్‌లో ఒకటి కోట్ చేస్తాను. పట్టణాలలో 49 శాతం ప్రజలు, గ్రామాలలో 42 శాతం ప్రజలు ఇప్పటికి కూడా మినిమం రిక్వైర్‌మెంట్ ఫుడ్ కంటే 25 శాతం తక్కువగా తింటున్నారు. టెక్నాలజీని ఏ ఒక్కరూ కూడా వద్దని అనలేదు. కానీ వచ్చిన టెక్నాలజీ పేదలకు మేలు వచ్చే విధంగా ఉపయోగపడాలని కోరుతున్నాను. ఏదో ఒక విధంగా చూస్తే, గడచిన దశాబ్దం అంతా కూడా, 1991 నుంచీ – చంద్రబాబు నాయుడుగారి ఒక్కరి గురించే చెప్పడం లేదు, మొత్తం దేశం ఈ ప్రైవెటేజేషన్ కార్యక్రమంలో ఏ విధంగా ముందుకు పోతోందో అనే విషయం 10 సంవత్సరాల తరువాతయినా బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. దేశానికి సంబంధించిన ఆదాయం కేవలం 10 శాతం ప్రజ లకే పోతోంది. మిగతా 90 శాతం ప్రజలు పేదలవుతున్నారు. దరిద్రులవుతున్నారు. పాపరైజేషన్. బిల్‌క్లింటన్ వచ్చినప్పుడు పంజగుట్ట సర్కిల్‌లోని బిచ్చగాళ్లను తీసుకుపోయి మహబూబ్‌నగర్‌లో పారేస్తే బీదరికం పోదండీ. బీదరికం పోవడానికి కార్యక్రమాలు నిర్వహిస్తేనే పోతుంది. ఎవరయినా ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే, లెక్కలేని విధంగా ఉంది. మన రాష్ట్రానికి సంబంధించిన మంత్రిగారు అంటారు, పిచ్చిపట్టి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మన ముఖ్యమంత్రిగారు అంటారు, వారికి ఇస్తున్న ఒక లక్ష రూపాయల కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అంటారు. ఇది చాలా తప్పయిన ఆలోచన. అత్మహత్యలు ఎవరూ కూడా తమాషాకి చేసుకోరు. ప్రాణాన్ని లక్ష రూపాయల కోసం తీసుకోరు.

(ఇంటరప్షన్)

మొత్తం మీద ఈ దేశంలోనే, ముఖ్యంగా మన రాష్ట్రంలో మిడిల్ క్లాస్ చిక్కిపోతున్నది. పేదలు దరిద్రులు అవుతున్నారు. వారి గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వానికి ఆరాధ్య దైవం అనుకుంటాను అమెరికా. అతి గొప్ప దేశం. ఆదేశానికి ఒకగొప్ప అధ్యక్షుడు జాన్ కెనడీ. 1961వ సంవత్సరంలో ఆయన అధ్యక్షుడయిన మొదటి రోజున ఇనాగ్యురల్ ఎడ్రస్‌లో నుండి ఒకటి వినండి. To those people in the handsome villages across the globe struggling to break the bonds of mass misery, we pledge our best efforts to help themselves whatever period is required not because the Communists may be doing it, not because we seek their votes, but because it is right. If a free society cannot help the many who are poor, it cannot save the few who are rich. He is talking about the poor people across the globe. ఆయ ఆ దేశానికి సంబంధించిన ప్రజల గురించి మాట్లాడలేదు. ఇతర దేశాలలో పేదల గురించి విని వుంటారు, చదివి వుంటారు, చూసి వుంటారు. అటువంటి వారి ఆర్ద్రత మనకు కూడా కొంచెమయినా లేకపోతే ఎట్లా? కొందరు బాగా ఉంటే, మిగతవారంతా ఉంటారనుకుంటే చాలా తప్పు. ఏ విధంగా రాష్ట్రం ముందుకు పోతుందనే విషయం ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలకు సంబంధించిన పెట్టుబడులు తగ్గుతున్నాయి. వారి బడ్జెట్ కేటాయింపులు తగ్గుతున్నాయి. ఎలక్షన్స్ వస్తేనేమో, ఆదరణ, ముందడుగు, వెలుగు, రోష్నీ, దీపం అంటారు. ఎన్నికలు కాగానే అవేమీ కనిపించవు. గడచిన ఆరు సంవత్సరాలలో 322 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 1993 వరకూ ఆప్కో సంవత్సరానికి రు.

128 కోట్ల టర్నోవర్ ఉంటే, ఇప్పుడు రు. 20 కోట్లు ఉంది. ప్రక్కన గల తమిళనాడులో చేనేతకు రు. 300 కోట్లు ఇస్తే, మనం ముష్టి రు. 30 కోట్లు కూడా ఇవ్వము.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

ప్రక్కన గల తమిళనాడులో రు. 30కి చీరెలు సరఫరా చేసి ఆప్కో సంస్థ ద్వారా చేనేత కార్మికులను ఆదుకుంటుంటే, మనం ఇక్కడ ఎటువంటి కార్యక్రమాలు కూడా చెయ్యలేకపోతున్నాము. 1999లో ఎన్నికలప్పుడు ప్రతిసంవత్సరం 7 లక్షల ఇళ్లు ఇస్తామన్నారు. ఇప్పటికి మూడున్నర సంవత్సరాలయింది. 21 లక్షల ఇళ్లు ఇవ్వవలసి ఉంది. మీరు ఇచ్చింది 5 లక్షల 80 వేలు మాత్రమే. ఇళ్ల స్థలాల జోలికి పోవడం లేదు. కనీసం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేని పరిస్థితి ఉంది.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు: కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇచ్చింది?

- డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: 7,90,000 మంది రేషన్ కార్డులకు అప్లయ్ చేశారు. అందులో 3,16,000 మంది అర్హులయిన వారికి ఇవ్వాలంటున్నారు. కనీసం వృద్ధాప్య ఫించనులకు వస్తే, ఇంత భయంకరమైన కరవు ఉంటే, అవి తప్ప మరొక మార్గం లేని స్థితిలో ముసలి వారు ఉంటే, చాలా రాష్ట్రాలలో కేంద్రం ఇచ్చే పెన్షను రు. 75కు మరొక రు. 75 కలిపి మొత్తం రు. 150 చాలా రాష్ట్రాలు ఇస్తున్నాయి. జన్మభూమి కార్యక్రమాలలో వృద్ధాప్య ఫించను ఇవ్వాలని, అర్హులైన వారు ఉన్నారని తెలిసినా, నోడల్ అధికారి అంటారు, మీ గ్రామంలో 12 మందికి ఇస్తున్నాము, వారిలో ఎవరయినా చనిపోతే నీకే ఇస్తాము అంటారు. అర్హులైన వారు, మహిళలు కానీ పురుషులు కానీ అనుకుంటారు – భగవంతుడా, మా గ్రామంలో ముసలి వారని ఎవరినయినా తొందరగా తీసుకుపో, అప్పటికి కానీ మాకు తొందరగా పెన్షన్లు రావు అనుకుంటున్నారు. ఈ మధ్యన గుజరాత్‌లో ఒక ఎన్నిక చూశాము. ఆ తరువాత మనం ఇక్కడ చాలా విషయాలు ఆలోచించవలసిన అవసరం ఉంది. గుజరాత్‌లో ఆ రోజు రాష్ట్రప్రభుత్వ నిర్వహణ సక్రమంగా లేదని, ఆ రోజు గల ముఖ్యమంత్రి తప్పకుండా రాజీనామా చెయ్యాలని చంద్రబాబు నాయుడుగారు నిర్ద్వందంగా చెప్పారు. కానీ ఎన్.డి.ఎ ఆయన మాట వినలేదు. సపోర్ట్ ఉన్నా, లేకపోయినా ఫరవాలేదనే స్థితిలో ఎన్.డి.ఎ ఉంది. తరువాత రెచ్చగొట్టబడ్డ మత విద్వేషాగ్నుల వల్ల గుజరాత్‌లో మళ్లీ బి.జె.పి ఎన్నికలలో గెలిచింది.

(ఇంటరప్షన్)

ఛైర్మన్: సభకు దీంతో సంబంధం లేదు.

శ్రీ కె. సత్యనారాయణ: ఆ రాష్ట్ర ప్రజలు ఆ తీర్పు ఇచ్చారు. జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: చాలా జాగ్రత్తగా ముఖ్యమంత్రి గారు చర్య తీసుకోవాలి. స్టార్ న్యూస్‌లో ప్రెజెంటేషన్ ఒకటి చూశాను. దాని ప్రకారం 11,500 మంది పాకిస్తాన్ పాస్‌పోర్ట్ హోల్డర్స్ ఈ దేశంలో ఇల్లీగల్‌గా ఉన్నారట. ప్రాపర్ వీసా లేకుండా, పాకిస్తాన్ పాస్‌పోర్ట్ హోల్డర్స్ ఇక్కడ ఉన్నారని అంటున్నారు. ఆ విషయం హోం శాఖలో అద్వానీగారికి తెలుస్తూనే వెంటనేఆయనను

చూపించారు. ఆయన చాలా గొప్పగా చెప్పారు. There is no business for them to stay in this country. They got to be sent out immediately A° A¯é²Ææÿ$.
మ.2.30

చాలా ఫాస్ట్‌గా, చాలా గట్టిగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

చైర్మన్:- రాజశేఖర రెడ్డి గారు మీరు డీవియేట్ అవుతున్నారు.

DR. Y.S.RAJASEKHARA REDDY: No, I am not denigrating anyone. Absolutely not. నేను అద్వానీ గారినో మరొకరినో తక్కువ చేసో, తప్పుగానో మాట్లాడడం లేదు. మాట్లాడను కూడా.

(అంతరాయం)

స్టార్ న్యూస్‌కి సంబంధించిన కామెంటేటర్.. he wanted to go and inspect all these 11500 people. 11,500 లో అత్యధిక సంఖ్య రాజస్థాన్‌లో ఉన్నారు. దాదాపు 4,500 మంది రాజస్థాన్‌లోనే ఉన్నారు. ఆ 4500 మంది లో ఎవరెవరు ఉన్నారు అని చూడడానికి అక్కడకు వెళ్లినప్పుడు ఆ 4500 మంది పూర్తిగా హిందువులే. పాకిస్థాన్‌లో మత కక్షల వల్ల వారు అక్కడ ఉండలేక, అక్కడ నివసించలేక బ్రతక లేక కాందిశీకులుగా వచ్చారు. అక్కడ నుంచి ఆ కామెంటేటర్ .. he went to Tamil Nadu. 11500 లో లోయస్ట్ స్ట్రెంగ్త్ ఉన్నది ఎక్కడా అని చూశారు. ఆ లోయస్ట్ స్ట్రెంగ్త్ తమిళనాడులో ఉన్నారు. ఈ 35 మంది అంతకు ముందు కొన్ని సంవత్సరాలుగా పాకిస్థాన్‌కు సంబంధించిన మగవారిని పెళ్లి చేసుకున్న మహిళలు. వారికి అక్కడ భర్తలతో సరిగా కుదరక విడాకులు ఇస్తే వారు వారి తలిదండ్రుల వద్దకు వచ్చారు. ఈ 35 మందో లేక అక్కడున్న 4500 మందో లేకపోతే 11,500 మందో వారిలో ఒక్కరైనా కూడా తీవ్ర వాదులకు సంబంధించిన వారు కాదు. వారి గురించి అంత క్యాటగారికల్‌గా 'they have to be sent out immediately' అని గట్టి గట్టిగా మాట్లాడవలసిన అవసరం లేదు. ఆ కామెంటేటర్ విద్యాసాగర రావు (హోమ్ మినిస్టర్ ఫర్ స్టేట్) గారి వద్దకు వెళ్లి అడిగితే ఇవన్నీ case to case ఆలోచన చేయవలసిన అవసరం, స్టడీ చేయవలసిన అవసరం ఉందని అన్నారు. The point I wanted to make here is...అవకాశం దొరికితే కమ్యూనల్ టెన్షన్స్ బిల్డప్ చేయడానికి చాలా గట్టిగా మాట్లాడే కార్యక్రమం చేస్తున్నారు. నిన్నా, మొన్నా మధ్య ప్రదేశ్‌లో భోజ్‌శాల విషయం చూశాము.

(అంతరాయం)

ప్రతి ఒక్క చోట అదేజరుగుతోంది. కొన్ని శక్తులు కాని, కొన్ని పార్టీలు కాని అదే పని పెట్టుకుని రెచ్చ గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ హైదరాబాదులో కూడా సీరియల్ కిల్లర్స్..

CHAIRMAN: Let us not make controversies. Please conclude.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- సీరియల్ కిల్లర్స్ ఉన్న చోట 8 మందినో, 16 మందినో చంపేశారట. ఆ 8 మందినో, 16 మందినో చంపినా మన రాష్ట్రానికి సంబంధించిన ఇంటెలిజెన్స్ వ్యవస్థ వారి గురించి ఆలోచన చేయలేదు. చూడలేదు. పట్టించుకోలేదు. ఆ చంపే కార్యక్రమంలో ఒకరు పొరపాటున బయటపడి అతను వచ్చి పోలీసులకు కంప్లయింట్ చేస్తే అప్పుడు తెలిసింది. అక్కడ ఈ సీరియల్ కిల్లర్స్ సంగతి. అంతకు ముందు కొన్ని మత శక్తులు ఉన్నాయని చెప్పి నిజామాబాద్‌లో అక్కడా, ఇక్కడా ఎన్‌కౌంటర్స్ జరిగాయి. The Government should be very very vigilant now. ఇవ్వాళ నిజంగా మతాన్ని కాని, కులాన్ని కాని ఎవరైనా మాట్లాడి మతం పేరుతో, కులం పేరుతో రాజకీయమైన లబ్ధి పొందాలని ఏ ఒక్కరు ప్రయత్నం చేసినా తప్పే.

చైర్మన్:– రాజశేఖర రెడ్డి గారు రేపు దీని పైన 304 ఉంది. దానిలో మాట్లాడండి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– కాంగ్రెస్ పార్టీని కొంతమంది సూడో సెక్యులర్ శక్తులు అని అంటున్నారు. దానిని గురించి చెప్పవలసిన అవసరం ఉంది. 1920 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తీర్మానం సెక్యులరిజాన్ని గురించి ఆలోచన చేయవలసిన తీర్మానం. ఈ దేశానికి సంబంధించిన మత శక్తుల గురించి కూడా కాదు. లేకపోతే ఒకే మతం గురించో, మరో మతం గురించో కాదు. ఆ రోజు తీర్మానం సెక్యులరిజం గురించిఅంతరాలు విపరీతంగా ఉన్నాయి. ఆ రోజున ఉన్న పరిస్థితులలో ఈ దేశంలో కులాల ప్రశక్తి కాని, మతాల ప్రశక్తి కాని లేదు. అప్పుడు ఎన్నికలు వస్తున్నాయనో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనో సెక్యులరిజాన్ని అడాప్ట్ చేసుకోలేదు. ఈ దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలి. కులం పేరుతో, మతం పేరుతో ఈ దేశం డివైడ్ కాకూడదు. ఈ దేశం విభజింపబడకూడదు అన్న ఒకే ఒక్క ఆలోచనతో ఆ రోజు కాంగ్రెస్ పార్టీ చేసింది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కూడా అదే విధానమైన పద్ధతిలో ముందుకు పోతున్నాము అన్న విషయాన్ని మనవి చేస్తున్నాను. ఎప్పుడూ కూడా మతం కాని, ఒక కులం కాని they cannot be a factor which can glue a community. క్రైస్తవులలో ప్రొటెస్టెంట్స్, రోమన్ కాథలిక్స్ అన్న డివిజన్ చూశాము. హిందువులలో వైష్ణవులు, శైవులు అన్న డివిజన్ చూశాము. మహ్మదీయులలో షియాస్, సున్నీస్ అన్న డివిజన్ చూశాము. There is nothing great about it and nothing new about it. వీటి వల్ల ఈ మతం అన్న దాని వల్ల కులం అన్న దాని వల్ల డెవలప్‌మెంట్ ఆగిపోకూడదు. శాంతి భద్రతల పరిస్థితి బాగాలేకపోతే మొత్తం అభివృద్ధికి చాలా ఇబ్బంది అవుతుంది అన్న విషయాన్ని దయచేసి గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్న విషయం మనవి చేస్తున్నాను. I want to quote here just a small paragraph from the famous speech of Swami Vivekananda delivered at Chicago.

చైర్మన్:– రాజశేఖర రెడ్డి గారు ప్లీజ్ కన్‌క్లూడ్.

DR. Y.S.RAJASEKHARA REDDY: "Sectarianism, bigotry and its horrible descendant, fanaticism, have long possessed this beatiful earth. They have filled the earth with violence, drenched it often and often with human blood, destroyed civilization and sent whole nations to despair. Had it not been for these horrible demons, human society would be far more advanced than it is now. But their time is come; and I ferrently hope that the bell that tolled this morning in honour of this convention may be the death-knell of all fanaticism, of all persecutions with the sword or with the pen and of all uncharitable feelings between persons ending their way to the same goal." అధ్యక్షా, అందులో కులం కాని, మతం కాని దీని వల్ల ఏ ఒక్కరు ముందుకు పోలేరు. ఏ ఒక్క సొసైటీ ముందుకు పోలేదు. కార్ల్ మార్క్స్ అన్నారు. "Religion is the biggest opium to common man." దానిని గురించి కొంత గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తూ, ముఖ్యమంత్రి గారిని వీటిని అన్నిటిని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు కేవలం ఒక తప్పు జరిగితే అధికారుల మీద విపరీతంగా కోప్పడుతుంటారు. లేకపోతే మంత్రులను చాలా తీవ్రంగా మందలిస్తారు. '' పాపం మంత్రులు చింతాక్రాంతులు'' – ''మీరు ఎందుకు వచ్చారు? మిమ్ములను ఎవరు పిలిచారు'' – '' ప్రజల ముందు నిలబడితే తెలుస్తుంది'' – '' వీడియో కాన్ఫరెన్సులో అయ్యన్న పాత్రుడు – సి.ఎమ్:– నేను స్ట్రెయిట్ క్వశ్చన్ వేశాను. ఇప్పటి వరకు ఎంత గడ్డి సేకరించారు? పోనీ మీ మంత్రికైనా తెలుసా? అయ్యన్న పాత్రుడు:– ఈ మధ్యనే మీటింగ్ పెట్టాము సార్ '' గడ్డిని సేకరించమని జిల్లా పరిధిలో పంపిణీ కి ఆదేశాలు జారీ చేశాము. '' సిఎమ్: ఏదో చెప్పమంటే ఏదో చెబుతారు మధ్యలోనే సిఎమ్ జోక్యం – మీరు సీరియస్‌గా లేరు. మిమ్ములను ప్రజల ముందు నిలబెట్టాలి'' నా అతి పెద్ద సమస్య మంత్రులే సిఎమ్ అసహనం.

(బెల్)

మల్టీ మోడల్ అధ్వాన్నం. అధ్యక్షా, మన మంత్రుల్నే కాదు. సి ఎమ్ గారు కేంద్ర మంత్రులను కూడా అంటున్నారు.

CHAIRMAN: We are least bothered about them. Please conclude.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- కేంద్ర మంత్రి దత్తాత్రేయ గారిని కూడా అంటున్నారు. ''వారు వ్యాపారం చేస్తే మీరు కూడా వ్యాపారం చేస్తారా?''

మ.2.40

అధ్యక్షా, ఏదయినా తప్పు జరిగినప్పుడు కోపగించుకుంటే సరిపోదు. ఏడున్నర సంవత్సరాలుగా మీరు ముఖ్యమంత్రిగా వున్నారు. కేవలం కోపగించుకుంటే అయిపోదు. ఆ సమస్య పరిష్కరింపబడాలి. పరిష్కరింపబడడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారనేది ఆలోచన చేయండి. మీకు పేదవారి ఆర్తి అర్థం కావడంలేదు. దేవరకొండ బాలగంగాధర తిలక్ గారి కవిత చదివి నా ఉపన్యాసం ముగిస్తాను.

ఒక్క నిరుపేద ఉన్నంతవరకు,
ఒక్క మలినాశ్రుబిందువు ఒరిగినంతవరకు
ఒక్క తల్లి నీరవాక్రోశ రవమ్ము విన్నంతవరకు
ఒక్క శుష్క స్థన్య సన్నిధిని క్షుదార్తి ఏడ్చు పసిబాలిక వున్నంతవరకు
నాకు శాంతి కలుగదింక నేస్తం

ఈ ఆర్తి ఏ సౌధాంతరాలకు పయనించగలదు
ఏ రాజకీయవేత్త గుండెలను స్పృశించగలదు
ఏ భోగవంతుని విచలింపజేయగలదు
ఏ భగవంతునికి నివేదించుకొనగలదు

అన్నారు. పేదవాడి ఆర్తిని వినే ప్రయత్నం చేయండి ముఖ్యమంత్రిగారూ . వారి ఆర్తిని అర్థం చేసుకోండి ముఖ్యమంత్రిగారూ అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్: హౌస్ రేపు ఉదయం గం. 8.30 ని.లకు సమావేశమగుటకు గాను సభను వాయిదా వేస్తున్నాను.

( సభ  మరునాడు అనగా 21.2.03 తేదీ శుక్రవారం గం.8.30 ని.లకు తిరిగి సమావేశమగుటకుగాను మధ్యాహ్నం గం. 2.41 ని.లకు వాయిదాపడింది. )